
www.andhrajyothy.com
viziayanagaram
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విజయనగరం
16
గురువారం 17 ఆగస్టు 2017



ఒకరి వెంట ఒకరు

3లో





పెదముత్యాలు, నారాయణమ్మ(ఫైల్ ఫొటోలు)

గంటల వ్యవధిలో భార్యాభర్తలు మృతి



గిరి పల్లెలకు రహదారులు

- రూ.549 కోట్లతో పనులు
- ఏజెన్సీలో విద్యాభివృద్ధికీ చర్యలు
- గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ పద్మ

(పార్వతీపురం)

మారుమూల గిరిజన ప్రాంతాలకు పక్కా రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం అగ్ర ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా రూ.549 కోట్లు కేటాయిస్తూ పనులు చేపడుతోందని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ డాక్టర్ ఎం.పద్మ చెప్పారు. జిల్లా పర్యటనలో భాగంగా పార్వతీపురం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 2,133 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకం నిధులను జత చేస్తూ ఈ పనులు చేపడుతున్నామన్నారు. మరోవైపు గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధే లక్ష్యంగా అనేక సంస్కరణలు తీసుకొస్తున్నట్టు చెప్పారు. ఆశ్రమ పాఠశా లలతో పాటు పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తూ శుద్ధ జలాన్ని అందిస్తున్నామన్నారు. ప్రతీ ఆశ్రమ పాఠశాలలో గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నామని, డిజిటల్ తరగతులను కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. సంగీతం, తదితర కళా రంగాల్లో గిరిజన విద్యార్థినీ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి నాగార్జున యూనివర్సిటీతో టైఅప్ చేసి విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంచుతూ వారిని - మిగతా 14లో

దుర్వినియోగానికి పథకం



వృథాగా వదిలేసిన మినరల్ వాటర్ ప్లాంట్

- వాటర్ షెడ్ పనుల్లో అక్రమాలు
- బినామీ కాంట్రాక్టర్లతో పనులు
- గిరిజనులకు దక్కాల్సిన పనులకూ అభ్యంతరాలు
- గ్రీవెన్స్‌లో ఫిర్యాదులిచ్చినా పట్టించుకోని వైనం

ఏజెన్సీలో వాటర్ షెడ్ పథకం పనులను కొందరు ప్రబుద్ధులు సొంతానికి వాడుకుంటున్నారు. నిధులను తోచిన మార్గంలో జేబులో వేసుకుంటున్నారు. పాచిపెంట, కురుపాం మండలంలోని కొన్ని గ్రామాల్లో జరుగుతున్న వాటర్ షెడ్ పనులను పరిశీలిస్తే అనేక అక్రమాలు కంటపడ్డాయి. పైగా గిరిజనులకు దక్కాల్సిన పనులు వారిచేత చేయనివ్వడం లేదు. బినామీ కాంట్రాక్టర్లతో పనులు నిర్వహిస్తున్నారని గిరిజనులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. దీని వెనుక ఆర్థిక ఒప్పందాలు చేసుకుంటున్నారని వాపోతున్నారు. పనులు చేపట్టేందుకు ముందుకొచ్చినా లేనిపోని కొర్రీలు పెట్టి పనులు జరగనీయకుండా చేస్తున్నారనేది వారి ఆవేదనగా ఉంది. ఈ పరిస్థితిపై వారు గ్రీవెన్స్‌లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి విన్నవించుకున్నా చర్యలు లేవు.

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

వాటర్ షెడ్ పథకం పనులు పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా పనులు చేపడుతున్నట్టు చూపుతూ లెక్కకు మించి నిధులను వాడుతున్నారు. చిన్న పనికి అధికంగా నిధులను డ్రా చేస్తున్నారు. పనులు కూడా నాసిరకంగా చేస్తున్నారు. ఫిర్యాదులు వెళ్తున్నా చర్యలూ లేవు. నిఘా కానరావడం లేదు. అర్హత ఉన్నా తమకు పనులు- మిగతా 14లో



చౌక రకం ట్యాంకు ఏర్పాటు చేసిన దృశ్యం



ఇటుకలతో నిర్మించిన అభివృద్ధి పనుల సమాచార బోర్డు గోడ ఇది. నిర్మాణానికి గరిష్టంగా రూ.2వేల వరకు ఖర్చయే అవకాశం ఉంది. కానీ రెట్టింపు స్థాయిలో బిల్లులు డ్రా చేశారు. వాటర్ షెడ్ పథకం వివరాలు తెలిపే వీటి నిర్మాణాలను చాలా గ్రామాల్లో చేపట్టారు. భారీగా నిధులు దుర్వినియోగం చేసినట్టు తెలిసింది.

ఏజెన్సీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సోలార్ లైట్లలోనూ అక్రమాలు జరిగాయి. రూ.26వేలతో కొన్నింటిని, రూ.30 వేలతో కొన్నింటిని కొనుగోలు చేశారు. వీటిని నెడ్‌క్యాప్ రాయితీపై అందిస్తుండగా ఎక్కువ ధర చెల్లించి ఎందుకు కొనుగోలు చేసినట్లో తెలియరావటం లేదు. ఇందులో ఏ మతలబు జరిగిందో ఉన్నతాధికారులే తేల్చాలి.



జిల్లాపై కరువు మేఘాలు

- వర్షం ఊరించి ఉసూరుమనిపిస్తున్న వైనం
- ఎండిపోతున్న నారుమళ్లు
- ఆందోళనలో రైతన్నలు

(బొబ్బిలి)

జిల్లాలో కరువు మేఘాలు అలముకుంటున్నాయి. ఆగస్టు రెండో వారానికి కూడా సాధారణ వర్షపాతం కంటే 21 శాతం మైనస్‌లో నమోదైంది. అరకొరగా వాన కురుస్తున్నా వేసవికి మించిన ఎండలు కాస్తుండడంతో ఉపయోగం ఉండడం లేదు. ఆకుమళ్లు ఎండిపోతున్నాయి. సాయంత్రం వర్షపు మేఘాలు ఊరించడం.. ఆ తర్వాత అరకొర వాన కురవడం మామూలైపోయింది. ఈ పరిస్థితిపై అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని 11 మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదు- మిగతా 14లో




గుడ్డు పరిస్థితి

మధ్యాహ్న భోజన పథకంలో 80 గుడ్లు కుళ్లిపోయిన వైనం

ముందే గుర్తించిన వంట నిర్వాహకులు

(జియ్యమ్మవలస)

ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మొదటి నుంచి అనేక లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. అధికారులు, నేతలు చెబుతున్నదొకటి అక్కడ జరుగుతున్న దొకటి చందంగా పథకం అమలు జరుగుతోంది. భోజన నాణ్యత లోనూ.. మెనూ అమలు లోనూ ఎప్పుడూ తేడా కనిపిస్తోంది. తాజాగా కుళ్లిన గుడ్లు ఉడకబెట్టిన వైనం జియ్యమ్మవలస మండలం బీజే పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం- మిగతా 14లో



కుళ్లిన కోడిగుడ్లు



రాత మారుతోంది



కంప్యూటర్లు , ట్యాబ్‌ల వినియోగంతో కనుమరుగవుతున్న చేతిరాత

సాంకేతిక విజ్ఞానంతో మరింత ముప్పని నిపుణుల ఆందోళన

(బొండపల్లి)

దస్తూరి వ్యక్తిత్వానికి నిదర్శనం. చేతి రాతను బట్టి వ్యక్తి అభిరుచి, అలవాట్లు చెప్పవచ్చని నిపుణుల అభిప్రాయం. ఒకప్పుడు ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థుల చేతిరాత అందంగా ఉండేందుకు ప్రాధాన్యం ఇచ్చేవారు. రాయడంలో మెలకువలు నేర్పించేందుకు విద్యా సంస్థలు ప్రత్యేక శ్రద్ధ వహించి శిక్షణ అందించేవారు. ప్రస్తుత కాలంలో కంప్యూటర్ అందుబాటులోకి రావడంతో అక్షరాలు ముచ్చటకైనా కానరావడంలేదు. రానున్న రోజుల్లో అంతరించి పోతున్న అంశాల్లో చేతిరాత కూడా ఒకటిగా చేరిపోయే ప్రమాదం ఉందని చేతిరాత నిపుణులు హెచ్చరిస్తున్నారు.



ఇలా రాస్తే ముత్యాల సరాలుగా

సాధారణంగా విద్యార్థులు రాసేటప్పుడు పుస్తకాన్ని 45 డిగ్రీల కోణంలో ఉంచాలి. అదే డైరెక్షన్‌లక్ష బొటన వేలు, చూపుడు వేలు మధ్య వేలు ఒకే కోణంలో పెట్టి పెన్నును కోన్ ఆకృతిలో పట్టుకుని మెత్తగా రాయాలి. అపుడే ముత్యాలాంటి అక్షరాలు రాసేందుకు అనువుగా ఉంటుంది. గతంలో ఎల్‌కేజీ నుంచి రెండో తరగతి వరకు ప్రతి విద్యార్థి ఫ్రీ హ్యాండ్‌గా రాసేవారు. మూడో తరగతి నుంచి గొలుసుకట్టు నేర్చుకునేవారు. ప్రస్తుతం పాఠశాలల్లో కంప్యూటర్లు, ట్యాబ్‌ల వినియోగం పెరగడంతో విద్యార్థులు క్రమేణా చేతి రాతకు దూరమవుతున్నారని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చేతిరాతతో అంచనా..

చేతిరాత అందంగా ఆకర్షణీయంగా రాసే విధానాన్ని కాలీగ్రాఫీ అంటారు. ఈ దస్తూరి వ్యక్తిత్వానికి నిదర్శనం. చేతిరాతను బట్టి వ్యక్తి వ్యక్తిత్వాన్ని, అభిరుచి, అలవాట్లను అంచనా వేయవచ్చని పెద్దలు చెబుతుంటారు. అంతటి ప్రాముఖ్యత ఉన్న చేతిరాత మారుతోందని, విద్యా సంస్థల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి పేరుతో నిర్లక్ష్యం పెరిగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వ్యక్తిత్వం గుర్తించే చేతిరాత

కాలాగ్రఫీలో ఎడమ చేతితో రాసే వారిని అంతర్ముఖంగా కుడి చేత్తో రాసేవారిని బహిర్ముఖంగా పిలుస్తుంటారు.

బాగా ఒత్తిడి పట్టి రాసేవారు:

బాగా ఒత్తిడితో రాసేవారిలో కోపం, ఉత్సాహం, క్షమగుణం, ఆనందం, ఆహ్లాదం తదితర లక్షణాలు ఉంటాయని అలానే వీరికి స్పష్టమైన ఇష్టాలు కూడా ఉంటాయని ప్రముఖుల అభిప్రాయం.

పెద్ద అక్షరాలు రాసేవారు:

గుంపులో గోవిందలా కాకుండా అందరిలో ఓ ప్రత్యేకత సంత రించుకుంటారు. స్వలాభంకే కాని వృథా ఖర్చుకు వెనకడుగు వేస్తారు.

చిన్న అక్షరాలు రాసేవారు:

పిసినారితనం, ఒంటరితనం నూన్యతా భావం కలిగి ఉంటారు.

మధ్య రకంలో రాసేవారు:

ఏకాగ్రతలో ఉంటూ చురుకుదనంగా వ్యవహరిస్తూ అందరితో కలిపిపోతారు.

జోన్ చెప్పేస్తుంది..

ఏ భాషలోనైనా అక్షరాలు అప్పర్ మిడిల్ లోయర్ అనే మూడు జోన్‌లుగా విభజించి ఉంటాయి. అప్పర్‌జోన్ వాస్తవానికన్నా ఊహలకు ప్రాధాన్యతనిచ్చి గొప్పలకు తావిస్తుంది. మిడిల్‌జోన్ పరిపక్వత చెందకుండా వర్తమానంలో జీవిస్తూ ఆశయాలు ప్రణాళికలను ఎప్పటికప్పుడు మార్చుకునేవారు. ఇక లోయర్‌జోన్ వైవిధ్యం ఎక్కువగా కోరుకుంటూ మానసికంగా శక్తివంతులైన వారిగా నిపుణులు అభిప్రాయపడుతుంటారు.

దస్తూరి పెంపునకు శిక్షణ ఇవ్వాలి..

సాధారణంగా పిల్లలు విడివిడిగా అక్షరాలు రాస్తుంటారు. అనంతరం కర్సివ్ (గొలుసుకట్టు)తో పాటు రకరకాలుగా అక్షరాలను రాస్తుంటారు. అలాంటి సమయంలో విద్యార్థులకు డబుల్‌రూల్స్ పుస్తకాలలో చేతిరాత శిక్షణ అందించాలి. ఏ అక్షరం ఎలా రాయాలో ఉపాధ్యాయులు తెలిపి రాస్తున్న రాతలో తప్పులు సరిదిద్దాలి.



వ్యాధుల కాలం.. అప్రమత్తం

గొర్రెల్లో వ్యాపించే వ్యాధులతో జాగ్రత్త అవసరం

నిర్లక్ష్యం వహిస్తే తప్పని ఆర్థిక ఇబ్బందులు

(గజపతినగరం రూరల్)

వర్షాకాలం, సీతాకాలంలో గొర్రెలకు అతి ప్రాణాంతకమైన కాలాలు. ఈ సమయంలో వ్యాధలు పోకే ప్రమాదం ఉంది. వాటిపట్ల అప్రమత్తంగా లేకుంటే రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకావం ఉంటుంది. వ్యాధులు సోకకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని పశు వైద్యాధికారులు పలు సూచనలు, సలమాలు అందిస్తున్నారు. అవి ఏమిటో తెలుసుకుందాం.

● పుర్రు రోగం

గొర్రెలకు వైరస్ వల్ల వ్యాపించే వ్యాధుల్లో పుర్రు రోగం (పీపీఆర్)ఒకటి. ఈ వ్యాధి సోకిన గొర్రెలు తీవ్ర జ్వరంతో బాధ పడుతుంటాయి. సుమారు 104 నుంచి 106 డిగ్రీల ఉష్ణానికి గురవుతాయి. నోరు, పెదవులు, నాలుక, చెవి లోపలి భాగం ఉబ్బిపోయి పొక్కులు ఏర్పడతాయి. నీరసంగా ఉండి మేత మేయకుండా ఉండటం తదితర లక్షణాలు కనిపిస్తాయి.

నివారణ: వ్యాధి సోకిన గొర్రెలకు ఒక శాతం పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో నోటిలోని పొక్కులను శుభ్రంగా కడగాలి. ఉప్పు, గ్లూకోజ్ కలిపిన గంజిని తాగిస్తే కోలుకుంటాయి.

● బొబ్బ వ్యాధి..

సూక్ష్మజీవుల ద్వారా బొబ్బ వ్యాధి సంక్రమిస్తుంది. ఒక గొర్రె నుంచి మందలోని 80 శాతం గొర్రెలకు రెండు మూడు నెలల్లో ఈ వ్యాధి వ్యాపించి అవన్నీ చనిపోయే ప్రమాదం ఉంది.

లక్షణాలు:

ముందుగా ఒకటి రెండు రోజుల్లో వెంట్రుకలు లేని ప్రదేశాల్లో దద్దుర్లు ఏర్పడి అవి పెద్దవై బొబ్బలుగా తయారవుతాయి. వీటి నుంచి చీము కారుతంది. క్రమేపి బొబ్బలు నలుపు రంగుగా మారుతాయి. గొర్రె పిల్లలు అయితే తొందరగా మరణిస్తాయి. వైద్యులను సంప్రదించినట్లయితే త్వరగా గొర్రెలు కొలుకునే పరిస్థితి ఉంటుంది.

● కాలు పుండు వ్యాధి..

బురదలో తిరిగిన గొర్రెలకు వ్యాధికారక సూక్ష్మజీవులు గిట్టలకు అంటుకోవడంతో ఈ వ్యాధి సోకుతుంది. గిట్టల మధ్య భాగం ఎర్రబారడం, మేత మేయక పోవడం. ఒకే సారి బరువు తగ్గడం, గిట్టల వద్ద ఎర్రగా కందిపోవడం, కింది భాగంలో చీముపట్టి క్రమేణా ఎర్రబడి కమిలి పోయి చెడువాసన రావడం దీని లక్షణం. వీటి వల్ల కాళ్ల గిట్టలు పోయే అవకాశం ఉంటుంది.

నివారణ: వ్యాధి సోకిన గొర్రెల గిట్టలను పది శాతం మైలతుత్తం ద్రావణంతో గాని లేక ఐదు శాతం పార్మలిన్ ద్రావణంతో గాని రోజుకు రెండు పూటలా కడిగి ప్యూరాసిన్ లేదా నేబాసల్ఫర్ ఆయింట్‌మెంట్ పూస్తే తగ్గుతుంది.

● దమ్మ వ్యాధి..

గొర్రెలకు బ్యాక్టీయాల ద్వారా ఈ వ్యాధి సోకుతుంది. కలుషితమైన నీరు తాగడం, మేత మేయడం వల్ల వ్యాధి సంక్రమిస్తుంది. ఈ వ్యాధికి కాలంతో సంబంధం లేదు. ఎప్పుడైనా ప్రబలే అవకాశం ఉంది.

లక్షణాలు: 104 నుంచి 106 డిగ్రీల జ్వర తీవ్రత ఉండడం. మందలో ఒకటి లేదా అంతకన్నా గొర్రెలు చనిపోవడం. గొర్రెల నోరు, ముక్కు, చెవులు మల మార్గం ద్వారా నురగతో కూడిన రక్తం కారుతుంది. ఈ వ్యాధితో మరణించిన గొర్రె మాంసం తినడం వల్ల మనుషులకు కూడా ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉంది.



రైతులు అప్రమత్తంగా ఉండాలి..



గొర్రెలకు వ్యాధులు సంక్రమించకుండా ఎప్పటికప్పుడు పశు వైద్యాధికారుల సూచనలు, సలహాలు పాటించాలి. వర్షాకాలం, శీతాకాలంలో అధికంగా వ్యాధులు సంక్రమిస్తాయి. దమ్మ, చిటుక వ్యాధులు ప్రాణాంతకమైనవి. గొర్రెలకు వచ్చే వ్యాధులు వాటి లక్షణాలను పరిశీలించి వైద్యాధికారులకు సంప్రదిస్తే నివారణ కు మందులు అందజేస్తారు.

కె. చంద్రశేఖర్ , మండల పశువైద్యాధికారి

చిటుక వ్యాధి..

గొర్రెల్లో సూక్ష్మజీవుల ద్వారా వ్యాపించే వ్యాధుల్లో చిటిక వ్యాధి ప్రమాదకరమైనది. ఈ వ్యాధి వ్యాపించిన గొర్రెల్లో చిటుకు పాటులో చనిపోతాయి. వర్షాకాలంలో కొత్తగా మొలిచే గడ్డిలో వ్యాధికారిక సూక్ష్మజీవులు దాగి ఉంటాయి. ఈ గడ్డితిన్న గొర్రెలకు వ్యాధి సోకుతుంది.

లక్షణాలు: గొర్రెలు నీరసంగా ఉండడం తప్పా ఎటు వంటి లక్షణాలు కనిపించకుండా చనిపోతాయి. గొర్రెలు పైకి ఎగురుతూ మరణిస్తాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో అధికంగా చనిపోవడం కనిపిస్తుంది. ఏడాది లోపు గొర్రె పిల్లలకు వ్యాధి అధికంగా సోకుతుంది. వ్యాధి సోకిన గంటలోపు చికిత్స చేయించాలి.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

● ఆత్మహత్య... ప్రమాదమా...?
● మృతుని పూర్తి వివరాలు లభ్యం కాని వైనం
● హత్యా కోణంలో పోలీసు దర్యాప్తు



సీసీ పుటేజీలను పరిశీలిస్తున్న ఎస్‌ఐ, గాయాలతో రాము మృతదేహం

రామభద్రపురం: స్థానిక పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో షిర్డీసాయి ఆలయానికి ఎదురుగా ఉన్న టీ దుకాణంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందాడు. విషయాన్ని స్థానికులు గుర్తించి బుధవారం తెల్లవారుజామున పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ డి. దేముడునాయుడు సిబ్బందితో చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుని ఒంటినిండా రక్తపు మరకలు ఉండటం, చేయి, కాలు విరిగినట్లు గుర్తించారు. పరిసరాల్లోని వారినుంచి వివరాలు ఆరా తీశారు. మృతుడు కొన్నేళ్ల కిందట వరకు స్థానిక శ్రీరామనగర్ కా లనీలో నివాసముండేవాడని, ఆయన పేరు రాము (39)గా స్థానికులు చెప్పారు. ఆయన భార్య లక్ష్మితో ఇక్కడే కాపురముండేవారని వివరించారు. అయితే, ఇటీవల చెన్నై ఉపాధి నిమిత్తం వెళ్లిపోయారని పేర్కొన్నారు. అయితే మృతుడు వారం కిందట భార్యతో గొడవ పడి చెన్నైనుంచి ఇక్కడకు వచ్చినట్లు అనుమానం వ్యక్తంచేశారు. అక్కడ నుంచి తెచ్చిన డబ్బులతో రాము మద్యం సేవించేవాడని వివరించారు. మంగళవారం ఉదయం నుంచి మృతుడు రాము మద్యం తాగి పిచ్చిపిచ్చిగా ప్రవర్తించినట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసు స్టేషన్‌కు వెళ్లి అక్కడ సిబ్బందితో తనను ఎవరో చంపడానికి వస్తున్నారని, యాసిడ్ పోస్తామని ఫోన్‌లో బెదిరిస్తున్నారని ఆయన ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫోన్ చేసిన వ్యక్తి నెంబర్ చూపించమని పోలీసులు అడిగినట్లు తెలిసింది. దీంతో పిచ్చి ప్రవర్తనతో సమాధానం ఇవ్వడం సరిగ్గా సమాధానం ఇవ్వకపోవడంపై అనుమానించి సిబ్బంది వదిలేశారు. తిరిగి సాయంత్రం జాతీయ రహదారిపై వచ్చి పోయే వాహనాలను అడ్డగించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఎస్‌ఐ పోలీసు స్టేషన్ సమీపంలో సంఘటన జరగడంతో స్టేషన్‌లో ఉన్న సీసీ పుటేజ్‌లను పరిశీలించారు. రాత్రి 10 గంటల సమయంలో పలు వాహనాలకు అడ్డంగా మృతుడు రాము పడుకోవడాన్ని గుర్తించారు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వాహనం ఏదో ఢీకొని ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఒంటి నిండా రక్తపు మరకలు వల్ల స్థానికులంతా హత్య జరిగినట్లు భావించారు.

పోలీసులు కూడా ఆ కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని హోటల్‌లో పడేయడంతో కొం దరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సా లూరు సీఐ సంజీవనాయుడు మృతదేహాన్ని పరిశీలించారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బా డంగి సీహెచ్‌సీకి తరలించారు.

ఒకరి వెంట ఒకరు..

● గంటల వ్యవధిలో భార్యాభర్తలు మృతి


మృతి చెందిన భార్యాభర్తలు నారాయణమ్మ, పెదముత్యాలు

సాలూరు: పట్టణంలోని బంగారమ్మ కాలనీలో బుధవారం భారాభర్తలు ఆరు గంటల వ్యవధిలో మృతి చెందారు. వివరాలివి.. పాలవలస నారాయణ మ్మ(70), ఆమె భర్త పెదముత్యాలు(78) కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. బుధవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో నారాయణమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలిసిన ముత్యాలు మానస్తాపానికి లోనయ్యాడు. నారాయణమ్మ అంతక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా మధ్యహ్నం 2గంటల సమయంలో భర్త పెదముత్యాలు కూడా మృతి చెందాడు. బార్యాభర్తలు మృతి చెందటంతో బంగారమ్మకాలనీలో విషాదఛాయలు అలముకున్నాయి. పెద ముత్యాలుకు రెండో భార్య కూడా ఉంది. బుట్టలు అల్లుకుని జీవనం సాగించేవారు. నలుగురు ఆడపిల్లలు. వారందరికీ వివాహమైంది.

సమ్మెలో ముఠా కార్మికులు.. ఉద్రిక్తత

కొత్తవలస: తమ పనిని వేరొకరితో చేయిస్తుండటంపై స్థానిక ముఠా కార్మికులు బుధవారం అడ్డుకున్నారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొంది. పట్టణంలో ముఠా కార్మికులు తమకు ఇస్తున్న పీసు రేట్లను 90 శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 1నవ్యాపార సంఘానికి నోటీసులు అందచేశారు. ముఠాకార్మికులు ఇచ్చిన నోటీసులను పట్టించు కోకుండా వర్తక సంఘం కౌంటర్ నోటీసు జారీ చేయడంతో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నుంచి ముఠావర్కర్లు సమ్మెలోకి దిగారు. దీంతో వివిధ షాపుల్లో అన్‌లోడింగ్, లోడింగ్‌లు నిలిచిపోయాయి. దీంతో వర్తక సంఘం ప్రతినిధులు వేరే వ్యక్తులతో పని చేయించుకోవడానికిప్రయత్నించడంతో ముఠాకార్మికులు అడ్డుకున్నారు. వెలుపల వారిని అనుమతించేది లేదని ముఠాకార్మికులు భీష్మించారు. దీంతో వ్యాపారులే తమ మూటల ను తాము మోసుకున్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది కార్మికులు హెచ్చరించారు.


కొత్తవలసలో ఆందోళన చేస్తున్న ముఠాకార్మికులు

కుటుంబ తగాదాలతో భర్త ఆత్మహత్య

విజయనగరం క్రైం: పట్టణంలోని కమ్మవీధిలో కుటుంబ తగాదాల నేపథ్యంలో మంగళవారం రాత్రి ఓ వ్యక్తి ఆత్మ హత్యకు పాల్పడ్డారు. టూటౌన్ ఎస్‌ఐ ఐ.దుర్గాప్రసాద్ అందించిన వివరాలివి.. గండబోయిన పైడిరాజు ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ కుటుంబంతో విశాఖలో ఉంటున్నాడు. పైడిరాజుకు విశాఖకు చెందిన పద్మావతితో 25 ఏళ్ల కిందట వివాహమైంది. 17ఏళ్ల కుమారుడు, 13 ఏళ్ల కుమార్తె ఉన్నారు. ఆయనకు భార్య పద్మతో ఏడాది క్రితం గొడవలు జరగడంతో ఇద్దరూ వేరేగా ఉంటున్నారు. పైడిరాజు ఒంటరిగా, భార్య పిల్లలతో జీవిస్తున్నారు. వారం కిందట పైడిరాజు కమ్మవీధిలో ఉంటున్న తమ్ముడు వద్దకు వచ్చాడు. మంగళవారం ఆయన పురుగు మందు తాగాడు. వెంటనే కేంద్రాసుపత్రికి తరలించగా, అక్కడ పొందుతూ మృతి చెందారు. ఎఎస్‌ఐ అప్పారావు దర్యాప్తు చేస్తున్నారు.

గ్యాస్ స్టౌల పంపిణీ

జమదాల (పార్వతీపురం): జమదాలలో బుధవారం జడ్పీటీసీ గొట్టాపు గౌరీశ్వరి గ్యాస్ స్టవ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాను పొగ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఇంటికీ గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి జ్యోతి పాల్గొన్నారు.


స్టవ్‌లు, సిలెండర్లు పంపిణీ చేస్తున్న గౌరీశ్వరి

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు

కొమరాడ: అంగన్‌వాడీ కేంద్రాలలో వంట చేయడానికి పాత్రలను పంపిణీ చేశారు. బుధవారం పెదఖేర్జిల మినీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద నిర్వాహకులకు ఎంపీటీసీ వి.లావణ్యలత, పంచాయతీ కార్యదర్శి సంగమేసు వంట పాత్రలను అందించారు. గ్రామ పంచాయతీ నిధులు నుంచి వంట పాత్రలు కొనుగోలు చేసి అందించినట్టు చెప్పారు.


వంట పాత్రలను అందిస్తున్న దృశ్యం

సమ్మె ఉధృతం చేస్తాం

● ఏఐజీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి అప్పారావు


నిరవధిక సమ్మెలో భాగంగా నినాదాలు చేస్తున్న జీడీఎస్‌లు

పార్వతీపురం టౌన్: కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే వరకు సమ్మెను ఉధృతం చేస్తామని, పార్వతీపురం డివిజన్ ఆలిండియా గ్రామీణ డాక్ సేవకుల కార్యదర్శి కె.అప్పారావు అన్నారు. కేంద్ర సంఘం పిలుపు మేరకు స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఏఐజీడీఎస్ యూనియన్ సభ్యులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ జీడీఎస్‌ల సమస్యలపై కేంద్ర సంఘ సభ్యులతో చర్చించినప్పటికీ సంబంధిత ఉత్తర్వులను జారీ చేయకపోవడం విచారకరమన్నారు. పార్వతీపురం డివిజన్‌లో 275 మంది, బొబ్బిలి బ్రాంచ్ పరిధిలో 150 మంది జీడీఎస్‌లు రాత్రనక, పగలనక తపాలా శాఖలో సేవలు అందిస్తున్నారన్నారు. ఎన్నో సంవత్సరాలగా జీడీఎస్‌ల సమస్యలను పరిష్కరించాలని ఉద్యమాలను చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. ఈసారి కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను పక్కాగా అమలు చేసే వరకు నిరవధిక సమ్మెలను కొనసాగించడం ఖాయమన్నారు.

నారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఉమామహేశ్వరరావు

పార్వతీపురం టౌన్: గిరిజనులు, దళితులపై అనుచిత వాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని వెంటనే మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు సురగాల ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వద్ద మంత్రి ఆదినారాయణరెడ్డి వాఖ్యలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి వైసీపీ గుర్తుపై గెలిచి తెలుగుదేశం పార్టీకి గెంతి, తెలుగు దేశం బుద్దులు అలవర్చుకున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలు మంత్రి వాఖ్యలపై నిరసనలు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘ నాయకులు కోలా సుధ పాల్గొన్నారు.


రాస్తారోకో సందర్భంగా మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

యోగ జ్ఞానానికి గురువు కృష్ణ భగవానుడే

● యోగజ్ఞాన ఆశ్రమ గురువులు వెంకటరావు

పార్వతీపురం టౌన్: యోగ జ్ఞానానికి గురువు శ్రీకృష్ణ భగవానుడేనని, యోగజ్ఞాన ఆశ్రమ గురువులు సిద్ధా వెంకటరావు అన్నారు. బుధవారం స్థానిక బెలగాం రైతుబజార్ సమీపంలోని యోగ జ్ఞాన ఆశ్రమంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవ కోటికి దారం, ఆధారం శ్రీకృష్ణ పరమాత్ముడే అన్నారు. జగమంతటికి యోగేశ్వరుడు, జీవాత్మ, పరమాత్ముడు ఒక్కడేనని చెప్పారు. మోక్ష సన్యాసం ద్వారా భగవంతుని సన్నిధానం చేరుకోవచ్చన్నారు. శ్రీకృష్ణుడు 18వ అవతారంలో చేసిన అద్బుతాలనే కృష్ణాష్టమిగా చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన శిష్య బృందం తాళ్లపూడి సత్య నారాయణ, మాన్యం రామకృష్ణ, మాదవరావు పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న వెంకటరావు, శిష్య బృందం

పనిచేసేవారికి గుర్తింపు ఉంటుంది

పార్వతీపురం టౌన్: విధి నిర్వహణలో బాధ్యతయుతగా ఉన్నవారికి గుర్తింపు ఉంటుందని అగ్నిమాపక అధికారి బి.సోమేశ్వరరావు అన్నారు. మంగళ వారం ఉత్తమ ఫైర్‌మెన్లగా ప్రశంస పత్రాలు అందుకున్న ఎస్.త విటినాయుడు, ఎం.తిరుపతిరావు, డ్రైవర్ ఎం.బాస్కరరావు, హోమ్ గార్డు యు.మురళీలకు అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతలను ఎవరైతే చిత్తశుద్ధితో పూర్తి చేస్తారో వారు అందరితో ప్రశంసలు అందుకుంటారన్నారు. ప్రశంస పత్రాలు పొందిన ప్రతి ఒక్కరిపై ఇంకా బాధ్యతలు పెరుగుతాయన్నారు. అగ్నిమాపక శాఖలో పని చేయడమనేది కత్తిమీద సాము లాంటిదని మరిచిపోవద్దన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపి మరొకరికి ఆదర్శంగా నిలవాలని కోరారు.


అభినందిస్తున్న అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు

అభిషేక, సహస్ర నామార్చనలు

పార్వతీపురం టౌన్: పట్టణంలోని దుర్గగుడివీదిలో హోమ సహస్ర చండీ యాగంలో భాగంగా బుధవారం అమ్మవారికి అభిషేక, సహస్ర నామార్చలన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీసర్వ మంగళాదేవి పీఠం వ్యవస్థాపకుడు మురపాక కాళిదాసుశర్మ వేద మంత్రోశ్చరణల మధ్య సాగింది. యజ్ఞకర్త మలిచేటి రాజీవ్‌రెడ్డితో పాటు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యువజన కమిటీ నాయకుడు ఎం.అశ్విన్‌రెడ్డితో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చండీ సప్తశతీ పారాయణాలు, అరుణ సౌర, మన్యుసూక్త, సుదర్శన పారాయణాలు చేయించారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ఠాపన, వాస్తు, యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతో భద్రమండల ఆవాహన అర్చనలు, అష్టదిగ్బలి, నీరాజన మంత్ర పుష్పాలు, స్వస్తి వాచనాలను చేశారు. ఈ సందర్భంగా కాళిదాసుశర్మ మాట్లాడుతూ శుక్రవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సహస్ర చండీ యాగంలో ఒడిశాలోని గోవర్ధన పీఠానికి చెందిన నిశ్చలానంద సరస్వతీ స్వామి పాల్గొంటారన్నారు.


సహస్ర నామార్చన నిర్వహిస్తున్న రుత్వికులు

గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

కొమరాడ: గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ దినకర్ హెచ్చరించారు. బుధవారం మండలంలో పాన్‌షాపు, కిరాణా వర్తకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో షాపుల తనిఖీకి స్థానిక పోలీసులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి ఆకస్మిక తనిఖీలు ఉంటాయన్నారు. ఈ తనిఖీలలో పట్టుబడితే కేసులు తప్పవన్నారు. వర్తక సంఘం ప్రతి నిధి వడ్డి గాంధీ సమావేశంలో పాల్గొన్నారు.


వ్యాపారులతో మాట్లాడుతున్న ఎస్ఐ దినకర్

ధర్మకర్త ఉత్తర్వులు రద్దు చేయించండి

పార్వతీపురం: పూర్వం నుంచి ఆరాధ్య దైవమైన పార్వతీదేవి ఆలయాన్ని స్వయంగా అభివృద్ధి చేస్తున్నామని, కొత్తగా ప్రభుత్వం ధర్మకర్తను నియమిస్తూ ఆదేశాలను జారీ చేసిందని, వాటిని రద్దు చేయించాలని విశ్వ బ్రాహ్మణుల సంఘం నాయకులు బి.రంగారావు ఆచారి, కె.జగన్నాధరావు ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులును కోరారు. బుధవారం కృష్ణపల్లిలో ఎమ్మెల్యేను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే అన్నారు.


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుధవారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, గుమ్మలక్ష్మీపురం మండలం, పార్వతీపురం మండలం బాలగొడబ, పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయ దలచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్‌లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ -------- ఫిదా
పద్మశ్రీ ---------------------- లై
సౌందర్య ------ నేనే రాజు నేనే మంత్రి

పార్టీ బలోపేతానికి ప్రణాళిక

పార్వతీపురం టౌన్: పార్టీ బలోపేతానికి బూత్‌స్థాయి నుంచి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జమ్మాన ప్రసన్నకుమార్ అన్నారు. బుధవారం ఆయన నివాసంలో బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ వైఫల్యాలపై వార్డుల్లో ఉన్న ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉందన్నారు. త్వరలో 2,500 మందితో నియోజకవర్గస్థాయి బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. ఆగస్టు నెలాఖరులో నవరత్నాల సభను విజయవంతం చేసే బాధ్యత మనపై ఉందన్నారు. అక్టోబర్‌లో విజయశంఖారావం సభను దిగ్విజయం గా నిర్వహించుకుందామన్నారు. ఆయా వార్డుల్లో ఉన్న సమస్యలను బూత్ కమిటీ సభ్యులు అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరి ష్కారం అయ్యే విధంగా చూడాల న్నారు.

మంత్రి వ్యాఖ్యలు దారుణం

ఎస్సీలపై మంత్రి ఆదినారాయణ రెడ్డి వాఖ్యలు దారుణంగా ఉన్నాయిని జమ్మాన ప్రసన్నకుమార్‌తో పాటు ఆ పార్టీ నాయకులు గర్భాపు ఉదయ భాను, అలజంగి జోగారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీలపై నాయకులు వాఖ్యలు చేసి దళితులను అవమాన పరిచారన్నారు. మంత్రి వెంటనే దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మంత్రి రవికుమార్, కొండపల్లి బాలకృష్ణ, ఎస్.శ్రీనివాసరావు, జి.వెంకటరావు, కె.రామవ కుమార్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రసన్నకుమార్

చదువులతల్లి సరస్వతిని పూజించాలి

పార్వతీపురం టౌన్: చదువుల తల్లి సరస్వతీదేవిని ప్రతి విద్యార్థి పూజించాలని వైస్‌చైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని కొత్తవలస కేపీఎం ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన సరస్వతీదేవి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ అత్యంత కీలక కమని గుర్తుంచుకో వాల న్నారు. ఈ కార్యక్రమం లో 7వ వార్డు కౌన్సిలర్ కోమటి వెంకటరావు, ప్ర. దానోపాధ్యాయులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సరస్వతి విగ్రహాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మండలానికి మూడు రక్షిత మంచినీటి పథకాలు

జియ్యమ్మవలస: మండలానికి రూ. 47 లక్షలతో మూడు రక్షిత మంచినీటి పథకాలు మంజూరైనట్టు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ డి.శేఖరరావు తెలిపారు. ఇందులో అర్నాడ పంచాయతీ వనజ గ్రామానికి రూ. 18 లక్షలతో 30 వేల లీటర్ల సామర్థ్యం గల రక్షిత మంచినీటి పథకం ట్యాంకు, అదే పంచాయతీలో కొత్తవలస గ్రామానికి రూ. 12 లక్షలతో 10 వేల లీటర్ల ట్యాంకు, కొండ చిలకాం పంచాయతీ కొండనిడగళ్లు గ్రామానికి రూ. 17 లక్షలతో 20 వేల లీటర్ల సామర్థ్యం గల రక్షిత మంచినీటి పథకం ట్యాంకు మంజూరైనట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం టెండర్లు పిలుస్తున్నామని తెలిపారు.

ఉపాధి హామీ రిజిస్టర్లు సిద్ధం చేయండి

జియ్యమ్మవలస: ఉపాధి హామీ పథకంలో విధిగా 11 రిజిస్టర్లు ఏర్పాటు చేసి తీరాలని ఏపీవో రెడ్డి సురేష్‌నాయుడు క్షేత్ర సాంకేతిక సహాయకులను ఆదేశించారు. 11 రిజిస్టర్లు విధిగా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. ఇవి ఆయా గ్రామ పంచాయతీ ఆఫీసులోనే ఉండాలన్నారు. ఇవి ఏ విధంగా ఏర్పాటు చేయలన్నది ఆయన వివరించారు. రికార్డులు ఏర్పాటు చేయక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఈ సుధాకర్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.


రికార్డుల నిర్వహణపై సూచనలిస్తున్న ఏపీవో సురేష్‌నాయుడు

అవార్డు గ్రహీతకు ఘన సత్కారం

సీతానగరం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న వ్యవసాయాధికారి ఎం.ఉమామహేశ్వరనాయుడును వ్యవసాయశాఖ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు కిరణ్‌కుమార్, అవినాష్, శైలజ, సీతానగరం ఆనకట్ట సాగునీటి సంఘం ఆధ్యక్షుడు టి.వెంకటప్పలనాయుడు, మండల టీడీపీ నాయకులు, గ్రామాల సర్పంచ్‌లు, ఏంపీఈవోలు పాల్గొన్నారు.


జ్ఞాపికను అందజేస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

పాఠశాల సామగ్రి వితరణ

చిలకాం (గరుగుబిల్లి): చిలకాం ప్రాథమిక పాఠశాలలో సామగ్రి కొనుగోలుకు ద్వారపురెడ్డి సత్యనారాయణ వితరణ చేశారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఫర్నీచర్‌కు రూ. 5 వేలు ప్రధానోపాధ్యాయులు మగ్రాపు మహేష్, ఉపాధ్యాయులు కె.రామ్మోహనరావుకు అందించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు చొరవ చూపడం అభినందనీయమని హెచ్‌ఎం అన్నారు.


ఫర్నీచర్ కొనుగోలుకు సహాయం అందిస్తున్న సత్యనారాయణ

కుక్కలతో ప్రజల బెంబేలు

సీతానగరం: గ్రామాల్లో కుక్కల బెడదతో ప్రజలు హడలిపోతున్నారు. వీధుల్లో తిరగాలంటేనే భయ భ్రాంతులకు గురవుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు పరిస్థితి మరింత దారుణంగా ఉంది. గతంలో పంచాయతీ అధికారులు కుక్కలను పట్టుకొని సుదూర ప్రాంతాలకు తరలించి వదిలేవారు. కానీ ఇప్పుడు పట్టించుకున్న పాపాన పోవడంలేదు. ప్రధానంగా మండల కేంద్రాల్లో, పల్లెల్లో మాంసం వ్యాపారులు పారవేసిన వ్యర్థ పదార్థాలను తినడానికి అలవాటు పడడంతో అవి రాత్రి వేళల్లో బాటచారుల మీద ప్రతాపం చూపుతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా కుక్కకాటు బాధితుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా గొర్రెలు, మేకలు, దూడలపై కుక్కల దాడికి బలైపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ప్రతీ గ్రామంలో ఇదే పరిస్థితి నెలకొంది. పంచాయతీ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. కనీసం మేజరు పంచాయతీలో కూడా కుక్కల నియంత్రణ లేకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.


వీధుల్లో సంచరిస్తున్న శునకాలు

ఆహ్లాదకరంగా ఆలయ ప్రాంగణం

తోటపల్లి (గరుగుబిల్లి): తోటపల్లి ఆలయ ప్రాంగణాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయ ప్రాంగణాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రాంతాల్లో మొక్కలు నాటుతున్నారు. గత కొద్ది రోజుల నుంచి సిబ్బంది పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు ఆలయాల పరిధిలో పూర్తిస్థాయిలో పరిశరాలు పరిశుభ్రతగా ఉండేలా చర్యలు చేపడుతున్నామని సిబ్బంది మార్కొండ మురళీనాయుడు తెలిపారు. స్వామివారి నిత్య పూజలకు మొక్కలను నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. స్వామివారిని దర్శించుకొనేందుకు వచ్చే భక్తులకు ఆలయ ప్రాంగణం ఆకర్షనీయంగా ఉండేలా పనులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వీవీ అప్పలాచార్యులు, పి.గోపాలకృష్ణమాచార్యులు, సిబ్బంది మరిశర్ల బలరాంనాయుడు, జి.శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.


ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

వంద మద్యం సీసాల స్వాధీనం

పార్వతీపురం: పార్వతీపురం నుంచి కురుపాం మండలం పొక్కిరి గ్రామానికి మద్యం సీసాలను తీసుకుని వెళుతున్న మిన్నారావును అరెస్టు చేసి, మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్టు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ సీఐ ఏఎస్ దొర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ రాజ్యలక్ష్మి, హెచ్‌సీ బాలకృష్ణ పాల్గొన్నట్టు సీఐ తెలిపారు. గ్రామాల్లో గొలుసు దుకాణాలు నిర్వహించినా శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిని తొలగించాలి

కొత్తవలస : రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకో వాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బోని కృష్ణ, ఎస్.కోట అసెంబ్లీ నియోజ కవర్గ ఇన్‌చార్జి యల్లపు నగేష్ డిమాండ్ చేశారు. ఆదినారాయణ రెడ్డి ని మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దాలి

● *మండల నోడల్ అధికారి పాండురంగ*

గరుగుబిల్లి: స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని మండల నోడల్ అధికారి బి.పాండురంగ అన్నారు. బుధ వారం మండల కార్యా లయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్‌లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకొనేలా అవగాహన కల్పిసున్నామన్నారు. 3వ విడతలో ఎంపిక చేసిన 10 పంచా యతీల్లో శత శాతం నిర్మాణాలను అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా దృష్టి సారించాలని ఎంపీడీవో జి.పార్వ తికి సూచించారు. లక్ష్యాలను పూర్తి చేయని వారి పై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామా ల్లో పారిశుధ్యం నిర్వహణ పనులు వారానికి రెం డు సార్లు నిర్వహించాలన్నారు. తాగునీరు కలు షితం కాకుండా చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూ ఎస్ జేఈ రాహుల్‌కు సూచించారు. ఈ సమా వేశంలో ఎంపీడీవో జి.పార్వతి, ఉపాధి ఏపీవో టి.రామకృష్ణంనాయుడు, గృహ నిర్మా ణశాఖ ఏఈ డి.చిరంజీవి ఉన్నారు.


నోడల్ అధికారి పాండురంగ

విద్యార్థులకు నీటి కష్టాలు

గాదెలవలస (సీతానగరం): గాదెలవలస జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తాగునీటి సమస్య వెంటాడుతోంది. పాఠశాలలో ఏర్పాటు చేసిన బోరు మరమ్మతుకు గురికావడంతో సుమారు 435 మంది విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో తాగడానికి నీరు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కొంతమంది విద్యార్థులు ఇళ్ల నుంచి సీసాలతో నీటిని తెచ్చుకుంటున్నారు. చెడిపోయిన బోరును మరమ్మతులు చేయకుండా వదిలివేయడంతో పాఠశాల ఆవరణలో నిరుపయోగంగా దర్శనమిస్తోంది. పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తామని చెబుతున్న అధికారులు బోరు మరమ్మతు చేయించి తాగునీటి ఇబ్బందులు తొలగించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.


మరమ్మతుకు గురైన బోరు

ఉన్నత విద్యను అభ్యసించండి

కురుపాం: విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ డాక్టర్ ఎం.పద్మ సూచించారు. బుధవారం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆమె పరిశీలించారు. కిచెన్ గార్డెన్‌ను, డిజిటల్ క్లాసును పరిశీలించారు. ఈ సంరద్భంగా పాఠశాలకు ప్రహరీ కావాలని అడగగా బాలికల పాఠశాలలకే ప్రహరీలు మంజూరు చేస్తున్నామని, బాలుర పాఠశాలలకు ఈ ఏడాది మంజూరు చేయడం లేదని, కంచె వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ, ఐటీడీఏ ఈఈ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న పద్మ

పీటీజీ పాఠశాలలో కంప్యూటర్ శిక్షణ

భద్రగిరి (గుమ్మలక్ష్మీపురం): భద్రగిరి పీటీజీ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణను ప్రారంభించారు. ఈ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్ కోర్సును అందిస్తున్నారు. 40 వరకు కంప్యూటర్లతో పాటు శిక్షకులను నియమించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కంప్యూటర్ కోర్సులపై అవగాహన కలిగి ఉండాలని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

ఒడిశా

విపత్తులు ఎదుర్కొనేందుకు సన్నద్ధం

తీరంలో సైరన్ టవర్ల ఏర్పాటు

పర్లాకిమిడి:బంగాళాఖాతం ప్రతిఏడాది సంభవిస్తున్న తుఫాన్లు, వివిధ రకాల విపత్తులు ఎదుర్కొ వడానికి ఒడిశా ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఒడిశాతీరం ఆటుపోటు కేంద్రంగా మారిన విషయం విదితమే. తీర ప్రాంతంలోని గ్రామాలకు సునామీ, తుఫాన్లతో ప్రమాదం పొంచి ఉన్న విషయం విదితమే. ఇటువంటి విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో 480 కిలోమీటర్ల తీర ప్రాంతంలో మొదటిదశగా పూరి, గంజాం జిల్లాలో సైరన్ టవర్ల ఏర్పాటుకు ఒడిశా స్టేట్‌డిజాస్టర్ మిటిగేషన్ అథారిటీ(ఓఎస్‌డీఎంఏ) లక్ష్యంగా పెట్టుకుంది. దీనిపై ఓఎస్‌డీఎంఏ సంచాలకుడు పీకెమహాపాత్రో 'ఆంధ్ర జ్యోతి'తో ఫోన్‌లో మాట్లాడుతూ విపత్తులను సమర్థంగా ఎదుర్కొవడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సంస్థ ఇటీవల కాలంలో విపత్తుల నివారణ దిశగా అనేక కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా తీరప్రాంత ప్రజలను విపత్తుల సమయంలో అప్రమత్తం చేయడానికి సైరన్ టవర్ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని పూరీ, గంజాం, జగత్సింగ్‌పూర్, కేంద్రపడ, భద్రక్, బాలేశ్వర్ తీరప్రాంత జిల్లాలో 122 సైరన్ టవర్లు ఏర్పాటుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని,ఇందుకోసం రూ.80 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రపంచబ్యాంకు ఇటీవలే నిధుల విడుదల చేసిందని చెప్పారు

మంత్రి దృష్టికి కాశీనగర్ సమస్యలు

పర్లాకిమిడి: కాశీనగర్ సమితిలో గల పలు సమస్యలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ మంత్రి రమేష్‌చంద్ర దృష్టికి తీసుకువెళ్లినట్లు సమితి అధ్యక్షుడు సీహెచ్. సింహాద్రి తెలిపారు. భువనేశ్వర్‌లో అధికారులతో చర్చించి చర్యలు చేపడతానని మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు.



మంత్రితో మాట్లాడుతున్న కాశీనగర్‌సమితి అధ్యక్షుడు

రాయగడలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

పర్లాకిమిడి:రాయగడ సమితి పరశురామ్ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ప్రధాన ఆచార్యుడు రఘునాథ్ పండా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొగ్రాం అధికారి శశికాంత్ మహాపాత్రో ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో రాయగడలో ఆరుబయట మలవిసర్జన నివారణ, స్వచ్ఛభారత్‌పై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో రాయగడ బీడీవో నృసింహాశరణ్ శెట్టి, ఐఐసీ గోపినాథప్రదాన్, రాయగడ వైద్యకేంద్రం అధికారి దినేష్‌కుమార్ పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



వీఎన్‌ఎస్‌రాజును పరామర్శిస్తున్న మంత్రి రమేష్‌చంద్ర

మంత్రి పరామర్శ

పర్లాకిమిడి: ప్రముఖ సంఘసేవకురాలు అనుసూయమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె కుమారుడు వీఎస్‌ఎన్.రాజును ఎస్సీ, ఎస్టీశాఖ మంత్రి రమేష్‌చంద్ర పరామర్శించారు. అనుసూయమ్మ పట్టణ రోటరీ సంఘ అధ్యక్షురాలుగా, సంఘసేవకురాలుగా గుర్తింపు పొందారు.

ఇళ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

పర్లాకిమిడి: కాశీనగర్ సమితిలో ఇందిరా ఆవాస్ యోజన పథకంలో సకాలంలో ఇళ్లు పూర్తిచేసిన తొమ్మిది మంది లబ్ధిదారులకు రూ.20వేలు అదనపు చెక్కులు బుధవారం అందజేసినట్లు సమితి అధ్యక్షుడు సీహెచ్ సింహాద్రి తెలిపారు.

ఏమిటీ పరిస్థితి..?

- బాలింతలు, గర్భిణులకు సౌకర్యాలు కల్పించండి
- ఎస్సీ-2 వసతి గృహ సంఘటన దారుణం
- అధికారులు తక్షణం స్పందించండి
- రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శ్రీవాణి

విజయనగరం టౌన్: పట్టణంలోని ఘోషాసుపత్రిలో బాలింతలు, గర్భిణులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి చెప్పారు. ఆమె స్థానిక ఘోషాసుపత్రిని బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. గర్భిణులు, బాలింతలు పడుతున్న బాధలు, సమస్యలను ఆమె స్వయంగా తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఇచ్చే ఆహారాన్ని గర్భిణులు ఎక్కడి పడితే అక్కడ కూర్చొని తినడం చూసి ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఏమిటీ పరిస్థితంటూ ఘోషాసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టరు వేణుగోపాల్‌ను ప్రశ్నించారు. రక్తం కోసం సంబంధిత గర్భిణీ, బాలింతల బంధువులు ఇబ్బంది పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని.. దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. రక్తనిధి కేంద్రం త్వరలోనే ఘోషాసుపత్రిలో ఏర్పాటవుతున్నదని, దీంతో కష్టాలు తీరుతాయని ఇన్‌చార్జి సూపరిటెండెంట్ బదులిచ్చారు.

ఎస్సీ-2 వసతి గృహ సిబ్బంది ఏం చేస్తున్నట్టు..?

విజయనగరం పట్టణంలోని ఎస్సీ-2 వసతి గృహంలో బాలిక గర్భం దాల్చిన సంఘటన దారుణమని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కొయ్యాన శ్రీవాణి అన్నారు. ఏనిమిది నెలల గర్భవతి అయినా.. ఇంత వరకూ ఆమెను కనుగొనక పోవడం వెనుక వార్డెన్ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఉందన్నారు. హాస్టల్ సిబ్బంది ఏమి చేస్తున్నట్టు అంటూ ఆమె ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పందించి, సంబంధిత సంఘటనకు సంబంధించిన వ్యక్తి ఎంతటి వారైనా శిక్షించాలన్నారు. దీనిపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగం స్పందించాలన్నారు.. ఎవరైతే బాధితురాలు వుందో? వైద్యపరంగా మంచి సేవలు అందించాలన్నారు. కాగా, ఘోషాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక ఆరోగ్య పరిస్థితి బాగుండడంతో బుధవారం మధ్యాహ్నం ఆమెను డిశ్చార్జ్ చేశారు.





ఘోషాసుపత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌తో మాట్లాడుతున్న శ్రీవాణి, ఎస్సీ-2 వసతి గృహంలో విద్యార్థినులతో మాట్లాడుతున్న సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకుడు సునీల్ రాజ్‌కుమార్

ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సంచలనం రేకెత్తించిన ఎస్సీ-2 వసతి గృహంలో బాలిక గర్భం దాల్చిన సంఘటనపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సునీల్ రాజ్‌కుమార్ మంగళవారం విజయనగరం వచ్చారు. ఎస్సీ-2 వసతి గృహనికి వెళ్లి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత శాఖాధికారులపై ఉందని చెప్పారు. అదే విధంగా హాస్టల్‌లో ప్రస్తుతం ఉన్న అధికారులతో పాటు, విద్యార్థులతో దాదాపు అరగంట సమయం మాట్లాడారు. కొంత మంది విద్యార్థినిలతో మాట్లాడి సమాచారాన్ని సేకరించారు. ఇటువంటివి జరిగితే వెంటనే హాస్టల్ అధికారులతో పాటు, ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని విద్యార్థినులకు సూచించారు.

కొత్త వార్డెన్ నియామకం

పట్టణంలోని ఎస్సీ-2 వసతి గృహంలో బాలిక గర్భం దాల్చిన సంఘటనకు సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. వార్డెన్ కె.విజయనిర్మలను ఇప్పటికే సస్పెండ్ చేశారు. ఈమె స్థానంలో ప్రస్తుతం పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న పద్మావతికి ఎస్సీ-2 వసతి గృహం వార్డెన్‌గా నియమించారు. పార్వతీపురం డివిజన్, జీయమ్మవలస మండలం బీజేపురం వసతి గృహం మూసివేశారు. గతంలో వాచ్ ఉమెన్‌గా వున్న తాళ్లపూడి గౌరీని కూడా విధుల నుంచి పూర్తిగా తొలగించారు. ఈమె స్థానంలో ఎస్ రాజేశ్వరీని నియ మించారు. వార్డెన్ పద్మావతికి, వాచ్‌ఉమెన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రాజేశ్వరీలకు సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు సునీల్ రాజ్‌కుమార్ పలు సూచనలు చేశారు.

ప్రైవేటు పాఠశాలల వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న అధికారులు

పూసపాటిరేగ: భోగాపురంలో జరిగిన సంఘటన దృష్ట్యా మండలంలోగల అన్ని ప్రైవేటు పాఠశాలల వాహనాలను రవాణా శాఖ, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. సంబంధిత వాహనాల ఫిట్‌నెస్, ధ్రువపత్రాలను, వాహనాల పరిస్థితిని వీరు పరిశీలించారు. భోగాపురం సీఐ నరశింహమూర్తి, వాహన తనిఖీ అధికారి కె.ప్రవీణ్ కుమార్‌లు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా రెండు వాహనాలను సీజ్ చేశారు. మండలంలోగల సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలకు చెందిన వాహనంతో పాటు, శ్రీనివాస టెక్నో పాఠశాలలకు చెందిన వాహనాలను సీజ్ చేశారు. ఈరెండు వాహనాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలు సవ్యంగా లేకపోవడంతో సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వీటితోపాటు పాఠశాలలకు చెందిన వాహనాలన్నింటినీ పరిశీలించారు. అయితే కొన్ని పాఠశాలల విద్యార్థులను ప్రతిరోజు ఆటోలపై తీసుకువెళ్తున్నారు. ఈవాహనాల్లో విద్యార్థులను పరిమితికి మించి తీసుకువెళ్తున్నారు. అయితే ఇటువంటి వాహనాలపై కూడా పోలీసులు నిఘా ఉంచాలంటూ మండలవాసులు కోరుతున్నారు. పాఠశాల వాహనాల డ్రైవర్లు వేగ పరిమితితోపాటు, తగు జాగ్రత్తలు పాటించాలని వీరు తెలిపారు. పరిశీలనలో స్థానిక ఎస్‌ఐ కళాధర్ పాల్గొన్నారు.

విశాఖ భూ కుంభకోణంలో కీలక వ్యక్తులు మనవారే!

- అక్రమాలు అక్కడ... స్వగ్రామాలిక్కడ
- సర్వే ఇనస్పెక్టర్ గణేష్ కోసం జేసీ ఆరా

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

విశాఖ భూ కుంభకోణంలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్).. నిందితులుగా గుర్తించిన వారు మన జిల్లా వాసులుకావటం గమనార్హం. ఇదువరకే నిందితుడిగా భావించిన తహసీల్దార్ మజ్జి శంకరరావు బొబ్బిలి ప్రాంతానికి చెందిన వారు. ఈయనతో చేతులు కలిపి అక్రమాలకు ప్రధాన సూత్రధారిగా సిట్ భావిస్తున్న సర్వే ఇన్‌స్పెక్టర్ గేదెల గణేష్ కురుపాం మండలం మొండెంకల్ గ్రామానికి చెందినవాడు. వీరిద్దరూ విజయనగరం జిల్లా వాసులే. ఇప్పటికి వీరే విశాఖ భూ కుంభకోణంలో ప్రధాన నిందితులుగా సిట్ భావిస్తోంది. ఇదిలా ఉండగా కీలక నిందితులుగా భావిస్తున్న శంకరరావు, సర్వేయర్ల నుంచి కీలక సమాచారాన్ని రాబట్టించేందుకు సిట్ అధికారులు శత విధాలా ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే విప్లవాల్లో పాల్గొనే లంకాజోడు గ్రామానికి చెందిన ఒకరికి విశాఖ జిల్లాలో విలువైన 4 ఎకరాలకు పైబడ్డ భూమిని రాసినట్లు సిట్ అధికారులు గుర్తించినట్లు సమాచారం.

జిల్లాలో హాట్ టాపిక్..

విశాఖ భూ కుంభకోణంలో మనవారి హస్తం గురించి జిల్లాల్లో హాట్ టాపిక్‌గా నడుస్తోంది. గణేష్ సర్వేయర్ గురించి ఎక్కడ విన్నా వివాదాస్పదుడిగానే చెప్పుకుంటున్నారు. అయితే జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేసిన కాలంలో కూడా ఏమైనా అక్రమాలకు పాల్పడ్డారా.. వంటి కోణంలోనూ జిల్లా అధికారులు దృష్టి పెడుతున్నట్లు సమాచారం. విశాఖ భూ కుంభకోణంలో అక్రమాలకు పాల్పడినట్లు భావిస్తున్న గణేష్ గత ఏడేళ్లుగా పార్వతీపురం డివిజన్‌లో సర్వే ఇనస్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. మధ్యలో ఒక నెల రోజులు మాత్రం విశాఖ జిల్లాకు వెళ్లి మళ్లీ ఇదే జిల్లాకు పోస్టింగ్ వేయించుకున్నట్లు సమాచారం. మధ్యలో గ్యాప్ తప్పితే 2009నుంచి ఇక్కడే పనిచేస్తున్నారు. అంటే విశాఖలో అప్పటికే భూములను చక్కబెట్టేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా 1.7.2917 నుంచి నేటి వరకు సెలవులో ఉన్నారని సర్వే శాఖ ఏడీ తెలిపారు. రెండు నెలల మెడికల్ లీవ్ కోసం లెటర్ పెట్టాడని అయితే మెడికల్‌కు సంబంధించిన ఆధారాలేవీ లేని కారణంగా జీతం నిలుపు చేశామని చెప్పారు.

గణేష్ పనితీరుపై ఆరా..

విశాఖ భూ కుంభ కోణంలో కీలక సూత్రధారిగా భావిస్తున్న గణేష్ మన జిల్లాలోనే పనిచేస్తున్న కారణంగా ఈయన పనితీరుపై జేసీ ఏడీని వివరాలు కోరినట్లు తెలిసింది. ఏ బ్యాచ్‌కు చెందిన వాడు, మన జిల్లాలో ఏఏ మండలాల్లో పనిచేశాడు. విశాఖ జిల్లాలో ఎపుడు పనిచేశాడు. మన జిల్లాలో ఇన్‌స్పెక్టర్‌గా ఎప్పటి నుంచి పనిచేస్తున్నారు. ఇదివరకు ఈయనపైన ఉన్న ఏలిగేషన్లు ఏమిటి వంటి మొత్తం సమగ్ర సమాచారాన్ని జెసీ లక్కర్ ఏడీని కోరినట్లు సమాచారం.

ఎల్‌హెచ్ఎంఎస్‌తో ..

దొంగతనాల నియంత్రణ

ప్రత్యేక మొబైల్‌యాప్ తయారీ

మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోండి

ప్రజలకు ఎస్పీ పాలరాజు విజ్ఞప్తి

విజయనగరం క్రైం: జిల్లాలో దొంగతనాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని ఎస్పీ జి.పాలరాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. విజయనగరం, నెల్లిమర్ల, పార్వతీపురం, సాలూరు, బొబ్బిలిలో దొంగతనాల నియంత్రణకు అనుమానిత వ్యక్తుల కదలికలను గుర్తించి, వారిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసు శాఖ ప్రత్యేకంగా లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్ఎంఎస్) రూపొందించినట్టు తెలిపారు. ఈ సిస్టమ్‌ను వినియోగించేందుకు ఇంటి యజమానులు తమ స్మార్ట్ ఫోన్‌లో లాక్‌డ్ మానటరింగ్ సిస్టమ్‌యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆ యాప్‌లోకి వెళ్లి ఇంటి యజమాని వివరాలు, చిరునామా, సెల్‌నెంబరు తదితరాలు నమోదు చేస్తే యూనిక్ ఐడీ వస్తుందన్నారు. ఇలా చేసిన ఇంటి యజమానులు ఎప్పుడైనా కుటుంబసభ్యులందరితో కలిసి ఊరు వెళ్తే, ఈ యాప్‌లోని రిక్వెస్ట్ వాచ్‌లో తాము ఎప్పటి నుంచి, ఎప్పటివరకు ఇంటికి తాళం వేసి వెళ్తున్నది తెలపాలన్నారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు నివాసదారుని ఇంటికి వచ్చి వైర్‌లెస్ మోషన్ కెమెరాను, మోడెమ్‌ను ఏర్పాటు చేస్తారు.



ఈ వైర్‌లెస్ మోషన్ కెమెరాల్లోని యూపీఎస్.. విద్యుత్ అంతరాయం ఏర్పడిన సమయంలో కూడా పని చేసేలా బ్యాటరీ కంట్రోల్ రూంనకు అనుసంధానించినట్టు పేర్కొన్నారు. కెమెరా ముందు ఏమైనా కదలికలు జరిగితే ఫొటోలు, వీడియోలను రికార్డు చేసి అనుసంధానం చేసిన కంట్రోల్ రూంకి సమాచారాన్ని చేరవేయడంతో పాటు పోలీసులను అప్రమత్తం చేసేం దుకు అలారం మోగుతుందన్నారు. దీంతో వారు నేరస్థులను పట్టుకోవడం సులభతరమవుతుందన్నారు. ఈ వివరాలు కావాలనుకునే ఇంటి యజమానులకు ఫొటోలు వీడియోలను పంపే సౌకర్యం ఉందని తెలిపారు. ప్రజలంతా ఈ మొబైల్ యాప్‌ను తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.



లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ కరపత్రం

పంచాయతీల్లో సిబ్బంది కొరత

● డీపీవో సత్యనారాయణ

గజపతినగరం రూరల్: పంచాయతీల్లో సిబ్బంది కొరతతో గ్రామాల్లో పూర్తిస్థాయిలో పనులు సాగడం లేదని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) బి.సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన గజపతినగరంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో నిర్వహించిన శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా గల పంచాయతీలకు 1900 మంది వర్కర్స్ అవసరం కాగా, కేవలం 37 మంది మాత్రమే ఉన్నారన్నారు. ప్రజలు సహకరిస్తేనే అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయని తెలిపారు. చెత్తనుంచి సంపద తయారీ కేంద్రం గజపతినగరంలో ప్రథమంగా ఏర్పాటుచేసినట్టు చెప్పారు. ప్రతీ పంచాయతీలో డంపింగ్‌యార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంతో వర్మీ కంపోస్టు ఎరువులకు మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. దీంతో పంచాయతీకి ఆర్థిక వనరులు సమకూరుతాయన్నారు. ఇందులో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగునకు కలెక్టర్ ప్రతీ మంగళవారం పనులు చేపట్టాలని ఆదేశించారని తెలిపారు. అనంతరం శిక్షణ తరగతులకు వచ్చిన అధికారులకు హెల్మెట్లు, డ్రెస్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఏపీడీ డీవీ చలం, గజపతినగరం, దత్తిరాజేరు ఎంపీడీవోలు కృష్ణవేణి, పట్నాయక్, సర్పంచ్ నరవ ఆదిలక్ష్మి, ఈవోపీఆర్‌డీ జనార్దనరావు, ఈవో సుగుణాకరరావు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు హెల్మెట్లు అందజేస్తున్న డీపీవో సత్యనారాయణ

లచ్చన్నను ఆదర్శంగా తీసుకోండి

● శ్రీకాకుళం జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతు శిరీష

విజయనగరం టౌన్: ప్రజా సమస్యల కోసం నిరంతరం శ్రమించిన సర్దార్ గౌతు లచ్చన్న లాంటి వారిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని శ్రీకాకుళం జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతు శిరీష అన్నారు. ఉత్తరాంధ్ర స్థాయి శిక్షణలో భాగంగా విశాఖ, విజయనగరం జిల్లాల పరిధిలోని నాలుగు నియోజకవర్గాల కార్యకర్తలనుద్దేశించి ఆమె మాట్లాడారు. గౌతు లచ్చన్న ప్రజా సమస్యలపై ప్రభుత్వాలతో రాజీలేని పోరాటాలు చేశారన్నారు. టీడీపీ కార్యకర్తలు మిగతా పార్టీ కార్యకర్తల కంటే గొప్పవారన్నారు. ఎన్టీఆర్ లాంటి మహానుభావులు సుశిక్షితులైన కార్యకర్తలను తయారు చేశారన్నారు. గతంలో క్రమం తప్పకుండా శిక్షణ కార్యక్రమాలు జరిగేవని, మధ్యలో విరామం వచ్చినా, ఏడాది నుంచి తిరిగి నిర్వహిస్తున్నారన్నారు. దీంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ ఉత్తరాంధ్ర శిక్షణ కార్యక్రమాల ఇన్‌చార్జి కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న గౌతు శిరీష, చిత్రంలో కలిశెట్టి

వర్షం... రైతన్న హర్షం



పార్వతీపురంలో కురుస్తున్న వర్షం

ఊపందుకోనున్న ఉభాలు

పార్వతీపురం : పార్వతీపురం డివిజన్ పరిధిలోని కొమరాడ, గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కురుపాం, పార్వతీపురం, సీతానగరం తదితర మండలాల్లో బుధవారం వర్షం ఒక మోస్తరుగా కురిసింది. కొన్ని రోజులుగా అడపాదడపా వర్షాలు కురవడంతో మడుల్లో నీరు చేరకపోవడంతో ఉభాలు ప్రారంభం కాలేదు. బుధవారం కురిసిన వర్షంతో ఉభాలు ఊపందుకునే అవకాశం ఏర్పడింది. వ్యవసాయ శాఖ ముందుగా విత్తనాలను, ఎరువులను సరఫరా చేసినప్పటికీ రైతులకు వర్షాలు లేక ఇబ్బందులు తప్ప లేదు. కొన్ని రోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు ప్రస్తుతం కురిసిన వర్షంతో ఊరట లభించింది. ఇదిలాఉండగా పార్వతీపురంతో పాటు వివిధ గ్రామీణ ప్రాంతాల్లో వర్షాలకు రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. పార్వతీపురంలోని లోతట్టు ప్రాంతాల్లో వర్షాలు పడినప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మళ్లీ మొదలయ్యాయి. ఏదిఏమైనా ప్రస్తుతం కురిసిన వర్షాలు రైతులకు కాస్త ఉపయోగపడే అవకాశం ఏర్పడింది.

'నగరం'లో..

విజయనగరం టౌన్: విజయనగరంలో బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు లేకుండా గంట పాటు కురిసిన వర్షంతో పట్టణంలోని రోడ్లన్నీ బురదమయమయ్యాయి. ఇక కాలువల్లో నీరు రోడ్లపైకి వచ్చి ఇబ్బందులు కలుగచేశాయి. వర్షం ప్రారంభం కావడంతో తోపుడు బళ్ల వ్యాపారులు, ఫుట్‌పాత్ వ్యాపారులు షాపులు మూసివేశారు. వర్షానికి గంట పాటు ఎవరూ రోడ్లపైకి రాలేదు. ఇక మున్సిపల్ కార్యాలయం, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు, లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. వర్షంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. భారీ వర్షం కురిసినా చాలాసేపటి వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. వర్షం కాస్త తగ్గడంతో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వాతావరణం పూర్తిగా చల్లబడింది. ఉదయం నుంచి ఎండ, ఉక్కబోతతో ఇబ్బందులు పడ్డ ప్రజానీకం.. రాత్రి కురిసిన వర్షంతో సేద తీరారు.



విజయనగరంలో పడుతున్న వాన



జిల్లాలో తాగునీరు గరళంగా మారుతోంది. స్వచ్ఛమైన నీటిని అందించాల్సిన యంత్రాంగం నామమాత్రపు చర్యలతో చేతులు దులుపుకుంటుంది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కలుషిత నీరు తాగడం వల్లే ఎక్కువ మంది ప్రజలు రోగాల బారిన పడుతున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. జిల్లాలో చాలాచోట్ల తాగునీరు సరఫరా చేసే పైపులైన్లు మురుగునీటిలోనే ఉన్నాయి. ఇవి మరమ్మతులకు గురైనా గుర్తించే పరిస్థితి ఉండదు. దీంతో నీరు సరఫరా చేసేటప్పుడు కలుషితమవుతోంది. ఈ నీటిని తాగిన ప్రజలు అనారోగ్యపాలవుతున్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో కోకొల్లలు. ఏజెన్సీ ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. గెడ్డలు, వాగులే వీరికి తాగునీటి సరఫరా కేంద్రాలు. ఈ కలుషిత నీటిని తాగి ఎంతో మంది గిరిజనులు రోగాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో తాగునీటి సరఫరాలో జరుగుతున్న నిర్లక్ష్యంపై 'ఆంధ్రజ్యోతి' కథనం.

గొంతులోకి గరళం!



చెరువుల్లో కలుషితమైన నీటిని తీసుకెళ్తున్న బాలిక....

- స్వచ్ఛమైన నీటికి దూరంగా జన జీవనం
- కలుషితంగానే నీటి సరఫరా...
- అరకొరగా క్లోరినేషన్
- శుద్ధి జరగని చెరువుల నీరు
- వ్యాధుల బారిన ప్రజలు

(శృంగవరపుకోట)

ఆరోగ్యకరమైన తాగునీరు జిల్లాలో ఎంత మంది తాగుతున్నారని ఒక్కసారి ప్రశ్నించుకుంటే సమాధానం ఉండడం లేదు. అటు ఏజెన్సీలో కాని, మైదాన ప్రాంతాల్లో కాని పరిశుభ్ర తాగునీరు ప్రశ్నార్థకమవుతోంది. పాలకుల నిర్లక్ష్యం.. నిర్లిప్తతే ఈ పరిస్థితికి ఓ కారణంగా చెప్పవచ్చు. ఆదివాసీలు నిత్యం గెడ్డలు, వాగుల నుంచి నీరు సేకరించి వినియోగిస్తుంటారు. ఇటు మైదాన ప్రాంత ప్రజలు కూడా కలుషిత నీటినే తాగుతున్నారు. గ్రామాల్లో రక్షిత నీటి పథకాలు ఉన్నా ప్రతిరోజూ క్లోరినేషన్ చేయడం లేదు. మున్సిపాలిటీల్లో తాగునీటి పైప్‌లైన్లు ఏ పరిస్థితిలో ఉన్నాయో గుర్తించే నాథుడు లేడు. మురుగు కాలువలో లీకేజీలు ఉన్నా చర్యలు తీసుకునే పరిస్థితి లేదు. నదుల్లోని ఇన్‌ఫిల్టర్ బావుల నుంచి సేకరించే తాగునీటిని ఆయా పురపాలక సంఘాలు యధాతథంగా సరఫరా చేసేస్తున్నాయి. ఇలా.. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది పరిశుభ్రమైన తాగునీటికి నోచుకోవడం లేదు. పర్యవసానంగా వ్యాధులకు, దీర్ఘకాలిక రోగాలకు దగ్గరవుతున్నారు. నీటి ప్రాధాన్యాన్ని పాలకులు గుర్తించే వరకూ ఈ పరిస్థితి మారే అవకాశం కనిపించడం లేదు.



గిరిజనులకు ఇప్పటికీ ఈ కొండ చలమల నీరే ఆధారం

నీరే జీవనాధారం..

మనిషి జీవన ప్రమాణంలో కాని, ఆరోగ్యకరమైన జీవనానికి కాని రక్షిత నీరు కీలకం. అందించే బాధ్యత పాలకులదే అయినా పూర్తిస్థాయిలో అందించే పరిస్థితి కానరావడం లేదు. రోజుకు ఓ మనిషికి ఏడు లీటర్ల రక్షిత నీరు అవసరం. ఎంత మంది అలా తాగుతున్నారని ప్రశ్నించుకుంటే సమాధానం ఉండదు. గ్రామాలు, పట్టణాల్లో అనేక మంది నేటికీ రక్షతనీరు అందడం లేదు. జిల్లాలో చాలా గ్రామాల ప్రజలు శుద్ధి జరగని చెరువు నీరు, కొండ వాగుల నుంచి వస్తున్న నీటినే వినియోగిస్తున్నారు. వర్షా కాలంలో పడిన చినుకులకు కొండ ప్రాంతాల నుంచి గెడ్డల ద్వారా చెరువులకు నీరు చేరుతుంది. ఈ నీటినే తాగునీటి కోనేరులు (చెరువులు)లకు మళ్లించుకుని వాడుతున్నారు. ఈ నీటిని తేటగా మార్చడానికి అధికారులు కొన్ని రసాయన చర్యలు జరుపుతారు. అనంతరం బ్యాక్టీరియా పోవడానికి క్లోరినేషన్ చేసి తాగునీటిగా మారుస్తారు. చాలా గ్రామాల్లో రక్షిత నీటి పథకాలు ఉన్నా తాగునీటికి కోనేరులపైనే ఆధార పడుతున్నారు. అనేక చోట్ల నదీ పరివాహక ప్రాంతాల్లో ఇన్‌ఫిల్టర్ బావులు తవ్వారు. అక్కడ నుంచి సరఫరా జరుగుతున్న నీటిని సక్రమంగా క్లోరినేషన్ జరపకుండానే తాగునీటిగా అందిస్తున్నారు. దీంతో జనాలు రోగాల బారిన పడుతున్నారు.

నామమాత్రంగా క్లోరినేషన్...

గెడ్డల నుంచి తాగునీటి చెరువులకు చేరిన నీటిని శుద్ధి చేసిన అనంతరం ప్రజలకు పంపిణీ చేయాలి. చెరువులకు చేరిన వాటర్ నాణ్యత రంగును బట్టి ఎంత పరిమాణంలో రసాయనాన్ని కలపాలనే ఆంశాన్ని నిర్ధారించాల్సి ఉంది. స్పటిక మాదిరిగా ఉండే ఈ రసాయనం కలపడం వల్ల మురికితో వివిధ రంగులో ఉన్న నీరు తేటగా మారుతుంది. ఈ నీటిని క్లోరినేషన్ చేయడం వల్ల బ్యాక్టీరియా చనిపోతుంది. తద్వారా స్వచ్ఛమైన తాగు నీరు ప్రజలకు సరఫరా చేసే అవకాశం లభిస్తుంది. ఈ ప్రక్రియ జిల్లాలో నామమాత్రంగా జరుగుతుంది.

లీకులతో కలుషితం

పట్టణాలు, మేజర్ పంచాయతీల పరిధిలోని తాగునాటి పైపులైన్లు పురాతన కాలంలో వేసినవే. ఇవన్నీ పాడవడంతో ఎక్కడకక్కడ లీకులు అవుతున్నాయి. లీకులు అయినచోట తాగునీరు బయటకు వస్తూ.. తిరిగి లోనకు వెళ్తుండడంతో పైపులైన్‌లోకి మురుగు చేరుతుంది. శృంగవరపుకోట మేజర్ పంచాయతీకు మామిడిపల్లి గోస్తనీ నది నుంచి తాగునీరు సరఫరా జరుగుతుంది. ఈ పైపులైన్లు దశాబ్దాల కిందట వేయడంతో చాలాచోట్ల మరమ్మతులకు గురయ్యాయి. దేవిబొమ్మ కూడలి నుంచి విజయనగరం వెళ్లే రహదారిలో నిత్యమూ లీకులు అవుతూనే ఉన్నాయి. దీంతో రోడ్డు కూడా పాడైంది. రూ.100కోట్లు ప్రాజెక్టు నీటి సరఫరా జరిగితే ఈ పైపు లైన్‌ను తొలగిస్తామని నాలుగేళ్లగా సంబంధిత అధికారులు చెబుతున్నారే తప్ప పనులు జరగడం లేదు.



శృంగవరపుకోట పంచాయతీ పరిధిలో పైపు లైను లీకులు



మందకొడిగా పనులు సాగుతున్న ఎస్.కోట తాగునీటి పథకం

పూర్తికాని తాగునీటి పథకాలు

జిల్లాలో సాలూరు నియోజకవర్గ పరిధిలో పాచిపెంట మండలంలో తాగునీటి సరఫరా కోసం రెండు విడతలుగా రూ.33కోట్లు విడుదల చేశారు. ఈ పనులు నత్తనడకన సాగుతుండడంతో ప్రభుత్వ లక్ష్యం నేరవేరలేదు. పార్వతీపురం నియోజకవర్గ పరిధిలోని రూ.32.50 కోట్లతో జరుగుతున్న తాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి ఇలాంటిదే. ఇక శృంగవరపుకోట నియోజకవర్గంలో 302 ఆవాశాలకు తాగు నీరు అందించేందుకు గత ప్రభుత్వం సమయంలో నిధులు కేటాయించారు. మొదటి విడతగా శృంగవరపుకోట, ఈ మండల పరిధిలో గ్రామాలకు తాగు నీరు అందించేందుకు రూ.30కోట్లతో 2014లో పనులు ప్రారంభించారు. 2016 ఫిబ్రవరి నాటికి పనులు పూర్తిచేయాల్సి వుంది. ఆ తర్వాత 31డిసెంబర్ 2016నాటికి పూర్తి చేస్తామని ప్రగతి నివేదిక ఇచ్చారు. కానీ ఇప్పటికీ అనుకున్న ప్రకారం గ్రామాలకు తాగునీరు అందించలేకపోయారు. ఏడాదిగా శృంగవరపుకోటలో పైపు లైన్ నిర్మాణం జరుగుతుంది. దీనిబట్టి పనులు ఏరకంగా జరుగుతున్నాయో ఆర్థం చేసుకోవచ్చు. రెండో విడతగా రూ.45కోట్ల విడుదలయ్యాయి. ఈ నిధులతో 78 ఆవాసాలకు తాగునీరు అందించాల్సి వుంది. ఈ పని ఎప్పటికి పూర్తి చేస్తారో ఆధికారులకే ఎరుక.

అక్కరకురాని 'సుజల'

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం అక్కరకు రావడం లేదు. ప్రజా ప్రతినిధులు శ్రద్ధ చూపకపోవడం, అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ పథకం నామమాత్రంగా మారింది. ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా 20లీటర్ల తాగునీటిని కేవలం రెండు రూపాయలకు సరఫరా చేయాలి. ఆదే ప్రైవేట్ ప్లాంట్లయితే రూ.20 వసూలు చేస్తున్నాయి. జిల్లాలో మూడేళ్ల కిందట నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇవన్నీ మూడునాళ్ల ముచ్చటగానే మారాయి. కనీసం వారం రోజులు కూడ పని చేయలేదు. ఇప్పటికైన ఎన్టీఆర్ సుజల పథకం ద్వారా వ్యాటర్ ప్లాంట్లు ఏర్పాటుకు జిల్లాలో కృషి జరగాల్సి ఉంది.

వాటర్ ప్లాంట్లూ అంతే..

వాటర్ ప్లాంట్ల ద్వారా సరఫరా జరుగుతున్న తాగునీరు గుడ్డిలో మెల్లలా ఉంది. కచ్చితంగా ఐఎస్ఐ ప్రమాణాలను పాటిస్తూ నిబంధనల ప్రకారం పనిచేసే వాటర్ ప్లాంట్లను వేళ్లపై లెక్కించవచ్చు. అధిక ప్లాంట్లు నామమాత్రపు ప్రమాణాలతోనే పని చేస్తున్నాయి. జిల్లాలో వందల సంఖ్యలో ఉన్నాయి. 20లీటర్ల వాటర్ బాటిల్ నిబంధనల ప్రకారం నిర్ణీత కాలం తర్వాత వినియోగించకూడదు. అయితే ఇదెక్కడా అమలు జరుగుతున్నట్టు లేదు. వాటర్ ప్లాకెట్లు, బడ్డీకొట్టులో వినియోగించే లూజువాటర్ బాటిళ్లు బ్యాక్టీరియాలకు నిలయంగా ఉన్నాయని అనేక సర్వేలు చెబుతున్నాయి. అయినా ప్రత్యామ్నాయం లేక ప్రజలు వాటినే తాగుతున్నారు. వీటిపై సంబందిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలు సాగిపోతోంది.

రోగాల బారిన ప్రజలు

స్వచ్ఛమైన తాగునీరు దొరకకపోవడంతో వివిధ చోట్ల ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. కలుషిత నీరు తాగడం వల్ల అనేక మందికి గొంతు సమస్యలు ఎదుర్కొంటున్నారు. డయేరియా వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. పైపు లీకేజీల నుంచి వచ్చిన కలుషిత నీరు తాగడం, క్లోరినేషన్ లేకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతున్న నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారు. ఇలాంటి నీటిని తప్పని సరిగా కాచి చల్లార్చి తాగాలి.

కలుషిత నీటితోనే వ్యాధులు



తాగునీరు కలుషితం కావడం ద్వారా వివిధ రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ముఖ్యంగా డయేరియా విజృంభిస్తుంది. అధికంగా చిన్నపిల్లలు వ్యాధుల బారిన పడతారు. ప్రధానంగా వర్షాకాలంలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంటుంది. నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగడం మంచిది. సగం రోగాలు కలుషిత తాగునీటితోనే వస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ధృవీకరించింది. తాగునీరు కలుషితకాకుండా చూసుకోవాల్సిన అవసరం ప్రజలపై ఉంది.

- ఎస్‌వీ సత్యశేఖర్, వైద్య నిపుణులు, శృంగవరపుకోట



ఆన్‌లైన్ జూదం.. అక్రమాల మార్గం



- పెడదారి పడుతున్న యువత
- ఆందోళనలో తల్లిదండ్రులు

(గరుగుబిల్లి)

ఉన్నత చదువులు చదువుకోకపోయినా, ఏదైనా విలువైన విద్య ను నేర్చుకుని కష్టపడి పనిచేసి సంపాదించే మార్గాలను అన్వేషిం చాల్సిన యువత... ఈజీమనీ కోసం వెంపర్లాడుతున్నారు. గంట, రెండు గంటలు ఇంటర్నెట్ ముందు కూర్చుంటే చాలు కష్టపడకుం డా డబ్బులు సంపాదించే మార్గాల కోసం అన్వేషిస్తున్నారు. ఈ విధంగా ఈజీమనీ అన్వేషణలోనే ఆన్‌లైన్ జూదాలు అలవాటుగా మారుతున్నాయి. ఆన్‌లైన్ జూదాలు సాధారణ యానిమేటెడ్ గేమ్స్ తరహాలోనే ఇంటర్నెట్‌లో నిర్వాహకులు అందుబాటులో ఉంచుతు న్నారు. ఏదో తమాషాకి, సరదాకి ఈ గేమ్స్ ఆడుకునే వారికి కాస్త ఆటవిడుపుగా ఉంటుంది. కానీ డబ్బు రుచి తగిలాక ఈ ఆటవిడుపు కాస్త అలవాటుగా మారిపోతుంది. ఇళ్లలో ఎక్కువ సేపు కంప్యూటర్ గేమ్స్ ఆడుకునే వారు కొందరైతే, ఇంటర్నెట్ సెంటర్ల వద్ద గంటల సమయం కూర్చుని రమ్మీ, బెట్టింగ్ తదితర కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఈ వెబ్‌సైట్‌ల నిర్వహణ న్యాయబద్ధమేనని ఆయా వెబ్‌సైట్‌ల్లో ఉంటుంది. అయినా అతి ఎప్పుడూ అనర్థదాయకమే అన్నట్టు ఎక్కువగా డబ్బుల చుట్టూ తిరిగే జూదాలను ఆదాయ వనరుగా ఎంచుకుంటే భవిష్యత్తులో ఎదురు దెబ్బలు తప్పవు.

ఆన్‌లైన్‌లో రమ్మీ వెబ్‌సైట్స్

ఆన్‌లైన్ జూదాల్లో అధికంగా రమ్మీ (పేకాట) ఆడేందుకు వెబ్‌సైట్స్ అధికంగా కనిపిస్తుంటాయి. ఈ ఆటలు ఆటవిడుపుగా ఆడుకునే వారికి ఉల్లాసాన్ని అందిస్తుంటాయి. వీటిలో డబ్బులు పెట్టకుండా ఆడుకునే ఆటలు ఉంటాయి. కానీ టోర్నమెంట్స్, ప్రత్యేక ఆఫర్స్ తదితర బహుమతులతో నిర్వాహకులు డబ్బులతో ఆడించేలా ప్రేక్షకులను ఆకర్షిస్తారు. ధనాకర్షణ వ్యాపార ప్రధాన సూత్రంగా ఉండే ఈ రంగాల్లో నిర్వాహకులు వేసే పాచికలకు ఎలాంటివారైనా పడాల్సిందే.



సోషల్ నెట్‌వర్క్ వేదికగా...

ప్రత్యక్షంగా సోషల్ నెట్‌వర్క్ సైట్స్ వేదికగా ఉన్నా లేకపోయినా, పరోక్షంగా మాత్రం వీరి భూమిక స్పష్టంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ప్రతీ ఒక్కరూ సోషల్ నెట్‌వర్క్‌లకు అందుబాటులో ఉండడంతో ఈ రమ్మీ, బెట్టింగ్ తదితర వెబ్‌సైట్స్ ప్రచారం జోరుగా సాగుతుంది. సోషల్ నెట్‌వర్క్ సైట్‌ల ద్వారా ఇంటర్నెట్ వాడే ప్రతీ ఒక్కరికీ చేరువయ్యే అవకాశం ఉండడంతో పలు సామాజిక వెబ్‌సైట్‌ల్లో ప్రకటనలు అధికంగా గుప్పిస్తుంటారు. అంతేకాక ఒకరి నుంచి మరొకరికి మౌత్ పబ్లిసిటీ కన్నా వేగంగా సోషల్ నెట్‌వర్క్ ద్వారా పబ్లిసిటీ అధికస్థాయిలో చేరుతుంది.

దొంగలున్నారు జాగ్రత్త...

వెబ్‌సైట్స్‌లో బ్యాంక్ అకౌంట్ వివరాలు, యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ తదితర వివరాలను ఎల్లపుడూ భద్రంగా ఉంచుకోవాలి. ఎవరికీ చెప్పకూడదు. ఎవరికైనా ఇవి తెలిస్తే పాస్‌వర్డ్‌లను వెంటనే మార్చుకుంటే మంచిది. కొందరు స్నేహితులు కొంత సమయం మీ యూజర్ ఐడీతో గేమ్స్ ఆడుకుంటా అంటూ తీసుకుని దుర్వినియోగం చేసే అవకాశం ఉంటుంది. రమ్మీ, బెట్టింగ్ తదితర వెబ్‌సైట్స్‌లో అకౌంట్ వివరాలు ఉండడంతో తమ తమ అకౌంట్‌లకు డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎవరైనా అపరిచితులైనా, ఎంత సన్నిహితులైనా తమ అకౌంట్ వివరాలు, ఐడీ, పాస్‌వర్డ్స్ సమాచారాన్ని బహిర్గతం చేయకుండా ఉంటే మంచిది.

సులువుగా 'పాస్'

- రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పనిలేదు
- మీసేవ కేంద్రాల్లోనే ప్రింటింగ్
- కొత్తగా జీవో విడుదల చేసిన ప్రభుత్వం

(కొత్తవలస)

భూములు ఉన్న రైతులు తమ భూములకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్ కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ ఇక తిరగాల్సిన పనిలేదు. ఇందుకు చెక్ పెడుతూ ప్రభుత్వం కొత్తసేవా కార్యక్రమాన్ని నాంది పలికింది. ఇందుకోసం జీవోఎంఎస్ నెంబరు 209 ను ప్రభుత్వం విడుదల చేసింది. దీని ప్రకారం రైతులు తమ భూములకు సంబంధించి సులభంగా మీసేవ కేంద్రాల్లోనే భూమిహక్కు పత్రాలు పొందవచ్చును. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను తహసీల్దార్ కార్యాలయాలకు రెవెన్యూశాఖ కమిషనర్ నుంచి వచ్చాయి. రైతులకు భూమి హక్కు పత్రాలను ఏ ప్రాతిపధికన ప్రచురించి ఇవ్వాలనే విషయాలపై మీసేవ కేంద్రాలకు గైడ్ లైన్స్ ప్రభుత్వం జారీ చేసింది. రైతులు తమ భూములను రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో ముటేషన్ చేయించుకున్న వెంటనే తమ భూములకు సంబంధించి టైటిల్ డీడ్ పట్టాదారు పాస్‌పుస్తకం కోసం కాళ్లు అరిగేలా తిరిగేవారు. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత అప్రూవల్ అయితే పాస్‌పుస్తకం ప్రింటింగ్ కోసం వెళ్లేది. నెలలు తరబడి పాస్‌పుస్తకాలు వచ్చేవికావు. ఒకవేళ పాస్‌పుస్తకాలు వచ్చినా రెవెన్యూ సిబ్బంది వాటిని తిరిగి రైతులకు ఇవ్వడానికి తమ చేతివాటం చూపిస్తూ ఉండేవారు. ఇటువంటి విధానాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం కొత్తసేవ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొచ్చింది. మీసేవ కేంద్రంలోనే ప్రింటింగ్ ఆఫ్ టైటిల్‌డీడ్, పట్టాదారు పాస్‌బుక్ అనే సేవను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పాస్‌పుస్తకాన్ని 13భద్రతా నిబంధనలతో తయారు చేస్తుంది.

ఇలా పొందాలి...

ప్రభుత్వం కొత్తగా అమలులోకి తీసుకొచ్చిన ఈ సర్వీసు ద్వారా టైటిల్‌డీడ్, పట్టాదారు పాస్‌పుస్తకం పొందాలంటే దరఖాస్తు చేసుకున్న రైతు ఇప్పటికే రెవెన్యూ రికార్డుల్లో ఖాతాదారుడై ఉండాలి. ఈ పుస్తకం పొందాలను ఖాతాదారుని పేరు వెబ్‌ల్యాండ్ అడంగళ్‌కు చెందిన 12కాలమ్‌లో రైతుపేరు తప్పని సరిగా ఉండాలి. రైతు తమ భూములను ఆధార్‌కార్డు తోపాటు, మొబైల్ నెంబరు, తన భూమి ఖాతాకు అనుసంధానం చేయించుకోవాల్సి ఉంటుంది. మీసేవలో రూ.35 సర్వీసు రుసుం జమచేయాల్సి ఉంటుంది. దరఖాస్తులో పేరు, ఆధార్‌పేరు, మొబైల్ నెంబరు, వెబ్‌ల్యాండ్ ఖాతా నెంబరు, జిల్లా, మండలం, గ్రామం, సర్వేనెంబరు, భూమి విస్తీర్ణం వంటి వివరాలను పొందుపర్చాలి.



అలాగే దరఖాస్తుదా రుడు తన దరఖాస్తుతోపాటు తాను ఇచ్చే సమాచారం అవాస్తవమైతే అధికారులు తనపై పీనల్ చర్యలు తీసుకునేందుకు బాద్యత వహిస్తానంటూ డిక్లరేషన్ ఇవ్వాలి. అన్ని వివరాలు పూర్తి చేసిన తర్వాత మీసేవ నిర్వాహకులు టైటిల్ డీడ్, పట్టాదారు పాస్‌పుస్తకాన్ని ప్రింట్ చేసి అందిస్తారు.

సరికాదు.. మిత్రమా!

- గాడి తప్పుతున్న కొందరు పోలీసు మిత్రులు
- సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్న వైనం
- ఎస్.కోటలో ఆరుగురిపై కేసులు
- నియంత్రించకుంటే శాఖకే అప్రతిష్ట


గంజాయి బస్తాలు దించుతున్న పోలీసు మిత్రులు

(శృంగవరపుకోట)

శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహాయంగా ఉంటారన్న సదుద్దేశంతో ఆశాఖ ఉన్నతాధికారులు పోలీసు మిత్రలను ఏర్పాటు చేశారు. ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలన్న దృక్పథం ఉన్న వారిని ఆ శాఖ అధికారులు నియమించారు. అయితే కొందరు పోలీసు మిత్రలు మాత్రం వివాదాలకు కేంద్ర బిందువులుగా మారుతున్నారు. ఇలాంటి వారిని పక్కన పెట్టాల్సిన పోలీస్ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. కేవలం ఎస్.కోట పోలీస్‌స్టేషన్ పరిధిలోనే ఆరుగురు పోలీసు మిత్రలపై కేసులు నమోదయ్యాయి. వీరి ఆగడాలు రోజురోజుకూ శృతిమించుతున్నాయి. సెటిల్‌మెంట్లు చేసేస్థాయికి ఎదిగిపోయారు. పోలీస్‌మిత్రలుగా ఉన్నామన్న ధైర్యంతో ఏంచేసినా చెల్లుతుందన్న భావన వీరిలో ఉంది. రాత్రి సమయంలోనూ రాకపోకలు సాగించే వాహనాలను అడ్డగించడం వీరికి పరిపాటిగా మారింది. ఎవరైన అడిగితే పోలీస్ అధికారులు చెబితేనే చేస్తున్నామని సమాధానం ఇస్తున్నారు. వీరి వ్యవహార శైలిపై స్థానికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

కేసులు ఎత్తివేయండి

కాగా, ప్రజలకు సేవ చేసేందుకు పోలీసు మిత్రలుగా సేవ చేస్తామంటే పంపించామని, అనవసరంగా కేసుల్లో చిక్కుకుంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు చేస్తున్న పనులకు అందరినీ ఒకే గాడిలో పెట్టడం తగదని వారు పేర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించాల్సి వుంది. లేకుంటే మంచి ఆశయంతో ఏర్పాటు చేసిన పోలీసు మిత్ర వ్యవస్థ వల్ల పోలీసు శాఖకే చెడ్డపేరు వచ్చే అవకాశం ఉంది.

పోలీస్ మిత్రలు పనేంటంటే...

శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల నుంచి కొందరు యువకులను పోలీస్ మిత్రలుగా అధికారులు నియమించుకున్నారు. ప్రజలకు మంచి చేయాలన్న భావం కలిగివున్న యువకులను చేర్చుకుంటారు. గ్రామాల్లో జరగనున్న సంఘటనలను ముందుగానే వీరి ద్వారా పోలీస్‌లు తెలుసుకుంటారు. ట్రాఫిక్‌కు ఇక్కట్లు కలుగకుండా వీరి సేవలను పోలీసులు వినియోగిస్తుంటారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 200మంది వరకు పోలీసు మిత్రలు ఉండగా, ఎస్.కోటలో 25 మంది వరకు ఉన్నారు. పోలీస్‌లకు సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత వీరిపై ఉంది.

కేసుల్లో ఇరుక్కున్న మిత్రలు

ఎస్.కోట పోలీస్‌స్టేషన్‌లో ఆరుగురు పోలీస్ మిత్రలు కులదూషణ కేసులో ఇరుక్కున్నారు. పోలీస్‌లు వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారని ఇటీవల దళితులు ఆందోళనకు దిగారు. అధికారుల వైఫల్యమే ఈ వివాదానికి కారణమని స్థానికులు విమర్శిస్తున్నారు. పోలీసులకు అనుచరులుగా వున్న వీరిని ఏమైనా అంటే స్టేషన్ చుట్టూ తిరగాల్సి వస్తుందన్న భయంతో స్థానికులు మిన్నకుంటున్నారు. వీరి ఆగడాలపై పలువురు ఫిర్యాదులు చేసినప్పటికీ వాటిని బయటకు రాకుండా పోలీసులు తొక్కిపెట్టారన్న విమర్శలు ఉన్నాయి.

- ఏడాది క్రితం ఓవాహనంపై వెళుతున్న జంటను కొందరు పోలీసుమిత్రలు భయభ్రాంతులకు గురిచేశారు. వారి నుంచి రూ.10వేల వరకూ వసూలు చేసినట్టు అప్పట్లో ప్రచారం జరిగింది.
- ఈనెల 6న ఎస్.కోట ఎస్సీ కాలనీకు చెందిన యాగాటి యశ్వంత్ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి నడిచి వెళుతుండగా శేఖర్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వస్తూ ఢీకొన్నాడు. దీంతో వీరిరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆ తర్వాత ఇరువురూ వెళ్లిపోయారు. అదేరోజు సాయంత్రం సమయంలో యశ్వంత్ పోలీస్ స్టేషన్ వద్ద కనిపించడంతో శేఖర్ పోలీస్ మిత్రలుగావున్న తన స్నేహితులతో కలిసి ఆయనపై గొడవకు దిగారు. యశ్వంత్ దళిత యువకుడు కావడంతో దళితులంతా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి అధికారులను నిలదీశారు. చివరకు కులదూషణ కేసు నమోదుకు దారి తీసింది. ఇటువంటి ఘటనలు మరిన్ని ఉన్నాయి.


ఎస్.కోట పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

కేసులున్న వారిని తొలగించాం

పోలీసులు, ప్రజలకు సహాయంగా ఉంటారన్న ఉద్దేశంతో వీరిని అధికారులు నియమించారు. ప్రజలకు సేవ చేయాలన్న అంకితభావం, ఆసక్తి ఉన్నవారిని ఎస్.కోట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేశాం. సక్రమంగా సేవలు అందించని, కేసులు ఉన్న వారిని తొలగించాం.

- నరేష్, ఎస్ఐ, ఎస్.కోట

ఆధ్యాత్మికం



సమావేశంలో మాట్లాడుతున్న గోసంరక్షణ సంఘ ప్రతినిధులు

రేపు గోమాతకు ప్రత్యేక పూజలు

దాసన్నపేట:గోసంరక్షణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గోమాతలకు పూజలు చేస్తామని సంఘ జిల్లా ప్రతినిధులు బింగి సూర్యారావు, మద్దిల సోంబాబులు తెలిపారు. బుధవారం వారు విజయనగరంలో విలేఖరులతో మాట్లాడుతూ గత నెల రోజులుగా సంఘం ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారుల సహకారంతో అక్రమ పశువధ, రవాణాను అరికట్టగలిగామన్నారు. గోవులను పూజించడం హిందూ సంప్రదాయమని తెలిపారు. గోవుల సంరక్షణ అందరి బాధ్యతని చెప్పారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆరోజు ఉదయం తొమ్మిది గంటలకు గోమాతకు పూజలు చేసి ఊరేగిస్తామన్నారు. పైడితల్లమ్మ, కన్యకాపరమేశ్వరి కోవేల, జగన్నాథస్వామి ఆలయం, ఎన్‌సీఎస్ థియేటర్ ఎదురుగా ఉన్న శివాలయం వద్ద గోవులను పూజిస్తామని చెప్పారు. కార్యక్రమానికి భక్తులు తరలిరావాలని కోరారు. సమావేశంలో సంఘ కార్యదర్శి తెరుపల్లి శ్రీనివాసరావు, కోశాధికారి బంగారురాజు, ఉపాధ్యక్షురాలు గండికోట శాంతి పాల్గొన్నారు.

మరో నెల రోజులు వాయిదా

- బడిదేవర కొండపై హైకోర్టులో వాదోపవాదాలు

పార్వతీపురం: మండలంలోని కోరీ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెంబరు 1లో చేపడుతున్న గ్రానైట్ తవ్వకాల ప్రాంతం రిజర్వ్ ఫారెస్టులో ఉన్నట్లు కొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర అటవీ, గనులు, సర్వే ల్యాండ్స్ అధికారులు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి నివేదికను హైకోర్టుకు అందించారు. దీనిపై వాదోపవాదాలు హైకోర్టులో కొనసాగుతున్నాయి. బుధవారం బడిదేవర కొండ వద్ద చేపడుతున్న గ్రానైట్ తవ్వకాల ప్రాంతం ఏ పరిధిలోకి వస్తుందో అన్న విషయంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఇప్పటికే కోర్టుకు అధికారులు నివేదికను అందించారు. తమకు కొంత సమయం కావాలని ఎంఎస్ గ్రానైట్ యాజమాన్య న్యాయవాది హైకోర్టుకు కోరడంతో గడువును కోర్టు మంజూరు చేసినట్లు సమాచారం. కోర్టు తీర్పుపై ఈప్రాంత ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరో నెల రోజుల్లో గ్రానైట్ తవ్వకాలు ప్రారంభించిన ప్రాంతంపై హైకోర్టు తన తీర్పును వెలువరించనున్నట్లు సమాచారం.

ఇంటర్‌లో ప్రవేశాలకు నెలాఖరు వరకు గడువు

కలెక్టరేట్:ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థులు చేరేందుకు ఈనెలాఖరు వరకూ ఆవకాశం ఉందని ఆర్ఐవో విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలల యాజమాన్యాల ప్రిన్సిపాళ్లు దరఖాస్తులు పరిశీలన చేసి గడువులోగా ఆడ్మిషన్లు పూర్తి చేయాలన్నారు. ఇదిలావుంటే వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష రాసేందుకు (విద్యార్థులకు హాజరు మినహాయింపు) బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ అవకాశం కల్పించదని ఆమె తెలిపారు. ది సెక్రటరీ, బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ఏపీ, విజయవాడ పేరుమీద ఫీజు చెల్లించేందుకు డీడీ తీయాలన్నారు. ఈ నెల 31 తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆప్లికేషన్ ఫారం బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ వెబ్‌సైట్‌లో ఉంచారన్నారు.

మత్స్యకారులకు పథకాలు మంజూరు చేయండి

- కలెక్టరేట్ ఎదుట నారాయణపేట గ్రామస్థుల ధర్నా


మాట్లాడుతున్న నారాయణపేట గ్రామస్థులు

కలెక్టరేట్:మత్స్య శాఖ ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న అభివృద్ధి పథకాలు అర్హులకు ఇవ్వడం లేదని బొబ్బిలి మండలం గోపాలరావుపేట పంచాయతీ నారాయణపేట గ్రామానికి చెందిన ఎస్టీ మత్స్యకారులు ఆరోపించారు. బుధవారం వీరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. గ్రామంలోని శ్రీరామ మత్స్యకార సంఘం ఉందని తాము రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నామని, తమకు కాకుండా గ్రామానికి చెందిన వేరే వ్యక్తులకు ఇవ్వడానికి ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. లగేజీ ఆటోలు తమకు మంజూరు చేయకుండా వివక్ష చూపుతున్నారన్నారు. దీనిపై మత్స్యశాఖ డీడీకి ఫిర్యాదు చేశామన్నారు. ధర్నాలో శ్రీరామ మత్స్య కార సంఘ సభ్యుడు కొండపల్లి జగన్నాథం, గ్రామ పెద్ద కొండపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తాత్సారం

- ఫ్యాప్టో సంఘ ప్రతినిధులు
- నేడు మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

దాసన్నపేట:మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోందని ఫ్యాప్టో సంఘ ప్రతినిధులు ఎ.సదాశివరావు, కె.శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహం సమీపంలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పురపాలక పాఠశాలల్లో అన్ని తరగతులకు తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని, పాఠశాలలు ప్రారంభించి 50రోజులు పైబడిన పాఠ్యపుస్తకాలు అందించలేదన్నారు. మౌలిక వసతులు కల్పించలేదన్నారు. పాఠశాలల పర్యవేక్షణకు అవసరమైన మున్సిపాల్, విద్యా, ఉపవిద్యాశాఖాధికారుల పోస్టులను మంజూరు చేయాలని, జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, పరస్పర బదిలీలు స్పౌజ్ ఆధారిత బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. పట్టణీకరణ వల్ల పెరిగిన జనాభాకు అనుకూలంగా పట్టణశివారులు, కొత్తకాలనీల్లో పాఠశాలలు ప్రారంభించడంతో పాటు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం గుంటూరులోని మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ధర్నాకు ఫ్యాప్టో సంఘ ప్రతినిధులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫ్యాప్టో ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


వృద్ధాశ్రమానికి స్థలం కేటాయించండి

- జాతీయ వయో వృద్ధుల సంఘ నాయకుడు ఈశ్వరరావు

కలెక్టరేట్:జిల్లా కేంద్రంలో వయో వృద్ధుల కోసం వృద్ధాశ్రమం నిర్మాణానికి 1000 గజాల స్థలం కేటాయించాలని జిల్లా వయో వృద్ధుల సంఘ అధ్యక్షుడు కేపీ ఈశ్వర్ కోరారు. బుధవారం జాతీయ వృద్ధుల కోర్కెలు దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ పోర్టికో వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన వృద్ధులకు నెలకు ఇస్తున్న పింఛన్‌ను రూ.2వేలకు పెంచాలన్నారు. సీనియర్ సిటిజన్‌లకు బ్యాంకు వడ్డీ రెండు శాతం పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అదనంగా జనరిక్ మందుల షాపులు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో వృద్ధాశ్రమం లేకపోవడంతో నిరాదరణకు గురైన వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆశ్రమం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. వృద్ధులైన తల్లిదండ్రులను పట్టించుకోని కుమారులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు జి.పైడితల్లి, ఎం.భగవాన్, తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సంఘ నాయకులు

‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?**
ఎ) పుల్లెల గోపిచంద్ బి) వీరేన్ రస్కిన్హా
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. **భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?**
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. **కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?**
ఎ) ఊహురు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. **2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్యా నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?**
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. **కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?**
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. **2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?**
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. **ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?**
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. **పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?**
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. **పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?**
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన

10. **2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?**
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. **మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?**
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. **పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?**
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. **కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?**
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. **'BIMSTEC' కి సంబంధించి సరైనది?**
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. **2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?**
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)

16. **అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?**
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. **2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?**
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. **2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?**
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. **అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?**
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. **2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?**
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. **పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?**
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. **2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?**
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. **‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. **కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?**
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. **2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?**
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. **2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?**
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. **2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?**
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. **కుష్ఠు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌పౌ’ని ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?**
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. **కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?**
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. **‘దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?**
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. **ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?**
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. **SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?**
ఎ) కర్ణాటక బి) అసోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్

33. **SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?**
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. **ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?**
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. **ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?**
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా

36. **ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?**
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. **ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?**
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. **17 దేశాలు పాల్గొన్న ‘హర్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. **ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?**
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. **భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?**
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)

41. **2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?**
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. **యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?**
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. **ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?**
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. **భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?**
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు					
		13) డి	21) బి	29) డి	37) డి
		14) డి	22) ఎ	30) సి	38) డి
1) సి	7) బి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
2) బి	8) డి	16) బి	24) సి	32) సి	40) ఎ
3) ఎ	9) సి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
4) డి	10) డి	18) డి	26) బి	34) బి	42) సి
5) ఎ	11) ఎ	19) డి	27) బి	35) సి	43) డి
6) బి	12) బి	20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18

కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు

అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.

వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.

వేతనం: నెలకు రూ.50,000

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10

పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1

అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి

ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.50

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27

చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?


భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అసోం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్వాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) ఝుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గే
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూర్
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
			20) బి	28) బి	36) బి
			21) ఎ	29) ఎ	37) బి
2) డి	8) సి	14) బి	22) బి	30) సి	38) సి
3) సి	9) సి	15) డి	23) డి	31) డి	39) డి
4) డి	10) డి	16) బి	24) డి	32) ఎ	40) ఎ
5) డి	11) సి	17) ఎ	25) సి	33) డి	
6) సి	12) డి	18) సి	26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో ఎస్ 3 & ఎస్ 5 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటెన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఏహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియోమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్ టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఏఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

కొనసాగుతున్న విచారణ

కొమరాడ: మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలపై విచారణ కొనసాగుతూనే ఉంది. బుధవారం సాయంత్రం విచారణాధికారి, ఏపీడీ పి.కిరణ్ కుమార్ మండల పరిషత్ కార్యాలయంలో దర్యాప్తు నిర్వహించారు. విచారణకు సిబ్బంది సహకరించకపోతే అదే నివేదిక జిల్లా కలెక్టర్‌కు అందిస్తానని హెచ్చరించారు. మరుగుదొడ్ల నిర్మాణం, మంజూరు జాబితా లేకుండా శ్రీనిధి అడ్వాన్సులు ఎలా ఇచ్చారని వెలుగు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం నిర్మాణాలు లేవన్న విషయాన్ని అధికారి ప్రాథమికంగా గుర్తించారు. అయితే పూర్తిస్థాయిలో సిబ్బంది సహకారం అందించకపోవడంతో విచారణలో జాప్యం అవుతున్నట్లు తెలుస్తోంది. విచారణకు ఎంపీడీవో కె.విజయలక్ష్మి, ఏపీవో జనార్దనరావు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులను గౌరవించండి

కురుపాం: సహాయం కోసం వచ్చిన వృద్ధులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని కురుపాం ఎస్ఐ బాలాజీరావు గ్రామ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని కోరారు. బుధవారం వృద్ధమిత్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో జిల్లా ఎస్పీ అందజేసిన వృద్ధమిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వృద్ధులను పిల్లలు సక్రమంగా చూసేటట్టు గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.వైదితల్లి, ఈవోపీఆర్డీ ఎన్.కృష్ణుడు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. అలాగే ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌ను కలిసి బ్యాంకుకు వచ్చిన వృద్ధులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి వారి పనులను చేసే విధంగా చూడాలని ఎస్ఐ కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ బాలాజీరావు

దళితులను అవమానిస్తే అధోగతే

● మంత్రిపై ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ఆగ్రహం

చినమేరంగి (జియ్యమ్మవలస): మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులు, గిరిజనులనుద్దేశించి చాలా అవమానకరంగా మాట్లాడారని, ఇలా అవమానకరంగా మాట్లాడిన మంత్రి పతనమవడం తథ్యమని కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు పాముల పుష్పశ్రీవాణి హెచ్చరించారు. బుధవారం ఆమె స్వగృహంలో విలేఖరులతో మాట్లాడారు. దళితులలో అపార మేధస్సు ఉన్న నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు చేస్తున్నారన్న విషయం మంత్రి గుర్తించుకోవాలన్నారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళితులనే విషయం మరిచిపోతున్నారని మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేదంటే నాలుక కోస్తానని హెచ్చరించారు. క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2015 లెక్కల ప్రకారం రాష్ట్రంలో 4,415 అక్రమ కేసులు దళితులపై బనాయించినట్టు తేలిందన్నారు. దీనికి మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలే నిదర్శనమని మండిపడ్డారు. మంత్రి పదవి కోసం జెండాను మార్చి పదవి రాగానే కొమ్ములొచ్చాయా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

చత్తీస్‌ఘడ్ ఎఫ్‌డీవో చైర్మన్‌కు సన్మానం

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం, కురుపాం కళింగ వైశ్య సంఘం ఆధ్వర్యంలో చత్తీస్‌ఘడ్ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ మద్ది శ్రీనివాసరావుకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వ్యాపార రీత్యా ఈ ప్రాంతం నుంచి జగదల్‌పూర్ వెళ్లిన శ్రీనివాసరావు 20 ఏళ్ల క్రితం బీజేపీ కార్యకర్తగా పనిచేసి అంచెలంచెలుగా ఆ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ స్థాయికి ఎదగడం గొప్ప విషయంగా కొనియాడారు. కళింగ వైశ్యులను రాష్ట్రం బీసీలుగా గుర్తించిందని, కేంద్రం ఓబీసీలుగా గుర్తించడానికి తగిన కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘం నాయకులు బి.శేషాచలం, బి.ఆనంద్, కె.రామ, కె.వెంకటరావు, చంద్రగుప్త, రాజు, హరి పాల్గొన్నారు.



శ్రీనివాసరావు దంపతులను సన్మానిస్తున్న కళింగ వైశ్య సంఘం

వాటర్ షెడ్ పథకాల్లో చేతివాటం



బొడ్డమానుగూడలో నిర్మిస్తున్న నీళ్ల కుండీ

కురుపాం రూరల్: వాటర్ షెడ్ పథకం కింద చేపడుతున్న పనులు నాణ్యతా లోపంగా ఉన్నాయి. మంజూరైన నిధులు అధికారులు, సిబ్బంది యథేచ్ఛగా దోపిడీ చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. సర్పంచ్‌ల పేరున పనులు చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నప్పటికీ వాటర్ షెడ్ పనులు క్షేత్రస్థాయి సిబ్బంది కనుసన్నల్లోనే చేస్తున్నారు. మొండెంఖల్ సమీపంలోని బొడ్డమానుగూడలో బీటీ రహదారికి ప్రక్కనే రూ. 27 వేలతో కుడితి కుండీ నిర్మిస్తున్నారు. సామగ్రి వాడకం నుంచే అవినీతి ప్రారంభమైంది. ముక్కలైన బెడ్డ, అధిక పాళ్లలో ఇసుక కలపడం, మెటల్ కాంక్రీట్ బయట మిక్స్ చేసి వేయాల్సి ఉండగా రాళ్లు, సిమ్మెంట్ ఇసుక మిశ్రమం దేనికదే వేయడం వల్ల నిర్మాణం పూర్తిగా నాణ్యతలోపించిందని రైతులు విమర్శిస్తున్నారు. రహదారి ప్రక్కనే నిర్మిస్తున్న కేటిల్ టబ్ నిర్మాణం ఇలా ఉంటే మారుమూల గ్రామాల్లో టబ్బుల నిర్మాణం ఇంకా లోపభూయిష్టంగా ఉంటాయన్నది వేరే చెప్పనవసరం లేదు. దగ్గరుండి పనులు చేయించాల్సిన సాంకేతిక సహాయకుడు హిమగిరి జాడ కనిపించలేదు. అధికారుల కనుసన్నల్లోనే నాణ్యతా లోపం కనిపిస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడని ప్రజలు విమర్శిస్తున్నారు.



ఇటుక ముక్కలను వినియోగిస్తున్న దృశ్యం

ప్రతిభ కనబరచిన వారికి పారితోషికం

నాగూరు (గరుగుబిల్లి): విద్యలో ప్రతిభ కనపర్చిన విద్యార్థినీ విద్యార్థులకు ఆర్థికంగా ఆదుకొనేందుకు చర్యలు చేపడుతున్నామని అక్కేన సత్యనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అక్కేన మధుసూదనరావు అన్నారు. బుధవారం నాగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించిన వారికి రూ. 2 వేలు చొప్పున నగదుతో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. ట్రస్టు స్థాపించినప్పటి నుంచి ఈ ప్రాంతంలో ఉత్తమ ఫలితాలు పొందిన వారికి అండగా ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పట్టా త్రివేణి, నీటి సంఘం అధ్యక్షుడు లక్ష్మణరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినికి నగదును అందిస్తున్న దృశ్యం

వరుస ప్రమాదాలతో వాహనదారుల బెంబేలు

● స్పీడ్ బ్రేకర్లు తొలగించిన ఆర్అండ్‌బీ అధికారులు

ఉల్లిభద్ర (గరుగుబిల్లి): ప్రధాన రహదారిలో వరుస ప్రమాదాలతో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజుల క్రితం సంతోషపురం సమీపంలో ఆటో, బొలేరో బోల్తా పడిన విషయం విదితమే. మరుసటి రోజు రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. తదుపరి ఉల్లిభద్ర సమీపంలో ఆటో బోల్తా పడిన సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. సీతారాంపురం నుంచి ఖడ్గవలస సముదాయం వెళ్లేంతవరకూ నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నవిరికాలనీ నుంచి సంతోషపురం వరకూ ఎటువంటి స్పీడ్ బ్రేకర్లు లేవు. ప్రాజెక్టు ముంపు ప్రాంతంలో నిర్మించిన ప్రధాన రహదారికి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుకు అనుమతులు లేవని గతంలో ఆర్అండ్‌బీ అధికారులు తెలిపారు. వరుస సంఘటనలతో గరుగుబిల్లి ఎస్ఐ ఎస్.హరిబాబు నాయుడు ప్రధాన రహదారిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. వాటిని ఆర్అండ్‌బీ అధికారులు తొలగించారు. ఇప్పటికే వరుస ప్రమాదాలతో పోలీస్ సిబ్బందికి తలనొప్పిగా తయారైంది. మలుపుల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ప్రమాదాల జోరు తగ్గడం లేదు. నిత్యం రహదారిలో తనిఖీలు చేస్తున్నా వాహనదారుల్లో భయం కనిపించడంలేదు. మద్యం సేవించడంతో ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రహదారి నిబంధనలపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాల్సి ఉంది. తొలగించిన స్పీడ్ బ్రేకర్లతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేయడానికి పోలీస్ సిబ్బంది సన్నాహాలు చేస్తున్నారు. ఉభయశాఖల అధికారులు సంయుక్తంగా ప్రణాళికలను రూపొందించి అమలుపరిస్తే ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని ప్రజలు భావిస్తున్నారు.



ఉల్లిభద్ర సమీపంలో బోల్తా పడిన ఆటో (ఫైల్)

ఉపాధి సిబ్బందిలో అలజడి

● తప్పులను కప్పిపుచ్చేందుకు పాట్లు

గరుగుబిల్లి: మండలంలోని ఉపాధి సిబ్బందిలో అలజడి ప్రారంభమయ్యింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్నారు. ప్రారంభం నుంచి పథకం అమలవు తున్నా సరైన పర్యవేక్షణ కొరవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర బృందం రికార్డులను పరిశీలిస్తున్న దృష్ట్యా ఉపాధి సిబ్బందిలో వణుకుపుడుతోంది. ఇంతవరకు సక్రమంగా రికార్డులు తయారు చేసిన దాఖలాలు లేవు. ఇప్పుడు కేంద్ర బృందం తనిఖీకి వస్తుందన్న భయంతో సిబ్బంది రికార్డుల తయారీలో నిమగ్నమవుతున్నారు. చేసిన తప్పులను సరిదిద్దుకొనే ప్రయత్నంలో సిబ్బంది ఉన్నారు. రెండేళ్లకు సంబంధించిన రికార్డులను ఈ నెల 20 నాటికి పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనల ప్రకారం పంచాయతీ పరిధిలో 7 రకాల రిజిస్టర్లు, కార్యాలయం పరిధిలో 17 రకాల రిజిస్టర్లు నిర్వహించాల్సి ఉంది. పనులు నిర్వహించిన ప్రదేశంలో వివరాలతో కూడిన సమాచారం ఏర్పాటుచేయాలని నిబంధనల్లో ఉన్నా ఆ మేరకు నిర్వహించిన దాఖలాలు లేవు. తనిఖీ బృందం వచ్చే సమయానికి ఎలా వ్యవహరిస్తారో వేచి చూడాలి మరి.



తలుపులు వేసుకుని రికార్డులను సిద్ధం చేస్తున్న సిబ్బంది

మొక్కలు నాటిన ఆస్పత్రి సిబ్బంది

భద్రగిరి (గుమ్మలక్ష్మీపురం): భద్రగిరి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్విన్‌పేట సీఐ ఎస్.రాము హాజరయ్యారు. ఆసుపత్రి ఆవరణను బాగు చేసి మొక్కలు నాటడానికి ఆసుపత్రి చైర్మన్ పి.శ్రీను శ్రద్ధ తీసుకోవడం గొప్ప విషయంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రగిరి ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన వారికి గృహాలు మంజూరు

● గృహ నిర్మాణశాఖ జేఈ చిరంజీవి

గరుగుబిల్లి: మండలంలో అర్హులైన వారికి గృహాలు మంజూరు చేయనున్నట్టు మండల గృహ నిర్మాణ పథకం జేఈ దొనక చిరంజీవి అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత జన్మభూమిలో 25 పంచాయతీల పరిధిలోని 2,248 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వీరిలో అర్హులను గుర్తించేందుకు మండలంలో 4 బృందాలతో గ్రామసభలు నిర్వహించినట్టు చెప్పారు. మొత్తం 1153 మందిని గుర్తించామన్నారు. ఎంపిక చేసిన జాబితాలను మండల కమిటీ ఆమోదంతో జిల్లా అధికారులకు పంపినట్టు చెప్పారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ సిబ్బంది టి.శ్రీరామ్మూర్తి, గ్రామ కార్యదర్శి రషీద్ అహమ్మద్ ఉన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న జేఈ చిరంజీవి

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.



మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

దుర్వినియోగానికి 'పథకం'

కేటాయించకపోవడంపై కొందరు గిరిజనులు ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు చివరకు అదే అధికారి వద్దకు వెళ్తోంది. దీంతో తొక్కిపెట్టి యథావిధిగా పనులు చేసుకుపోతున్నారు. పట్టుపట్టి పనులు సాధించుకున్నా కొర్రీలు పెడుతున్నారు. పాచిపెంట మండలం కేరంగి సర్పంచికి కొద్దిరోజుల కిందట ఇదే పరాభవం ఎదురైనట్టు తెలిసింది. రూ.7 లక్షల అంచనా వ్యయంతో ఆయనకు చెరువు (పర్కులేషన్ టాంక్) పనులు మంజూరయ్యాయి. తమ గ్రామ రైతులకు అనుగుణంగా వాటర్ షెడ్ అధికారుల సూచన ప్రకారం పనులు పూర్తి చేసినా ఇంత వరకు బిల్లులు చెల్లించలేదు. చేసిన పనికంటే అంచనా విలువ కొన్ని రెట్లు అధికంగా ఉందంటూ చెబుతున్నారు. మొత్తం పనికి బిల్లు చెల్లించాలని సర్పంచి డిమాండ్ చేస్తుండగా కుదరదని క్షేత్ర పరిశీలకులంటున్నారు. బిల్లులు అడిగితే కొర్రీలు పెడుతున్నారంటూ పీఓకు సర్పంచ్ ఫిర్యాదు చేశారు. నేటికీ పరిష్కారం చూపలేదు. తాడూరు ఉప సర్పంచి రాక్‌ఫిల్ డామ్ పనులు చేపడుతుండగా అతనికీ అడ్డంకులు సృష్టిస్తున్నారు. ఈ పనులను కడపకు చెందిన బినామీ కాంట్రాక్టర్ ప్రారంభించి మధ్యలో విడిచి పెట్టి వెళ్లి పోయాడు. ఉప సర్పంచి చేపట్టక, బినామీ కాంట్రాక్టరూ చేపట్టక పనులు మధ్యలో నిల్చిపోయాయి.

బినామీ దందా...

2013-14 నుంచి వాటర్ షెడ్ పథకం అమల్లో ఉంది. ప్రస్తుతం ఇదే బ్యాచ్‌కు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు సుమారు రూ.15 కోట్లతో చేపడు తున్నారు. ఈ పనుల్లో బినామీల రాజ్యం సాగుతోంది. పేరుకే వాటర్ షెడ్ కమిటీలు ఉన్నాయి. అనేక పనులు వీరి అండదండలతో బినామీ కాంట్రా క్టర్లే చేపడుతున్నారు. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో వాటర్ షెడ్ పనులు కడపకు చెందిన బినామీ కాంట్రాక్టర్లకు అప్పగించారు. ఈ కాంట్రాక్టర్లు ఒడిశాకు చెందిన కూలీలను పనుల్లోకి తీసుకుంటున్నారు. దీనివల్ల స్థానిక గిరిజనులకు ఉపాధి కూడా ఉండడం లేదు.

ఇదీ లోపం..

ఈ పనులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రంగా ఉంది. పీవో క్షేత్ర స్థాయిలో పరిశీలించినా వీటిపై పెద్దగా దృష్టి పెట్టలేదు. లోతుగా పరిశీలించడంలేదన్న విమర్శ ఉంది. ఇదివరకు పనులకు సంబంధించిన ఫైళ్ల విషయంలో డబ్ల్యూపీవో, సూపరింటెండెంట్, అడిషనల్ పీడీ ఇలా వివిధ స్థాయిల్లో ఫైళ్ల పరిశీలన తర్వాత పీవో వద్దకు చేరేవి. ఇపుడు అడిషనల్ డీఆర్‌పీకే, వాటర్‌షెడ్ ప్రాజెక్టు అధికారి(డబ్ల్యూపీఓ) ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగించారు. ఫైళ్లు నేరుగా డీఆర్‌పీ పీవో వద్దకు వెళుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై ప్రాజెక్టు అధికారి దృష్టి పెట్టాల్సి ఉంది.

అధిక శాతం తాగునీటికే..

ఏజెన్సీలో అనేక శాఖలు తాగునీటి పథకాల కోసమే నిధులు ఖర్చు చేస్తున్నాయి. గ్రామంలో ఉన్న బోరుబావికి మోటారు, వాటర్ టాంక్, పైప్‌లైన్ వేయటం ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. వీటిలోనే అధికంగా నిధులు దుర్వినియోగమవుతున్నట్లు కన్పిస్తోంది. వాటర్ ట్యాంక్‌లు ఐఎస్ఐ మార్కున్న వాటిని అమర్చాలి. నాణ్యమైన సింటెక్స్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలి. ఇది డబుల్ లేయర్ అయి ఉండాలి. ఈ నిబంధనలన్నీ అమలు కావడం లేదు. తక్కువ ధర ఉన్న పరికరాలు వాడుతున్నట్టు తెలిసింది. పాచిపెంట మండలం తాడూరు, కురుపాం మండలంలో రెండు చోట్ల చౌక ధరతో వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశారు. నిధులను మాత్రం భారీగా ఖర్చుచేసినట్లు తెలుస్తోంది. కొన్ని చోట్ల తక్కువ సామర్థ్యం ఉన్న ట్యాంకులు ఏర్పాటు చేశారు. చాపరాయబిన్నిడి, రాయగడ జమ్ము, గొరడ ఇలా అనేక ప్రాంతాల్లో గ్రామీణ తాగునీటి ఇంజినీర్లు ఈ గ్రామాల్లో రూ.14 లక్షల చొప్పున మంచి నీటి పథకాలు ఏర్పాటు చేశారు. ఇదే ప్రాంతాల్లో మళ్లీ అదనపు వసతుల పేరుతో లక్షలాది రూపాయల వ్యయంతో తాగునీటి కోసం వాటర్ షెడ్‌నుంచి నిధులు ఖర్చు చేశారు. పశువుల నీళ్ల తొట్టెల నిర్మాణంలోనూ భారీగా బిల్లులు చేసుకున్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు.

తనిఖీలు నిల్

ఉపాధి హామీ పనుల మాదిరిగా వాటర్‌షెడ్ పనులకు సామాజిక తనిఖీ విధానం లేదు. కార్యాలయంలో సంబంధిత ఖర్చులు.. వాటి ఓచర్లు ఉన్నదీలేనిదీ చూస్తున్నారు. క్షేత్ర స్థాయిలో జరిగిన పని, ఎం కొనుగోలు చేశారు? నాణ్యత ఉందా! నాణ్యంగా పనులు జరుగుతున్నాయా! అనేది పరిశీలించడం లేదు. పాచిపెంట మండలం తాడూరు గ్రామంలో 3 లక్షలు వెచ్చించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. నిర్మించాక గాలికి వదిలేశారు. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని ఎనిమిది మండలాల్లోనూ 10 ప్రాజెక్టుల్లో 50కి పైగా గ్రామాల్లో మైక్రో వాటర్ షెడ్డు పనులు జరుగుతున్నాయి. తాగునీటి వసతులు, పశువుల నీటి తొట్టెలు. రాక్‌ఫిల్ డ్యామ్‌లు, వర్షం నీటిని నిలువరించే చెక్‌డ్యామ్‌లు, పర్కులేషన్ ట్యాంక్‌లు, సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు చేపడుతున్నారు. శత శతం మెటీరియల్ కాంపోనెంట్ విధానంలో ఈ పనులు జరుగుతున్నాయి. ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తూ, నమ్మసఖ్యం కాని ఖర్చులు చూపుతూ ఓచర్లు పెడుతున్నట్లు ఆరోపణలొస్తున్నాయి.

పక్కాగా నిర్వహిస్తున్నాం

వాటర్ షెడ్ పనుల్లో ఎటువంటి అక్రమాలు, అవకతవలు జరగటం లేదని ఏపీడీ కిరణ్ కుమార్ తెలిపారు. పనులకు తగ్గట్టు ఫీల్డ్ మెజర్ మెంటు ఆధారంగా చెల్లింపులు ఉంటాయన్నారు. కేరంగి సర్పంచి బిల్లు విషయాన్ని ప్రస్తావించగా పరిశీలన చేశామని తాను కూడా క్షేత్ర స్థాయికి వెళ్లి చెరువు పనులను గమనించామన్నారు. పనులను కాంట్రాక్టర్లకు అప్పగించే పరిస్థితే లేదన్నారు.

గిరి పల్లెలకు రహదారులు



ప్రోత్సహించేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఏకలవ్య పాఠశాలల నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యాన్ని విలేకరులు ప్రస్తావించగా ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని, త్వరలోనే నిర్మాణాలు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని గిరిజన విద్యాశాఖలో సుమారు ఆరు వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాల్సి ఉందన్నారు. కొన్ని ప్రాంతాల్లో పోస్టులు మంజూరు కాకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పారు. 1300 ఉపాధ్యాయ పోస్టులకు ఆర్థికపరమైన అనుమతులు మంజూరు కావాల్సి ఉందన్నారు. గిరిజన గ్రామాల్లో తాగునీరు సదుపాయం మెరుగుపరిచేందుకు ఆయా గ్రామాల్లో సెర్ప్ ద్వారా గ్రావిటీ స్కీములు మంజూరు చేస్తున్నామని, వాటి నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని తెలిపారు. పాడేరులో అత్యధికంగా ఇటువంటి పనులు చేపడుతున్నామని, పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో 27 గ్రావిటీ స్కీములు మంజూరు చేశామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, వైద్యం తదితర మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో ట్రైకార్ ద్వారా రుణాలను మంజూరు చేస్తూ స్వయం ఉపాధికి పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గిరిజన భవనాల నిర్మాణాలు పూర్తి చేస్తున్నామని, జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు జరుగుతుందని, త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన అనుమతులు పూర్తిస్థాయిలో వస్తాయని చెప్పారు. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని జూనియర్ కళాశాలల్లో సీట్ల పెంపు అంశాన్ని ప్రస్తావించగా దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. డిగ్రీ కళాశాల ఏర్పాటుకు తమవంతు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆమె వెంట ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ఉన్నారు.

గుడ్డు పరిస్థితి



వెలుగుచూసింది. నిర్వాహకుల అప్రమత్తంతో ప్రమాదం తప్పింది. బీజేపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 430 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. బుధవారం 280 గుడ్లను మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఉడకబెట్టారు. గుడ్లన్నీ ఒలిచి ఒక చోట పెడితే అందులో 80 గుడ్లు కుళ్లిపోయినట్లు గుర్తించారు. విషయాన్ని ప్రధానోపాధ్యాయులు జగన్నాథ రథో దృష్టికి తీసుకెళ్లిన నిర్వహకులు ఏమి చేయమంటారని అడిగారు. ఫుడ్ పాయిజన్ అవుతుందేమోనని భావించిన ప్రధానోపాధ్యాయులు కుళ్లిపోయిన గుడ్లన్నీ పారే యాలని చెప్పారు. మిగిలిన గుడ్లను కూడా ఒకట్రెండు సార్లు శుభ్రం చేయించి వండించారు. వాస్తవానికి నిర్వాహకులు చెప్పకుండా వండి ఉంటే ఫుడ్ పాయిజన్ అయ్యేదని కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేశారు.

జిల్లాపై కరువు మేఘాలు

కావడంతో ఈ ఏడాది వరిసాగు కష్టమేనని వ్యవసాయాధికారులే అంటున్నారు. 1.92 వేల హెక్టార్లలో ఖరీఫ్ పంటలు వేయాల్సి ఉన్నప్పటికీ కేవలం ఆరు వేల హెక్టార్లలో మాత్రమే వివిధ పంటలు సాగవుతున్నాయి. 70 వేల ఎకరాల్లో ఈ ఏడాది సాగు చేసే పరిస్థితి లేదు. 1.18 లక్షల హెక్టార్లు జిల్లాలో వరి సాధారణ సాగు లక్ష్యం కాగా ఆగస్టు మొదటి వారానికి కేవలం 30 వేల హెక్టార్లలో మాత్రమే వరినాట్లు పడ్డాయి. దీంతో ఈ ఏడాది పూర్తిస్థాయిలో ఉబాలు అయిన పరిస్థితి కనిపించడం లేదు. కొమరాడ, విజయనగరం, ఎల్.కోట, సీతానగరం, పాచిపెంట, జామి, బొబ్బిలి, గంట్యాడ, బలిజిపేట, వేపాడ, ఎస్.కోట, భోగాపురం మండలాల్లో సాధారణం కంటే తక్కువగా నమోదైంది. సాగునీటి ప్రాజెక్టులున్నా దిగువ భూముల్లో మాత్రం 80 శాతమే నాట్లు వేశారు. మక్కువ మండలం వీఆర్‌ఎస్ పరిధిలో 80 శాతం నాట్లు పూర్తికాగా గంట్యాడ మండలం ఆండ్ర ప్రాజెక్టు పరిధిలో కొంతవరకే నాట్లు పడ్డాయి. పద కొండు మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వేలకు వేలు పెట్టుబడి పెట్టి విత్తనాలు కొనుగోలు చేసి నారుమళ్లు తయారు చేసి వాటికి ఎరువులు వేసిన రైతులు నేటి పరిస్థితితో ఆందోళనలో పడ్డారు. నారుమళ్లు కొన్ని ప్రాంతాల్లో ముదిరిపోతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో ఎండిపోతున్నాయి. వ్యవసాయాధికారులు ఆగస్టు మూడో వారం తరువాత వర్షాలు అనుకూలించకపోతే ప్రత్నామ్నాయ పంటలపై దృష్టిసారించాలని, ఇందుకోసం మొక్కజొన్న, పెసర, మినుము, వేరుశనగ వంటి విత్తనాలను అందుబాటులో ఉంచామని చెబుతున్నారు. రైతులు ముందుకు వస్తే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు అందిస్తామన్నారు.

చికెన్ ధరలు



	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	70	73
విత్‌స్కిన్	150	122
స్కిన్‌లెస్	160	144

కోడి గుడ్లు (నెక్)



విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!
వెంగళప్ప : అవును
టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.
వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.
టీచర్ : మరి!
వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి
1. వియంల ▸ ....
2. ప్రయంళ ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి





10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్



దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి
1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.



అందాలొలికే..

అందమైనా.. మకరందమైనా ఆ ఆకర్షణకు ఏ జీవి అయినా ముగ్ధులవ్వాల్సిందే. ఎన్నెన్నో అందాలకు.. అదిరేటి మనోహరానికి దర్పణంగా చెప్పుకునే సీతాకోక చిలుక మకరందం కోసం ఎంతో ఉవ్విల్లూరుతూ పుష్పాన్ని చేరి.. తనకు కావాల్సిన పరిమళాన్ని జుర్రుకుంటున్న దృశ్యాలివి. విజయనగరం విజ్జీ స్టేడియం వాకింగ్ ట్రాక్ పొడవునా ఉన్న మొక్కలపై వాలిన సీతాకోక చిలుకలు కెమెరా కంట పడ్డాయి.

- చిత్రాలు : వెంకట్

గంజాయి రవాణాపై ఉక్కుపాదం

● ఎస్పీ పాలరాజు

గజపతినగరంరూరల్: జిల్లాలో గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కుపాదం మోపుతున్నామని జిల్లా ఎస్పీ జి.పాలరాజు అన్నారు. బుధవారం స్దానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత మూడేళ్లలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిపై దాడులు చేసి 3,200 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే ఈ ఏడాది ఒక్క జూలైలోనే 3,400కేజీల గంజాయిని పట్టుకొని 11 కేసులు నమోదు చేయడంతో పాటు 9 వాహనాలను సీజ్ చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నిర్వహిస్తున్న 232 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్‌ల నుంచి ఉదయం 6నుంచి సాయంత్రం 6వరకు మాత్రమే ఇసుకను రవాణా చేయాలని సూచించారు. రాత్రివేళల్లో ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు నమోదు చేయడంతోపాటు రూ.2 లక్షల జరిమానా ఉంటుందని హెచ్చరించారు. మహిళా రక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. 18 ఏళ్లలోపు పిల్లలు చెడు వ్యసనాలకు బానిసై భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడకుండా మహిళా పోలీసులతో పర్యవేక్షణ ఉంటుందన్నారు. వసతి గృహాల్లో మూడు షిప్టులవారీగా మహిళా వాచ్‌మేన్‌లు ఉండాలని ప్రతిరోజు వాటిపై అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జీపీఎస్ విధానం ద్వారా వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రమాదం సంభవించిన తక్షణమే వాహనాలు అక్కడకు చేరుకొని ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. గుట్కా విక్రయాలు ప్రభుత్వం ఏనాడో నిషేధించిందని, వ్యాపారులు వారి స్వలాభం కోసం విక్రయాలు చేపడితే కఠిన చర్య లుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డీఎస్పీ సౌమ్యలత, సీఐ ఎ.వి లీలారావు , ఎస్.ఐ. పి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ జి.పాలరాజు

అడవుల సంరక్షణకు ప్రాధాన్యం

● ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాసరావు

గుమ్మలక్ష్మీపురం : ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో అటవీ ప్రాంత పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆ రాష్ట్ర ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మద్ది శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం గుమ్మలక్ష్మీపురంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. దేశంలో అటవీ ప్రాంతం ఎక్కువ గల రాష్ట్రాల్లో అస్సాం ప్రథమ, ఛత్తీస్‌ఘడ్ ద్వితీయ స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో త్వరలో రెండు లక్షల హెక్టార్లలో టేకు మొక్కల పెంపకానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. హరిహర ఛత్తీస్‌ఘడ్ పథకం కింద రాష్ట్రంలో 8 కోట్ల మొక్కలు నాటుతున్నామన్నారు. ఈ మొక్కలు రహదారులకు ఇరువైపులా నాటడంతో పాటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఉసిరి, వేప, కాగు, తదితర మొక్కలు రహదారులకు ఇరువైపులా నాటుతున్నామన్నారు. తోటల పెంపకానికి ముందుకు వచ్చే ఆదివాసీలకు రాయితీ, జీరో వడ్డీ రుణాలు అందిస్తున్నామన్నారు. ఈయన వెంట కళింగ వైశ్య సంఘం నాయకులు బి.శేషాచలం, బి.రామప్రసాద్, కింతలి రామప్రసాద్, కింతలి వెంకటరావు, గుడ్ల హరిప్రసాద్, మద్ది నాని, తదితరులు ఉన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మవరం విద్యార్థులు



విద్యార్థులతో పీఈటీ, హెచ్ఎం

శృంగవరపుకోట రూరల్ : రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలకు ధర్మవరం ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. ఈ పోటీలకు ఎంపికైన సతీష్‌కుమార్, చలపతిలను బుధవారం హెచ్ఎం లక్ష్మి అభినందించారు. ఈ నెల 17 నుంచి 19 వరకు రాజమండ్రిలో జరగనున్న సబ్ జూనియర్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో అండర్ 1,15 విభాగాల్లో వీరు తలపడనున్నారు.

మిశ్రమ పంటలపై రైతన్న చూపు



చినభోగిలలో సాగుచేస్తున్న మిశ్రమ పంట

సీతానగరం : ప్రకృతి అనుకూలించకపోవడంతో ఏటా వరి పంట పండించి నష్టపోతున్న రైతులు మిశ్రమ పంటలపై దృష్టి సారిస్తున్నారు. ఒకే సమయంలో రెండు పంటలు సాగుచేసి రెట్టింపు ఆదాయం వస్తుండడంతో పలువురు రైతులు మిశ్రమ పంట సాగుపై దృష్టి సారిస్తున్నారు. దీనికి సాగునీరు పొదుపు కావడంతో మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం ఏటా పెరుగుతోంది. మెట్ట ప్రాంతాల్లో మామిడి, పామాయిల్ తోటలు నాటిన రైతులు ఈ తోటల్లో పలు రకాల పంటలను సాగుచేస్తూ లాభాలను ఆర్జిస్తున్నారు. అరటి, బొప్పాయి, ఉలవ, వేరుశనగ వంటి పలు రకాల పంటలను పండిస్తున్నారు. దీంతో రెండు పంటలతో ఆదాయం పొందుతున్నారు. ప్రకృతి అనుకూలించక పోవడంతో సకాలంలో వర్షాలు కురవడం లేదు. దీంతో పల్లపు పొలాల్లో కూడా భవిష్యత్‌లో పంట సాగు రానురాను తగ్గుముఖం పడుతోంది. 10, 15 ఎకరాలు సాగుచేసిన రైతులు నేడు వరి సాగును తగ్గించుకుంటున్నారు. దీంతో రెండు, మూడు రకాల పంటలను ఏక కాలంలో సాగుచేసి లబ్ధిపొందుతున్నారు. రాబోయే రోజుల్లో మిశ్రమ పంటలు మరింత ఎక్కువయ్యే సూచనలు కన్పిస్తున్నాయి.

52 మందికి కారుణ్య నియామకాలు

● అభ్యర్థులు కోరుకున్న శాఖలో పోస్టింగ్

విజయనగరం (ఆంధ్రజ్యోతి) : సర్వీసులో ఉన్న ఉద్యోగులు మరణిస్తే వారి కుటుంబీకుల్లో అర్హతలు ఉన్న వారికి ఉద్యోగాలకు కల్పించడం ద్వారా ఆయా కుటుంబాలను ఆదుకునేందుకు కారుణ్య నియామకాలు చేసే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. జిల్లాలోనూ ఈ పథకం అమలు జరుగుతోంది. జిల్లా కలెక్టర్‌గా వివేక్‌యాదవ్ బాధ్యతలు చేపట్టాక కారుణ్య నియామకాలను సకాలంలో చేసి ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవడంపై దృష్టి సారించారు. దీనిలో భాగంగానే కారుణ్య నియామకాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సత్వరం వాటిని పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో పాటు వారు ఏ ప్రభుత్వ శాఖల్లో నియామకం కోరుకుంటున్నారో తెలుసుకుని పోస్టింగ్ ఇచ్చే విధానానికి కలెక్టర్ శ్రీకారం చుట్టారు. జిల్లాలో 52 మందికి కారుణ్య నియామకాలు ఇవ్వడం ద్వారా ఒక్క దరఖాస్తు కూడా అపరిష్కృతంగా మిగలకుండా వందశాతం దరఖాస్తులను పరిష్కరించారు. జూనియర్ అసిస్టెంట్‌లుగా 24 మంది, కార్యాలయ సహాయకులు (ఆఫీస్ సబార్డినేట్స్) 22 మందికి, గ్రామ పరిపాలనాధికారులుగా నలుగురు. హాస్టళ్లల్లో వంటపని వారిగా ఇద్దరికి ఉద్యోగాలు కల్పించి ఆయా కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకున్నారు. తద్వారా ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించినట్లయ్యింది.

నేడు ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు

చీపురుపల్లి : జిల్లా యువజన సర్వీసుల శాఖ, రెడ్ క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆశయ యూత్ అధ్యక్షుడు రెడ్డి రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి యువ జన సర్వీసుల శాఖ సీఈవో ఎం.సత్య నారాయణ పాల్గొంటారని విద్యార్థులు, యువత ఈ సదస్సుకు హాజరవ్వాలని తెలిపారు.

దస్త్రాలను సిద్ధం చేసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ రవీంద్ర

బొబ్బిలి రూరల్: ఉపాధికి సంబంధించిన దస్త్రాలను సిద్ధం చేసుకోవాలని ఉపాధి ఏపీడీ రవీంద్ర తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో బుధవారం బొబ్బిలి, గరుగుబిల్లి, సీతానగరం, బాడంగి, తెర్లాం మండలాలకు చెందిన ఏపీవోలతో సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20 తర్వాత కేంద్రబృందం దస్త్రాల తనిఖీ నిమిత్తం రానున్నందున ఎటువంటి తేడాలు లేకుండా దస్త్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు. తేడాలు కనిపిస్తే వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ విషయంలో ఏపీవోలందరూ నిర్లక్ష్యం వహించకుండా రికార్డుల తయారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ఏపీవోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంచాలు పంపిణీ



విద్యార్థులకు కంచాలు అందజేస్తున్న ఎంఈవో తిరుమలప్రసాద్

రామభద్రపురం: స్థానిక శ్రీరామనగర్ కాలనీ ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులకు దాత కటిక చిన్నారావు స్టీలు కంచాలు ఎంఈవో తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో అందజేశారు. దాతలు విరివిగా పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులు అందజేయడం ఆనందంగా ఉందని ఎంఈవో అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం పక్కాగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యు లు విజయగౌరి, ఎంపీటీసీ సన్యాసమ్మ పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ

నారాయణప్పవలస (బొబ్బిలి రూరల్): మండలంలో నారాయణప్పవలసలో బుధవారం పాఠశాల హెచ్ఎం జేసీ రాజు ఆధ్వర్యంలో బొబ్బిలి రోటరీక్లబ్ అధ్యక్షుడు చంద్రకిశోర్ చేతుల నుంచి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. చిన్నతనంలో చదువుపట్ల ఆసక్తి పెంచుకోవాలని చెడువ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మేథాశక్తి కల్పించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు గెంబలి శ్రీనివాసరావు, గురునాధరావు, రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అధికంగా రసాయన ఎరువులు వాడొద్దు

చింతాడ (బొబ్బిలి రూరల్): రైతులు ఖరీఫ్ సీజన్‌లో అధికంగా రసాయనిక ఎరువులు వాడవద్దని వ్యవసాయ శాఖ ఏవో ఎం.శ్యాంసుందరరావు తెలిపారు. మండలంలో చింతాడ, గొంగాడవలసలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రసాయనిక ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుస క్రమంలో తాడు సాయంతో వరినాట్లు వేయాలని తెలిపారు. వరుస వరుసకు 33 సెంటీమీటర్ల దూరంలో ఉండాలన్నారు. దుబ్బు, దుబ్బుకు 20 సెంటీమీటర్ల దూరం ఉండాలని సూచించారు. రసాయనిక ఎరువులు, పురుగుమందులు సరాసరి మొక్కల మొదళ్లకు వెళుతుందన్నారు. భూసార పరీక్షల ఆధారంగా తగినంత మోతాదులో ఎరువులు వాడాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ద్రవజీవామృతాలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శ్యాంసుందరరావు

రైతులు వినియోగించినట్లయితే తెగుళ్ల బెడద ఉండదన్నారు. జీవ ఎరువును ప్రతి రైతు వాడాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో బి.జోగినాయుడు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

మొక్కలతోనే మనుగడ

బొబ్బిలి: మొక్కలతోనే మనుగడ సాధ్యమని గ్రీన్‌బెల్ట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్‌వీ రమణమూర్తి అన్నారు. బుధవారం గ్రీన్‌బెల్ట్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరమ్మకాలనీలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు కాలుష్యరహితమైన సమాజాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను చూడాలన్నారు. పట్టణ శివారులోని ఇందిరమ్మ కాలనీలో చెట్లు, మొక్కలు లేకపోవడం వలన కాలుష్యం పెరుగుతుందని అందువలన ప్రతి ఇంటి ముందు ఒక మొక్క నాటాలని కోరారు. అందుకు తమ సంస్థ పూర్తిస్థాయిలో అవసరమైన మేరకు మొక్కలను అందిస్తుందన్నారు. ముందుగా కాలనీలో పలు రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటారు. అనంతరం ఇంటి యజమానులు ముందుకు వస్తే తమ ఇంటి ముందు మొక్కలు వేసుకునేందుకు తాము మొక్కలను సరఫరా చేస్తామని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కాలనీని పరిశుభ్రమైన వాతావరణంలో పచ్చగా ఉంచడం అందరి భాద్యత అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.కృష్ణదాస్, శశిభూషణరావు, డీఎంఆర్ నాయుడు, ఎన్.వెంకటనాయుడు,సింహాచలం, మహేష్, రాయగడ జగదీష్, పి.రామ్మోహనరావు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

వాహనాలకు ఇన్సూరెన్స్ తప్పనిసరి



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బొబ్బిలి: వాహనదారులు తమ వాహనాలకు ఇన్సూరెన్స్, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని బొబ్బిలి ట్రాఫిక్ ఎస్ఐ ధూలి శేఖర్ తెలిపారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వాహన ధ్రువపత్రాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ ధ్రువపత్రాలు లేకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ప్రమాదాలు జరిగినపుడు ధ్రువపత్రాలు ఉంటే వాహ నదారులకు ఎలాంటి ఇబ్బం దులు ఉండవన్నారు. వాహనాలకు తప్పనిసరిగా సీబుక్, ఇన్సూరెన్స్, లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లు ఉండాలన్నారు. ఇవి లేకుండా వాహనాలు నడిపితే నేరమని ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. వాహనాలను మితిమీరిన వేగంతో నడపడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ప్రమాదకరమన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్‌లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

'ఎన్నికల్లో కుల ప్రస్తావన సరికాదు'

బొబ్బిలి: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి వివిధ సమావేశాల్లో కులప్రస్తావన తీసుకురావడం సమంజసం కాదని అంబేద్కర్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోరుసాంబయ్య అన్నారు. బుధవారం ఆయన స్థానిక రహదారి బంగ్లాలో మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి వెళ్లిన రాష్ట్రమంత్రి ఆదినారాయణరెడ్డి కులప్రస్తావన రావడం దిగజారడమన్నారు. ఆధునిక ప్రపంచంలో కులం కనుమరుగైందని అయినా తమ రాజకీయ ప్రయోజనాల కోసం కులాన్ని వాడుకోవడం ప్రజాస్వామ్య వ్యతిరేకమన్నారు. దిగువ కులాలను విమర్శించడం సరికాదని ఇలాంటి వారికి ప్రజలే సరైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని ఆరోపించారు. ఇష్టారాజ్యంగా డబ్బులు పంచిపెడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, ఎన్నికల అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సంఘ నాయకులు గంట సురేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోరు సాంబయ్య

మంత్రిని బర్తరఫ్ చేయండి

చీపురుపల్లి : దళితులపై అనుచిత వాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణ రెడ్డిని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని మాలమహానాడు మండల శాఖ అధ్యక్షుడు టొంపల సంజీవరావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉపతహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది అత్యున్నత పదవులు చేస్తుంటే వారందరికి చదువు లేకుండా ప్రాధాన్యత ఇచ్చారని ప్రశ్నించారు. దేశానికి ప్రథమ పౌరుడు ఒక దళితుడని ఈ విషయం కూడా మంత్రికి తెలియదా అని అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి బోడసింగి పోలీసు, నాయకులు బోర సూర్యనారాయణ, జి.లక్ష్మణరావు, బి.సూర్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

● ఎస్ఐ రవి

గుర్ల: రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రవి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్‌పేట నుంచి పెనుబర్తి జంక్షన్ వచ్చే వరకు పాలకొండ, విజయనగరం రోడ్డు మీద ప్రమాదాల సూచిక బోర్డులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. శిరస్త్రాణం ప్రతి ఒక్కరూ ధరించాలన్నారు. గ్రామాల్లో జరిగే ప్రతి చిన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

విద్యార్థులకు జామెట్రీ బాక్సుల వితరణ

చీపురుపల్లి : పట్టణంలోని రామాంజనేయ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులకు దుర్గా మల్లేశ్వర సేవా ట్రస్టు జామెట్రీ బాక్సులను వితరణ ఇచ్చారు. బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ట్రస్ట్ అధ్యక్షుడు ముల్లు రమణ 80 మంది విద్యార్థులకు ఈ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పిల్లలకు చదువు పట్ల శ్రద్ధ కలగాలంటే వారికి అవసరమైన వస్తువులు ఎంతో అవసరమని అన్నారు. పేద పిల్లలు ఈ అవకాశం తక్కువుగా ఉంటుందని అందుకే ట్రస్టు తరుపున పలు పాఠశాలలకు తన వంతు సహాయంగా అవసరమైన మెటీరియల్‌ని అందజేస్తానని తెలిపారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 14న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 15న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- లై
శ్రీవాసవి	- జయ జానకి నాయక
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- భూతాల దిబ్బ
శ్రీలక్ష్మి	- నేనే రాజు నేనే మంత్రి

నేడు ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు

చీపురుపల్లి : జిల్లా యువజన సర్వీసుల శాఖ, రెడ్ క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆశయ యూత్ అధ్యక్షుడు రెడ్డి రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ కార్య క్రమం నిర్వ హిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి యువ జన సర్వీసుల శాఖ సీఈవో ఎం.సత్య నారాయణ పాల్గొం టారని విద్యార్థులు, యువత ఈ సదస్సుకు హాజరవ్వాలని తెలిపారు.

పేరిపిలో స్వచ్ఛ వారోత్సవాలు


పూడికలు తీస్తున్న దృశ్యం

చీపురుపల్లి రూరల్ : మండలంలోని పేరిపిలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వారం రోజుల పాటు స్వచ్ఛ వారోత్సవాలు నిర్వహించారు. ఈ నెల 8న ప్రారంభమైన ఈ కార్యక్ర మం మంగళవారంతో ము గిసింది. గ్రామంలో కాలు వల్లో పూడికలు తీశారు. సర్పంచ్ ఎలకల శాంతమ్మ ఆధ్వర్యంలో కార్యదర్శి మూ ర్తి, ఇతర పారిశుధ్య సిబ్బం ది గ్రామంలో చెత్తా చెదా రాన్ని తొలగించారు. కాలువల్లోని పూడికను తీసి ట్రాక్టర్ల ద్వారా తరలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ఎలకల అప్పా రావునాయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు ముందుకు రండి

చీపురుపల్లి రూరల్ : సేవా కార్యక్రమాలకు యువత పునరం కితం కావాలని ఎంపీటీసీ చందక గురునాయుడు కోరారు. మెట్టపల్లిలో నూతనంగా ఆవిర్భవించిన నవభారత్ సేవా సంస్థ మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించింది. ఈ సంద ర్భంగా గురునాయుడు మాట్లాడుతూ గ్రామాల్లోని యువత సర దాలు, షికార్లతో విలువైన తమ సమయాన్ని, తెలివితేటల్ని వృథా చేయకుండా గ్రామాభివృద్ధికి వినియోగించాలని కోరారు. సమాజం కోసం చేస్తున్న ప్రతి పనికి తమ సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మీసాల హరికుమార్, యు. హరికుమార్, జి. సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ రాయితీలు కల్పించండి


ఆర్ఈసీఎస్ ఎండీకి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

చీపురుపల్లి : ఎస్సీ, ఎస్టీ కులస్తులకు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యుత్ రాయితీలను అమలు చేయాలని బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాకేటి మోహనరావు తెలిపారు. రాయితీలు అందజేయాలని కోరుతూ ఆర్ఈసీఎస్ ఎండి రమేష్‌కి ఎస్సీ కులస్తులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు 50 యూనిట్లు లోపు విద్యుత్ వాడకం ఉచితంగా ఇచ్చారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దీనిని 75 యూనిట్లుకి పెంచిం దని దీనిని వెంటనే అమలు చేయాలని కోరారు. అధికారులు చొర వ తీసుకుని వెంటనే ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయా లని కోరారు. ఈకార్యక్రమంలోఎస్సీసంఘనాయకులు పాల్గొన్నారు.

18న గుర్ల మండల సర్వసభ్య సమావేశం

గుర్ల: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 18న జరగను న్నట్లు బుధవారం ఎంపీడీవో రవికుమార్ ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

ప్రజలకు వైద్యసేవలు అందించండి

గుర్ల : మండల స్థాయిలో ప్రతి గ్రామంలో స్థానిక ఏఎన్ఎంలు ఆశావర్కర్లు గ్రామాల్లో సక్రమంగా పని చేస్తూ ఉత్తమ సేవలు అందించాలని గుర్ల పీహెచ్‌సీ ఛైర్మన్ బొద్దల రాము అన్నారు. బుధవారం గుర్లగ్రామంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలం కావ డంతో ప్రజలకు గ్రామాల్లో సేవలు అందించాన్నారు. పారిశుధ్య పనులు, క్లోరినేషన్ పనులు చేయించాలన్నారు. ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా చేయాలన్నారు. అదే విధంగా మండ లంలో నున్న గ్రామాల్లో ఆరోగ్య పరిస్థితుల, రైతుల సమస్యల, కరువు ప్రాంతాల రైతులు, కౌలు రైతుల సమస్యలును రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి నివేదించడం జరిగిదన్నారు. ఈయన వెంట చిన్నంనా యుడు, పైడినాయుడు, పాపినాయుడు, కృష్ణ, చిరంజీవి ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ

ఎమ్మెల్యే కిమిడి మృణాళిని

చీపురుపల్లి : అంగన్‌వాడీ కేంద్రాలపై అధికా రులు, సూపర్‌వైజర్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారు లు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రోజూ కేంద్రా లను తనిఖీ చేయాలని ఆదేశించారు. సూపర్ వైజర్లు పనిచేసే చోట కాకుండా దూరంగా నివాసం ఉండ డంపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్నటువంటి పిల్లల్లో 80 శాతం మందికి ఆరోగ్య పరిస్థితులు బాగోలేవని అన్నారు. దీనికి ప్రధాన కారణం పర్యవేక్షణ లోపమేనన్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల అంగన్‌వాడీలు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కేంద్రాలకు అందిస్తున్న పౌష్టికాహారంతో పాటు వారి ఇళ్లల్లో పిల్లలకు ఇవ్వవలసిన ఆహార పదార్థాల గురించి వారి తల్లిదండ్రులకు తెలియజేసి ఆరోగ్యంగా ఉండేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రతీ రోజు ఉదయం తప్పనిసరిగా కేంద్రాలను పరిశీలించి పిల్లలను మధ్యాహ్నం వరకు అక్కడే ఉంచాలని అన్నారు. తనిఖీ నివేదికలను ప్రతి రోజూ సీడీపీవోకి అందించాలని, తనిఖీకి వెళ్లిన ప్పుడు తప్పనిరిగా సెల్ఫీ తీసుకుని సంబంధిత అధికా రులకు పంపించాలని చెప్పా రు. పనితీరు బాగాలేని కేం ద్రాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని తెలిపారు. కేంద్రాల పర్యవేక్షణకు వెళ్లినప్పుడు ఎంపీపీలు, ప్రజాప్రతినిధు లకు తప్పనిసరిగా తెలియజే యాలని సూచించారు. సూ పర్‌వైజర్లు మండల పరిధిలో నివాసముంటే పని తీరు మరింత మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. దీ నిపై సీడీపీవోలు కఠినంగా వ్యవహరించాలని చెప్పా రు. మాతాశిశు మరణాల నివారణకు అంగన్‌వా డీలు పనిచేయాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్య లు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బలగం కృష్ణమూర్తి, మెరకము డిదాం ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు, జడ్పీటీసి పెందుర్తి సింహాచలం, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, సీడీపీవో ఎస్తేరురాణి, ఏసీడీపీవో విమలారాణి, మెరకముడిదాం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పైల బలరాం, గుర్ల మండల నాయకులు వెన్నె సన్యాసినాయుడు, నాలుగు మండలాల సూపర్ వైజర్లు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మృణాళిని

విద్యార్థులు సమాజంలో బాధ్యతగా మెలగాలి

చీపురుపల్లి : విద్యార్థులు యువత సమాజంలో బాధ్యతగా మెలగాలని టీడీపీ యువ నాయకుడు కిమిడి నాగా ర్జున తెలిపారు. బుదవారం పట్టణంలోని శ్రీహర డిగ్రీ కళాశాలలో నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం పట్ల గౌరవంగా ఉండాలని అన్నారు. విద్యా ర్థులు ప్రభుత్వ కొలువులు ముఖ్యంగా గ్రూప్స్, గౌరవప్రద మైన వృత్తి విద్యా కోర్సులపై బాగా వెనుకబడి ఉన్నారని చెప్పారు. దీనికి ప్రధాన కారణం ఆంగ్లంపై అవగాహన లేకపోవడం, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోకపో వడం వలన వెనుకబాటు తనం వస్తుందని అన్నారు. దీనిపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. వీటితో పాటు నిబద్ధత, పట్టుదల, అంకితభావం ఉంటే ఏదైనా సాధించవచ్చని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువత వీటిపై ప్రత్యేకంగా చొరవ చూపించాలని చెప్పారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు లక్ష్మణ, వెంకటరమణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


స్కిల్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులు పనితీరు మార్చుకోవాలి

సెల్‌ఫోన్‌తో సంభాషణ చేస్తే సహించం : ఎంఈవో భానుప్రకాష్

గుర్ల: ఉపాధ్యాయులు పనితీరు మార్చుకోవాలని ఎంఈవో భానుప్రకాష్ అన్నారు. బుధవారం జమ్ముపేట గ్రామంలో పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వ హించారు. తొలుత రికార్డులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాఠ శాల అభివృద్ధి, ఉపాధ్యాయులు పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో పలు పాఠశాలల్లో ఉపాధ్యా యులు సక్రమంగా పాఠశాలలకు రావడం లేదన్నారు. తరగతి గదుల్లో సెల్‌ఫోన్‌తో గంటల తరబడి మాట్లాడుతు న్నట్లు ఫిర్యాదులొస్తున్నాయని తెలిపారు. కొంతమంది ఉపాధ్యాయులు సొంత పనులపై పాఠశాల ఆవరణలో గంటల తరబడి మాట్లాడం వలన విద్యార్థులు విద్యా సమయం తగ్గి పోతుందన్నారు. ఈవిషయమై జిల్లా అధి కారులు దృష్టికి తీసుకువెళ్తున్నట్లు ఎంఈవో తెలిపారు.


జమ్ముపేటలో పాఠశాల తనిఖీ చేస్తున్న ఎంఈవో

మంత్రిని బర్తరఫ్ చేయండి

చీపురుపల్లి : దళితులపై అనుచిత వాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణ రెడ్డిని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలని మాలమహానాడు మండల శాఖ అధ్యక్షుడు టొంపల సంజీవరావు అన్నారు.ఈ సంద ర్భంగా బుధవారం ఉపతహసీల్దార్‌కి వినతి పత్రం అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది అత్యున్నత పదవులు చేస్తుంటే వారందరికి చదువు లేకుండా ప్రాధాన్యత ఇచ్చారని ప్రశ్నించారు. దేశానికి ప్రథమ పౌరుడు ఒక దళితుడని ఈ విషయం కూడా మంత్రికి తెలియదా అని అన్నారు. మంత్రి ఆది నారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి బోడసింగి పోలీసు, నాయకులు బోర సూర్యనారాయణ, జి.లక్ష్మణరావు, బి.సూర్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

ప్రమాదాల నివారణకు చర్యలు

● ఎస్ఐ ఎస్.రవి

గుర్ల: రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రవి అన్నారు. బుధవారం ఆయ న మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్‌పేట నుంచి పెనుబర్తి జంక్షన్ వచ్చే వరకు పాలకొండ, విజయనగరం రోడ్డు మీద ప్రమాదాల సూచిక బోర్డులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. శిరస్త్రాణం ప్రతి ఒక్కరూ ధరించాలన్నారు. గ్రామాల్లో జరిగే ప్రతి చిన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

విద్యార్థులకు జామెట్రీ బాక్సుల వితరణ

చీపురుపల్లి : పట్టణంలోని రామాంజ నేయ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉన్న టువంటి విద్యార్థులకు దుర్గా మల్లేశ్వర సేవా ట్రస్టు జామెట్రీ బాక్సులను వితరణ ఇచ్చారు. బుధవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ట్రస్ట్ అధ్యక్షుడు ముల్లు రమణ 80 మంది విద్యార్థులకు ఈ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పిల్లలకు చదువు పట్ల శ్రద్ధ కలగాలంటే వారికి అవసరమైన వస్తువులు ఎంతో అవసరమని అన్నారు. పేద పిల్లలు ఈ అవకాశం తక్కువుగా ఉంటుందని అందుకే ట్రస్టు తరుపున పలు పాఠశాలలకు తన వంతు సహాయంగా అవసరమైన మెటీరియల్‌ని అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం.పి.సురేష్ కుమార్, ఉపాధ్యా యులు సుశీల, రవీంద్రనాయుడు తదిత రులు పాల్గొన్నారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- జయ జానకీ నాయక
అమోగ్	- నేనే రాజు నేనే మంత్రి
వంశీ	- లైన్
విష్ణు	- ఫిదా
నటరాజ్	- గౌతమ్ నంద

విద్యార్థులకు నగదు ప్రోత్సాహం



నగదు అందజేస్తున్న దృశ్యం

బొండపల్లి: రాచకిండాం గ్రామానికి చెందిన దివంగత పెనుగంటి బంగారయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు నారాయణ, సత్యనారాయణ విద్యార్థులకు రూ.35 వేలు ఆర్థిక సాయం వితరణగా అం దజేశారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 2011 - 2012 వరకు పదో తరగతిలో ప్రతిభ చూపిన వారికి ఈ నగదును హెచ్‌ఎం వేణుగోపాల్‌నాయుడు, సత్యనారాయణ ఆధ్వర్యంలో అందజేశారు. మాజీ ఎంపీపీ బండారు కృష్ణ, అప్పలనాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎందుకీ మరుగుదొడ్లు?

- వాడుకకు ఉపయోగపడని రీతిలో నిర్మాణాలు
- లబ్ధిదారుల ఆగ్రహం
- నాణ్యతా లోపంపై మండిపాటు





పైపులైన్లు అమర్చని సెప్టిక్ ట్యాంకులు, రంగుపురంలో వృథాగా ఉన్న మరుగుదొడ్లు

గజపతినగరం రూరల్: ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి తప్పనిసరిగి ఉండాలని ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఓ డీ ఎఫ్ గ్రామాలను ఎంపిక చేసి శతశాతం నిర్మాణాల పూర్తికి శ్రమిస్తున్నారు. కానీ, తూతూ మంత్రంగా పనులు చేపడుతుండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో లబ్ధిదారులు వీటిని వినియోగించడానికి సంశయించే పరిస్థితి నెలకొంటోంది. అన్నీ పలుగ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొనడంపై అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. మండలంలోని మొదటి, రెండో విడతగా ఓడీఎఫ్ గ్రామాలను ఎంపిక చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు. అయితే లక్ష్యాలను పూర్తికిగానూ, ఈ పనులను గుత్తేదారులకు అప్పగించారు. దీంతో నిర్మాణాలు నాణ్యత లోపించాయి.వినియోగానికి పనికిరాని దుస్థితిలో ఉన్నాయని పలుగ్రామాల లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. మండలంలోని రెండు విడతలుగా స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా 2326 మరుగుదొడ్ల 1807 మరుగుదొడ్ల లక్ష్యం. అయితే, ఇంకా 519 నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఉపాధిహామీ పథకంలో 1135 మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యంకాగా, 920 పూర్తయ్యాయి. ఇంకా 215 నిర్మాణాలు సా గుతున్నాయి. కొన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో ప నులు చేపట్టకుండా బిల్లులు డ్రాచేసినట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇటీవల తుమ్మికాపల్లిలో పాతమరుగుదొడ్లకు రంగులవేసి బిల్లులుతీసుకున్న విషయం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఎం. కొత్తవలస గ్రామంలో 215 మరుగుదొడ్ల నిర్మాణాలకు గానూ 35 మాత్రమే పూర్తి చేశారు. మరుగుదొడ్డికి వెనుక ఉన్న ట్యాంకులకు పైపులైన్లు అమర్చకపోవోడంతో తీవ్ర ఇబ్బంది ప డుతున్నామని గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అ లాగే, అసంపూర్తిగా పనులకు పైపై మెరుగులుదిద్ది అప్పగించినట్లు చెబుతున్నారు. ఇటీవల కలెక్టర్ వివేక్ యాదవ్ మండలంలో పర్యటిం చి నా ణ్యతా ప్రమాణాలు లోపిస్తే నిధులు రికవరీ చేస్తామని హెచ్చరించారు. మూడోవిడతగా మండలానికి 3040 మరుగుదొడ్ల నిర్మాణాలను అక్టోబర్ 2లోగా పూర్తికి అధికారులు లక్ష్యం నిర్దేశించారు. ఉపయోగకరంగా లేని మరుగుదొడ్ల నిర్మాణాలు ఎన్ని చేపట్టినా ప్రయోజనం ఏం ఉంటుందని లబ్ధిదారులు వాపోతున్నారు.

నాణ్యతా లోపాలను సహించం

మరుగుదొడ్ల నిర్మాణాల్లో అవినీతి, అక్రమాలు జరిగితే సహించం. గ్రామాల్లో చేపడుతున్న నిర్మాణాలపై నిత్యం పర్యవేక్షిస్తున్నాం. ప్రజలనుంచి ఎటువంటి ఫిర్యాదులువచ్చినా తక్షణమే స్పందిస్తున్నాం. అవసరమైతే గుత్తేదారులకు బిల్లులు నిలిపివేస్తాం.

- ఎం. కృష్ణవేణి, ఎంపీడీవో

లక్ష్యాలను అధిగమించకుంటే చర్యలు



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి ఆశాదేవి

గజపతినగరం రూర ల్: ఓడీఎఫ్ గ్రామాల్లో ఈ నెలాఖరు నాటికి మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యాలను పూర్తి చేయకుంటే ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులపై చర్యలు త ప్పవని మండలప్రత్యే క అధికారి ఆశాదేవి అన్నా రు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలశా ఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మూడో విడతగా మండలంలోని 3040 మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలని ల క్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. ఇంతవరకు ఎన్ని గ్రామాల్లో ఎన్ని మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టినది అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో గ్రామాలభివృద్ధికి కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, ఈవోపీఆర్డీ జనార్దనరావు, ఏపీవో కృష్ణవేణి, మండలశాఖ అధికారులు పాల్గొన్నారు.

యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ



వాలీబాల్ కిట్లు అందజేస్తున్న ఎస్ఐ భాస్కరరావు

మెంటాడ: ఆంద్ర పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆంద్ర, లోతుగెడ్డ, గిరిజన యువత కు బుధవారం వాలీబాల్ కిట్లను ఎస్ఐ ఎస్.భాస్కరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక , మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. యువత క్రీడలపై మక్కువ చూపాలన్నారు. జా తీయ , అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని కోరారు. యువత సత్ప్రవర్తనతో మెలగాలని ఆయన కోరారు. సీపీఎం మండల శాఖ అధ్యక్షుడు రాకోటి రా ములు, పోలీసు సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

పాడి రైతుల ప్రయోజనాలకు పెద్దపీట



పాడి రైతులకు చెక్కులను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ బాలాజీ

బొండ పల్లి: ప్రభుత్వం పాడి రైతుల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తోందని జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు పశుగ్రాస క్షేత్రాలు పెంపకానికి రుణ సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం, పాడి రైతులకు రెండు కళ్లు వంటివన్నారు. ఈ రంగాలు అభివృద్ధిచెందితే ఆర్థికంగా బలోపేతం కాగలని అన్నారు. పాడి అభివృద్ధిని అవసరమైన పశుగ్రాస క్షేత్రాలు పెంపకం తప్పనిసరిగా చేపట్టాలన్నారు. తొలివిడత ఒక్కక్క లబ్ధిదారుకు సుమారు రూ. 10 వేల చెక్కులను అందజేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రకాశరావు, తహసీల్దార్ బాపిరాజు, బొండపల్లి, గొల్లుపాలెం పశువైద్యాధికారులు డి. లక్ష్మీదీపక్, వెంకటరమణ, ఏ వీఎం పెంటంనాయుడు పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలివ్వాలి



తహశీల్ధార్ జయదేవికి వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

మెంటాడ: ఎన్నో ఏళ్లనుంచి గిరిజనుల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు కోరారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ జి. జయదేవికి గిరిజనులు వినతిపత్రం అందజేశారు. ఆగూరు రెవిన్యూ 239, 24, 241 సర్వే నెంబర్లలో సుమారు 55 ఎకరాలు 80మంది గిరిజన కుటుంబాలు సాగుచేస్తున్నారని, వీరందరికీ పట్టాలివ్వాలని పలుమార్లు ఆందోళన చేసినట్లు రాములు తెలిపారు. ఈ భూములు సాగుచేసుకుని పణుకువానివలస, శిడగంవలస, రాయివలస కిందగూడెం, సంగంగుడ్డివలస, ఎర్రోడువలస గిరిజన గ్రామాల గిరిజనులు జీవనం సాగిస్తున్నారన్నారు. అయితే, దాకారపు సత్యం భూ స్వామి అడ్డుపడుతున్నారని ఆయన ఆరోపించారు. మల్లెడువలస గిరిజనులు ఐదెకరాలు ఎన్నో ఏళ్లుగా సాగుచేస్తున్నప్పటికీ కొణిశ గ్రామానికి చెందిన తాలాడ సత్యం తమను బెదిరిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. భూ పట్టాలిచ్చే వరకు పోరాడుతామన్నారు. గిరిజన సం ఘం నేతలు పనుకుసూరి సింహాచలం ఈదిబిల్లి సోములు, శిడగం అప్పలస్వామి ఏనుగుల రాము, తమ్మన్నదొర పాల్గొన్నారు.

యోగ జ్ఞానానికి గురువు కృష్ణ భగవానుడే

- యోగజ్ఞాన ఆశ్రమ గురువులు వెంకటరావు



పూజలు చేస్తున్న వెంకటరావు, శిష్య బృందం

పార్వతీపురం టౌన్: యోగ జ్ఞానానికి గురువు శ్రీకృష్ణ భగవానుడేనని, యోగజ్ఞాన ఆశ్రమ గురువులు సిద్ధా వెంకటరావు అన్నా రు. బుధవారం స్థానిక బెలగాం రైతుబజార్ సమీపంలోని యోగ జ్ఞాన ఆశ్రమంలో కృ ష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవ కోటికి ధారం, ఆధారం శ్రీకృష్ణ పరమా త్ముడే అన్నారు. జగమంతటికి యోగేశ్వరు డు, జీవాత్మ, పరమాత్ముడు ఒక్కడేనని చె ప్పారు. మోక్ష సన్యాసం ద్వారా భగవంతుని సన్నిధానం చేరుకోవచ్చన్నారు. శ్రీకృష్ణుడు 18వ అవతారంలో చేసిన అద్భుతాలనే కృ ష్ణాష్టమిగా చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన శిష్య బృందం తాళ్లపూడి సత్య నారాయణ, మాన్యం రామకృష్ణ, మాధవరావు పాల్గొన్నారు.

నేడు వేమలిలో రెవెన్యూ సదస్సు

గజపతినగరం రూరల్: వేమలి గ్రామంలో గురువారం రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ బి. శేషగిరిరరావు తెలిపారు. భూ సమస్యలపై రైతులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

మంత్రి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

మెంటాడ: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డి రాజీనామా చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. దళితులకు సముచితస్థానం కల్పించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివక్ష చూపుతున్నారన్నారు. గతంలో కూడా చంద్రబాబునాయుడు దళితులపై వ్యాఖ్యలు చేశారని దా రుణమని ఆయన విచారం వ్యక్తంచేశారు.

22న ఆంద్రలో ఉచిత వైద్య శిబిరం

మెంటాడ: ఆంద్రలో ఈ నెల 22 వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎస్ఐ భాస్కరరావు తెలిపారు. నేత్ర సబంధింత వ్యాధులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు రానున్నారన్నారు. అవసరమైతే శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరాన్ని అంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎంపీపీ వనజాక్షి దంపతులకు పరామర్శ

నెల్లిమర్ల : ఎంపీపీ సువ్వాడ వనజాక్షి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్ దంపతులను మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా నాయకుడు బడ్డుకొండ అప్పలనాయుడు, ఆ పార్టీ జిల్లా సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) బుధవారం పరామర్శ చేశారు. ఎంపీపీ వనజాక్షి తండ్రి, మాజీ సర్పంచ్ కడగల తమ్మినాయుడు ఇటీవల మృతిచెందిన సంగతి పాఠకులకు తెలిసిందే. వనజాక్షి, రవిశేఖర్ దంపతులతో పాటు తమ్మినాయుడు కుమారుడు విజయనగరం ఎయిమ్ విద్యా సంసథల అధినేత కడగల ఆనంద్‌కుమార్‌ను కలుసుకుని విచారం వ్యక్తం చేశారు. మాజీ జడ్పీటీసీ అప్పలనాయుడు, విజయనగరం జడ్పీటీసీ రమణ బొడ్డపేట వచ్చి రవిశేఖర్ దంపతులను, ఆనంద్‌కుమార్‌ను కలిశారు.



గచ్చుకు, గోడకు మధ్య ఏర్పడిన ఖాళీ స్థలం

శిథిలావస్థలో బీసీ వసతి గృహం

- భయాందోళనలో విద్యార్థులు
- మూలకు చేరిన మరుగుదొడ్లు
- నిరుపయోగంగా

ఎస్సీ బాలికల వసతి గృహం

(భోగాపురం)

పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించి, ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన వసతి గృహాల నిర్వహణపై ప్రభుత్వం శీతకన్ను వేసింది. దీంతో వసతి గృహాల్లో విద్యార్థులు తగ్గుముఖం పడుతున్నారు. దీంతో ప్రభుత్వం కూడా వీటి నిర్వహణపై దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రం భోగాపురంలోని బీసీ బాలుర వసతిగృహం భయానక వాతావరణాన్ని తలపిస్తూ అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ బీసీ బాలుర వసతి గృహంలో సుమారు 120 మంది విద్యార్థులు ఉంటూ అనేక సమస్యలతో దినదిన గండంగా కాలం గడుపుతున్నారు. ఈవసతి గృహం గతంలో అన్ని విధాల అభివృద్ధ పథంలో ముందుండేది. ప్రస్తుతం ఈవసతిగృహ పరిస్థితి వసతి, విద్యా పరంగా అధ్వాన్నంగా తయారయింది. విద్యార్థులు తల్లిదండ్రులు తమపిల్లలు వసతిగృహంలో ఉండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువుకోవాలని వసతిగృహంలో చేర్పిస్తుంటారు. ఇక్కడ గత రెండేళ్లగా విద్యార్థులు కనీస సౌకర్యాలులేక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వసతిగృహంలో తాగునీటి సమస్య తీవ్రంగా వేధిస్తుంది. వసతిగృహంలో బోరుపనిచేయక పోవడంతో తాగునీరు బయటినుంచి తీసుకురావలసివస్తుంది. స్నానం చేయడానికి వసతిగృహం దాటి వెళ్లాల్సిందే. ముఖ్యంగా మరుగుదొడ్లు వాడుకలో లేకపోవడంతో వసతిగృహం నుంచి దూరంగా వెళ్లాల్సి వస్తుంది. రాత్రిపూట ఇబ్బంది పడుతున్నట్టు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయరహదారి దాటి వెళ్లాలని చెబుతున్నారు. వసతిగృహ గదుల్లో గచ్చులు, గోడల మధ్య భాగంలో బీటలు వారాయి. వసతిగృహ పరిసరాలు నిరంతరం చెత్తాచెదారంతో ఉంటున్నాయి. అయితే మండల కేంద్రాల కూడలిలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహంను మూసివేశారు. దీంతో ఈ భవనం ఖాళీగా నిరుపయోగంగా ఉంది. బీసీ వసతి గృహాన్ని ఖాళీగా ఉన్న ఎస్సీబాలికల వసతిగృహంలోకి మార్చితే బాగుంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. దీనిని సంక్షేమ అధికారి రమణను వివరణ కోరగా ఇక్కడ బీసీ బాలుర వసతి గృహాన్ని ఖాళీగా ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహంలోకి మార్చలని పైఅధికారులు ఆదేశించారని విద్యార్థులు మాత్రం హైస్కూల్, వసతి గృహం ఒక్కదగ్గరే ఉండడంతో అక్కడకు వెళ్లేందుకు మొగ్గు చూపడంలేని తెలిపారు.


తహసీల్దారుకు ఫిర్యాదు చేస్తున్న సన్యాసినాయుడు

ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

పూసపాటిరేగ: మం డలంలో పూసపాటిరేగ పరిధిలో గల సర్వే నెంబ రు 277లో 92గల 50 సెంట్ల ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉందని సర్పంచ్ పిన్నింటి సన్యాశి నాయుడు తహసిల్దారు ఎర్రాయుడుకు ఫిర్యాదు చేశారు. పేరాపురం గ్రా మానికి చెందిన ముదు నారు లలిత ఈ భూమిని ఆక్రమించారని పేర్కొన్నారు. గ్రామంలో ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ భూమి లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఆక్రమణలో ఉన్న భూమిని రెవెన్యూ శాఖాధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరారు. దీనిపై తహసీల్దారు స్పందిస్తూ వెంటనే తగు చర్యలు తీసుకుంటామన్నారు.

గృహనిర్మాణాలకు బ్యాంకు లింకేజీ కల్పించండి

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వివేక్‌యాదవ్


మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్, తదితరులు

విజయనగరం (ఆంధ్రజ్యోతి):గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు బ్యాంకు లింకేజీ కల్పించే బాధ్యతలు అధికారులు తీసుకోవాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. బుధవారం రెవెన్యూ, పంచాయతీరాజ్, డ్వామా, గృహనిర్మాణం, వైద్య ఆరోగ్యం, పశుసంవర్దక శాఖల అధికారులతో పాటు ఇళ్లనిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు వేగవంతం చేయాలన్నారు.

గిరిజన ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు చేపడుతున్న వారికి బ్యాంకు లింకేజీ ఇచ్చేలా చూడాలన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలో అర్హత గల రైతులకు రుణ అర్హతకార్డులను జారీ చేయాలని ఆదేశించారు.

నాతవలస రోడ్డు విస్తరణ

విజయనగరం టౌన్ : భవిష్యత్ అవసరాల దృష్ట్యా విజయనగరం నుంచి నాతవలసకు వెళ్లే రోడ్డును 80 అడుగులతో విస్తరించేందుకు మున్సిపాలిటీ నిర్ణయించింది. తొలుత ఈ రోడ్డును 66 అడుగులతో విస్తరించాలని అనుకున్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఈ రోడ్డు కూడా కనెక్టవిటీ కానుండడంతో భవిష్యత్ అవ సరాల దృష్ట్యా దీనిని 80 అడుగులు విస్త రించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

నాలుగు వరుసల రోడ్డు విస్తరణలో భాగంగా భూ సేకరణ, ఆక్రమణల తొలగింపు, ఎలక్ట్రికల్ పోల్స్, కేబుల్స్, పైపు లైన్లు తదితర ఏర్పాట్లకు అయ్యే నిధులను మున్సిపాలిటీ సమకూర్చనుంది. ఈ రోడ్డును కూడా వీలైనంత త్వరగా చేపట్టేందుకు మున్సిపాలిటీ ఏర్పాట్లు చేస్తున్నది. ఇందుకయ్యే రూ.1.52కోట్లను మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి కేటాయించేందుకు సిద్ధమౌతున్నది.

'మంత్రిని బర్తరఫ్ చేయండి'

నెల్లిమర్ల : దళితులను చులకన చేసి మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని వైసీపీ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగాన శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సీతారామునిపేటలో బుధవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల పట్ల మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన మండిపడ్డారు. దళిత వ్యతిరేకి అయిన ఆదినారాయణరెడ్డిని ముఖ్యమంత్రి ఎలామంత్రిగా కొనసాగిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని లక్షలాది మంది దళితులను కించపరిచే విధంగా మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడారని అన్నారు. ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధి స్థానంలో ఉన్న ఆయన అలా మాట్లాడడడం ప్రజాస్వామ్య విలువలకే మచ్చ వంటిదన్నారు. మంత్రి బేషరతుగా దళితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు దళితులను ప్రోత్సహిస్తున్న వారికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. అదే మంత్రి వర్గంలో ఉన్న ఇద్దరు మంత్రులు దళితులే నన్న విషయాన్ని కూడా ఆయన విస్మరించారని రేగాన దుయ్యబట్టారు. ప్రజాగ్రహానికి గురి కాకముందే వ్యాఖ్యలపై పశ్చాత్తాపవడాలని రేగాన సూచించారు. దళితులను చిన్నచూపు చూడడంతో పాటు వారికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తే తిరగబడే పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సంఘం నాయకులు బూసరి రాంబాబు, ఉప్పాడ రమణ, ఉప్పాడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

'ఉపాధి'లో అవకతవకలకు పాల్పడితే చర్యలు : డ్వామా పీడీ


ప్రజాసాధికార సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

భోగాపురం : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు చోటు చేసుకున్నా, విధులు సక్రమంగా నిర్వహించకపోయినా చర్యలు తప్పవని డ్వామా పీడీ కె.రామచంద్రరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యా లయ సమీపంలో సామాజిక తనిఖీపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల నిర్వాహణలో ఎటువంటి అవకతవకలు లేకుండా పనులు చేయిస్తుండాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు కూడా అన్ని వివరాలు పక్కాగా నమోదు చేస్తుండాలన్నారు. అంతక ముందు పంచాయతీల్లో నిర్వహించిన సర్వేలపై చదివి వినిపించారు చేపకంచేరు, సవరవల్లి, రామచంద్రపేట పంచాయతీల్లో తక్కువగా పనిచేసినా అధికంగా పనిచేసినట్టు గుర్తించారు. అన్నిపంచాయతీల్లో కలిసి సుమారు రూ. 2.50 లక్షలు అక్రమాలు జరిగినట్టు వివరించారు. ఎంపీపీ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ చాలామంది ఉపాధి కూలీలకు కూలి అందడంలేదని పనిచేసిన వారికి సక్రమంగా కూలి అందించేలా చూడాలన్నారు. గ్రామాల్లో గుర్తిస్తున్న పనులు ఉపయోగపడేలా కార్యక్రమంలో ఎంపీపీ కర్రోతు బంగార్రాజు, ఏపీడీ ఇందిరారమణి, ఎంపీడీవో ఎర్రెర్ల పద్మజ, ఏపీవోలు ఆదిబాబు, బాలకృష్ణ, టీఏలు, క్షేత్రసహాయకులు, స్థానికులు తదితరులు హాజరయ్యారు.

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	లై
శ్రీనివాస :	జయ జానికి నాయక

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	నక్షత్రం

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ :	లై

వృద్ధులకు పండ్లు, రొట్టెలు వితరణ

శృంగవరపుకోట రూరల్ : ఎస్.కోటకు చెందిన ప్రదీప్ తన జన్మదినం సందర్భంగా బుధవారం వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈయన జన్మదిన వేడుకలు కాపుసోంపు రంలోని వృద్ధాశ్రమంలో స్నేహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌ను వృద్ధులు ఆశీర్వదించారు.


వృద్ధులకు పండ్లు, రొట్టెలు అందిస్తున్న యువకులు

భీమాళి పంచాయతీ భవనానికి శంకుస్థాపన

భీమాళి(లక్కవరపుకోట): భీమాళి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భీమాళి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామంలోని పురాతన రామాలయం పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

మత్స్యకారులకు 90 శాతం రాయితీపై మత్స్య శాఖ ద్వారా మోపెడ్లు ప్రభుత్వం అందిస్తోందని, వీటిని ఆ కుటుంబాలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. బుధవారం ఆమె ఎల్.కోటలో ఎస్.కోటకు చెందిన మొయ్యి దేవ, కపిరెడ్డి అప్పారావు, పెందుర్తి అప్పలసూరికి మోపెడ్లు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేబీఏ రాంప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, రాయవరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


భీమాళిలో పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే


కేశవరావును అభినందిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప

ఉత్తమ ఏపీపీ కేశవరావుకు అభినందన

కొత్తవలస : వృత్తిలో అంకితభావం, తోటి న్యాయవాదులతో చక్కని సంబంధాలతోనే రెండోసారి ఉత్తమ ఏపీపీగా కేశవరావు ఎంపికయ్యారని కొత్తవలస న్యాయవాద సంఘం అధ్యక్షుడు కె.మహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి ఎంవీఎస్ గిరిబాబు అన్నారు. బుధవారం కోర్టులో కేశవరావును జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప, న్యాయవాద సంఘం సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో న్యాయవాద సంఘం ప్రతినిధులు గొడుగుల మహేంద్ర, డి.శ్రీనివాస్, సీహెచ్ రామచంద్రప్రసాద్, ఎం.కృష్ణ, మూర్తి, ఎన్‌శ్రీరామమూర్తి, కేహెచ్ రాజారావు, అచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిని తొలగించాలి

కొత్తవలస : రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బోని కృష్ణ, ఎస్.కోట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి యల్లపు నగేష్ డిమాండ్ చేశారు. ఆదినారాయణ రెడ్డిని మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దళితులపై అనుచితంగా మాట్లాడడం మంత్రికి తగదన్నారు. అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు.

చంద్రన్న బీమా తక్షణ సాయం అందజేత


బీమా సొమ్ము అందజేస్తున్న ఏపీఎం

వేపాడ : ప్రమాదవశాత్తూ మంగళవారం మృతిచెందిన కుమ్మపల్లి వాసి డెక్క శ్రీరామమూర్తి కుటుంబానికి చంద్రన్న బీమా తక్షణ సాయం రూ.5000ను అందజేసినట్టు వెలుగు ఏపీఎం ఎ.వెంకటరమణ బుధవారం తెలిపారు. మిగతా సొమ్మును మృతుడి భార్య చెల్లయ్యమ్మ బ్యాంక్ ఖాతాకు జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద దొగ్గ సూరిదేముడు, బీమామిత్ర పాల్గొన్నారు.

ఎస్.కోటలో తాగునీటి సరఫరా బంద్

శృంగవరపుకోట : ఎస్.కోట పరిధిలో గురువారం వివిధ ప్రాంతాలకు తాగునీటి సరఫరా ఉండదని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి ఎ.సత్యకిశోర్ తెలిపారు. సాంకేతిక లోపంతో కోట వీధి, ముస్లిం వీధి, ఎస్సీ కాలనీ, గేదెల వీధి, గౌరీనగర్, రాంనగర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు. రెండు రోజుల్లో సరఫరాను పునరుద్ధరిస్తామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

గాంధీ, సరస్వతీ విగ్రహాల బహూకరణ

జామి: జట్టేడవలసకు చెందిన కల్లూరి చినవెంకటరావు తన తల్లి రమణమ్మ జ్ఞాపకార్థం తమ గ్రామంలోని పాఠశాలకు గాంధీ, సరస్వతీదేవి విగ్రహాలను అందించారు. వీటిని బుధవారం ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాలలో ప్రతిష్ఠించారు. విగ్రహ దాతలను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో కల్లూరి లక్ష్మి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.


సరస్వతీదేవి విగ్రహం ప్రతిష్ఠిస్తున్న చినవెంకటరావు

వినాయక మండపం పనుల పరిశీలన


ఎస్.కోటలో వినాయక మండపం పనులు పరిశీలిస్తున్న శోభా హైమావతి తదితరులు

శృంగవరపుకోట : ఎస్.కోటలో నిర్వహించనున్న గణపతి నవరాత్రుల కోసం సిద్ధం చేస్తున్న మండపాన్ని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శోభా హైమావతి, ఉత్సవ నిర్వాహకుడు గుల్లిపల్లి గణేష్ బుధవారం పరిశీలించారు. ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న నవరాత్రులకు 10 రోజుల క్రితమే మండప నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ఈ పనుల తీరును వారు అడిగి తెలుసుకున్నారు. వీటిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని హైమావతి సూచించారు. ఆమె వెంట ఎంపీపీ రెడ్డి వెంకన్న, రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు నానిగిరి రమణాజీ, తెలుగుదేశం నేత కొణదం మల్లేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు కొట్యాడ లోకాభి రామకోటి, తలారీ సర్పంచ్ రెడ్డి భవానీ, వెంకన్నబాబు, అట్లూరి శ్రీవెంకటరావు, మద్ది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సహకరించండి

దబ్బిరాజుపేట (వేపాడ) : గ్రామస్థులు, దాతలు సమకూర్చిన బూట్లు, గుర్తింపు కార్డులు, టైలు, పలకలను విద్యార్థులకు అందజేసినట్టు దబ్బిరాజుపేట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం తాడి రాంబాబు తెలిపారు. బుధవారం ఈ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఇందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పలకలు, బూట్లు అందజేస్తున్న దృశ్యం

కోనోవేటర్‌తో కలుపుతీతపై అవగాహన



బల్లంకిలో పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్న ఏవో

శృంగవరపుకోట రూరల్ : వసి, తిమిడి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి చుక్క నీలవేణి.. కోనోవేటర్‌తో కలుపు తీతపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు రైతులకు ఎంతో ప్రయోజనకరమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వరికి అగ్గి తెగులు..

ఎం.సింగవరం (వేపాడ): వేపాడ మండలంలోని పలు గ్రామాల్లో వరికి అగ్గితెగులు ఆశించిందని వ్యవసాయాధికారి శిరీష తెలిపారు. బుధవారం ఆమె ఎం.సింగవరం, బల్లంకి గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఈ తెగులు నివారణకు సుడోమోనాస్, ట్రై సైక్లోజెల్ 0.5గ్రాముల మందును లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఈవో శివ, రైతులు పాల్గొన్నారు.


తిమిడిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు

కొమరాడ: అంగన్‌వాడీ కేంద్రాలలో వంట చేయడానికి పాత్రలను పంపిణీ చేశారు. బుధవారం పెదఖేర్జెల మినీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద నిర్వాహకులకు ఎంపీటీసీ సభ్యురాలు వి.లావణ్యలత, పంచాయతీ కార్యదర్శి సంగమేసు వంట పాత్రలను అందించారు. గ్రామ పంచాయతీ నిధులు నుంచి వంట పాత్రలు కొనుగోలు చేసి అందించినట్టు చెప్పారు.

మహిళలకు గ్యాస్ స్టౌల పంపిణీ

జమదాల (పార్వతీపురం): జమదాలలో బుధవారం జడ్పీటీసీ సభ్యురాలు గొట్టాపు గౌరీశ్వరి గ్యాస్ స్టవ్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాను పొగ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఇంటికీ గ్యాస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరి జ్యోతి పాల్గొన్నారు.

గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు

కొమరాడ: గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ దినకర్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని పాసిపావు, కిరాణా వర్తకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో షాపుల తనిఖీకి స్థానిక పోలీసులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి ఆకస్మిక తనిఖీలు ఉంటాయన్నారు. ఈ తనిఖీలలో పట్టుబడితే కేసులు తప్పవన్నారు. సమావేశంలో వర్తక సంఘం ప్రతినిధి వడ్డి గాంధీ పాల్గొన్నారు.

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీనివాస------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీవెంకటేశ్వర -----జయజానకినాయక

కొత్తవలస

శ్రీజయ--------నేనే రాజు..నేనే మంత్రి
శ్రీరాజా-----------------------------లై
శ్రీలక్ష్మీనరసింహ---జయజానకినాయక

జామి

జ్యోతి-------------జయజానకినాయక

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

పాచిపెంట: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు స్థానిక ఎస్ఐ సన్యాసినాయుడు తెలిపారు. సాలూరు నుంచి పాంచాలి మీదుగా గురువునాయుడుపేట వరకు గల బీటీ రోడ్డు ఇరువైపులా పేరుకుపోయిన తుప్పలను బుధవారం ఆటో డ్రైవర్లు శ్రమదానంతో తొలగించారు. బ్లేడ్ ట్రాక్టర్‌తో చదును చేశారు. సుమారు 5 మీటర్ల వెడల్పున చదును తోపాటు మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, డ్రమ్ములను ఏర్పాటు చేశారు.


శ్రమదానంతో రోడ్డుకు ఇరువైపులా చదును చేస్తున్న దృశ్యం

నందనవనం

- పచ్చని చెట్లతో డంపింగ్‌యార్డు కళ
- పర్యాటకుల సందర్శన
- తెలుగు రాష్ట్రాల్లోని మున్సిపాల్టీలకు నమూనా


పచ్చదనంతో డంపింగ్‌యార్డు ముఖద్వారం

సాలూరు: చెత్తవేసే ప్రదేశమైనా.. పచ్చని చెట్లతో సుందరవనంలా మారింది. రంగురంగుల మొక్కలు, పచ్చని చెట్లతో పట్టణంలో డంపింగ్‌యార్డు కళకళలాడుతోంది. సందర్శకులకు పార్కుగా ఆహ్లాదాన్ని పంచుతోంది. 2012లో ఈడంపింగ్‌యార్డును పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో పోలీసు బందలో ఏర్పాటు చేశారు. ఎనిమిదెకరాల విస్తీర్ణంలో ఉన్న ఈయార్డును పార్కుగా మార్చేందుకు గత ఐదేళ్లుగా అధికారులు ఎంతగానో కృషి చేశారు. ఇక్కడ జరిగిన అభివృద్ధిని చూసేందుకు రెండు తెలుగు రాష్ట్రాలలోని పలు మున్సిపాల్టీల అధికారులు సందర్శించారు. ముక్కుమూసుకుని నడవాల్సిన ఈ స్థలం ఎంతో చక్కటి ఆహ్లాదకరవాతావరణంతో తీర్చిదిద్ది ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు మన్ననలు పొందుతున్నారు. గతంలో పనిచేసిన కమిషనర్ తన కుమార్తెల వివాహాలు కూడా ఈ డంపింగ్‌యార్డులో చేపట్టి వివాహ వేదికగా మార్చటంపై మున్సిపల్ ఉన్నత అధికారులు ప్రశంశలు పొందారు.రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు కూడా మున్సిపాల్టీకి దక్కాయి. చెత్తశుద్ధి కార్యక్రమానికి వేదికయిన డంపింగ్‌యార్డు వనరుల వనంగా మారటం.


రంగురంగుల పూలతో పార్కు, చెట్ల మధ్య పార్వతీపరమేశ్వరుల విగ్రహాలు

పార్కుగా తీర్చిదిద్దడంలో అధికారులు సఫలీకృతులయ్యారు. ప్రస్తుతం డంపింగ్‌యార్డులో ఏ రహదారిలో నడిచినా పచ్చని చెట్లు, రంగురంగుల పూలమొక్కలు కనులకు విందుగా మారాయి. పిక్నిక్‌లు, సమావేశాలకు కూడా డంపింగ్‌యార్డును వినియోగిస్తున్నారు.

దాంతో పర్యాటక ప్రాంతంగా మారుతోంది. ప్రభుత్వం మరింత అభివృద్ధి చేసేలా చర్యలు చేపడితే బాగుంటుందని ప్రజలు అభి ప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

హైస్కూల్ అభివృద్ధికి చర్యలు


కొత్తవలస హైస్కూల్ గదులను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ సంధ్యారాణి

పాచిపెంట: మండలంలోని కొత్తవలస హైస్కూల్ అభివృద్ధికి చర్యలు చేపడతామని ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. బుధవారం ఈ పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. శిథిలమైన తరగతులు గుర్తించి, ఇంజినీరింగ్ అధికారులు వీటిని వినియోగించవచ్చా లేదా అన్న విషయాన్ని నిర్ధారించే వరకు విద్యార్థులను ఆ గదుల్లో ఉంచవద్దు అన్నారు. ఆరేళ్లుగా అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదుల పూర్తికి చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు ఆమె దృష్టికి తెచ్చారు. ఉపాధి నిధులతో రహదారి పూర్తికి ఆ మె హామీ ఇచ్చారు. వేగావతి నది ఒడ్డున ఉన్న శ్మశానవాటి దగ్గర గా ఉండడం వలన విద్యార్థులు భయాందోళన చెందుతున్నారని తెలిపారు. పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని కోరారు.

ఆరోగ్య ఉపకేంద్రం తెరవకపోవడంపై ఆగ్రహం

గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం తెరవకపోవడంపై ఎమ్మెల్సీ సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్థుల ఫిర్యాదు మే రకు వెంటనే డీఎంహెచ్‌వోతో ఫోన్‌లో మాట్లాడారు. రూ. 14 ల క్షలతో ఈగ్రామంలో ఆరోగ్య ఉపకేంద్ర భవనం ఎందుకు తెరవడం లేదని ప్రశ్నించారు.తుప్పలతో సబ్ సెంబర్ భవనం మూసుకుపోయిందని పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి ప్రతినిత్యం తెరిచేలా చూడాలని ఆదేశించారు. డీఎం అండ్ హెచ్‌వో స్పందించి తక్షణమే చర్యలు చేపడతామని ఎమ్మెల్సీకి తెలిపారు.

పేదలకు అండగా సీఎం సహాయనిధి


సీఎం సహాయనిధి మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ సంధ్యారాణి

సాలూరు: కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం ఆమె నివాసంలో సీఎం సహాయనిధి నుంచి డబ్బి పార్వతికి మంజూరైన రూ. 50వేలు చెక్కును అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్వతి భర్త పైడిరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్నారు. ఈ నేపథ్యంలో రూ.50 వేలు సీఎం సహాయ నిధి మంజూరు చేశారన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పే దలు కార్పొరేట్ ఆ సుపత్రుల్లో చికిత్స పొందితే ఆఖర్చులకు కూడా సీఎం నిధులు మం జూరు చేస్తున్నారన్నారు. గతంలో జాతీయ భద్రతా ప థకం కింద రూ.5 వేలనుంచి రూ.50 వేలు మంజూరయ్యాయన్నారు. ఇప్పుడు సీ ఎం సహాయనిధి నుంచి కనీసం రూ.50 వేలనుంచి రూ.3 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. డబ్బి కృష్ణ, అప్పారావు, చంద్రరావు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు మేలు


వరినాట్లు వేయడంపై అవగాహన కల్పిస్తున్న ఏవో

కవిరిపల్లి (సాలూరు రూరల్): ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడితోపాటు పర్యావరణ పరి రక్షణ సాధ్యమవుతుందని మక్కువ మండల వ్యవసాయాధికారి కొల్లి తి రుపతిరావు అన్నారు. బుధవారం మార్కొండపుట్టి, కవిరిపల్లిల్లో ఆయన అవగాహన కల్పించారు. ప్రకృతి సాగులో రసాయనిక అవశేషాలు ఉండవన్నారు. భూసారం త గ్గదన్నారు. రసాయనిక ఎరువులు వినియోగించడంతో ఆరోగ్యంపై ఎన్నో దుష్ఫలితాలుంటాయన్నారు. అందువల్ల సాగులో ద్రవ జీవామృతం, ఘన జీవామృతం వా డాలన్నారు. వరినాట్లు క్రమ పద్ధతిలో నాటాలని రైతులకు సూచించారు. సిబ్బంది వెంకటాచలపతి, ఉమ,వంశీ తదితరులుపాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలంటే ప్రభుత్వానికి చిన్నచూపు

- ఎమ్మెల్యే రాజన్నదొర


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజన్నదొర

సాలూరు: ఎస్సీ, ఎస్టీలను అవమానించేలా వాఖ్యలు చేసిన మంత్రి ఆది నారాయణరెడ్డిని పదవినుంచి బర్తరఫ్ చేయాలని ఎమ్మెల్యే రాజన్నదొర డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వంలో దళితులపై వివక్ష కొనసాగుతోందన్నారు. దళితులుగా ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా ? అని సీఎం వాఖ్యలు చేసిన కొద్దిరోజులకే మంత్రి ఎస్సీ, ఎస్టీలను కించపరిచేలా వాఖ్యలు చేశారన్నారు. ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు మూసివేసి దళితులను విద్యకు దూరం చేస్తోందన్నారు. సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ అందించడం లేదన్నారు. చాలీచాలనీ మెనూ చార్జీలతో వసతి గృహాల్లో విద్యార్థులను అర్ధాకలితో ఉంచుతోందన్నారు. విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 70ఏళ్లు గడిచినా ఎస్సీ, ఎస్టీలు అభివృద్ధి చెందలేన్నారు. ఆవిషయాన్ని పక్కన పెట్టి, రిజర్వేషన్లు అనుభవించడానికి తప్ప ఎస్సీ, ఎస్టీలు ఏంచేస్తున్నారు. చదవరు, బాగుపడరంటూ మంత్రి ఆది నారాయణరెడ్డి వాఖ్యలు చేయడం సరికాదన్నారు. మంత్రిగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ఆయన ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈవిషయంపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తానన్నారు. సమావేశంలో ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శి గొంప ప్రకాశరావు, సువ్వాడ రమణ, శ్రీను, సూరిబాబు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన


భోజనాలు పరిశీలిస్తున్న ఎంపీడీవో రామారావు

నంద (సాలూరు రూరల్): మక్కువ మండలం నందలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ కేవీ రామారావు, ఎంపీడీవో జి. రామారావు, పాచిపెంట సీడీపీవో ఉమాభారతి పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులు నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఎంపీడీవో రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అం దించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. పరిశుభ్రమైన పరిసరాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలు వడ్డించాలని సూచించారు.

తహసీల్దార్‌కు సన్మానం

మక్కువ (సాలూరు రూరల్): ఉత్తమ అధికారిగా ఐటీడీఏ పీవో నుంచి పురస్కారం అందుకున్న మక్కువ తహసీల్దార్ కేవీ రామారావును బుధవారం సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన పనితీరును డీటీ చంద్రమౌళి, తదితరులు కొనియాడారు.

అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్ర రేపు

మక్కువ (సాలూరు రూరల్): బొబ్బిలిలో ఈనెల 18న మక్కువ మండల అగ్రిగోల్డ్ బాధితులు చైతన్యయాత్ర నిర్వహించనున్నట్టు బాధితుల సంఘం ప్రతినిధులు గొట్టాపు సత్యనారాయణ, చలమల జోగులు తెలిపారు. బాధితులకు న్యాయం చేయాలని బొబ్బిలిలో బహిరంగ సభ సైతం నిర్వహించనున్నామన్నారు.

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 9న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, శివరాంపురం, రొంపల్లి, బాగువలస, మక్కువ వినియోగదారులకు నేడు గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	గౌతమ్‌నంద
శ్రీలక్ష్మి..	లై
శ్రీరామ ..	జయ జానకి నాయక
వెంకటేశ్వర..	వాసుకి
సూర్యమహల్ ...	నిన్నుకోరి

వైభవంగా పల్లకి మహోత్సవం

దాసన్న పేట: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామానారాయణంలో శ్రీమద్రామయణ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పల్లకీ మహోత్సవం నిర్వహించారు. బుధవారం సాయంత్రం పల్లకీ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అనంతరం ఉట్టికొట్టే సంబరంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీఎస్ ట్రస్టు సభ్యులు నారాయణనీరజవల్లి, విక్రమాదిత్య చక్రవర్తి, భక్తులు పాల్గొన్నారు.





విద్యార్థినికి మెమొంటో అందజేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థుల ఉన్నతే గురువులకు గౌరవం

● సంస్కృత పాఠశాల హెచ్‌ఎం భానుప్రకాష్

దాసన్న పేట:విద్యార్థులు ప్రయోజకులైన నాడే ఉపాధ్యాయులకు అసలైన సంతృప్తి కలుగుతుందని సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్ అన్నారు. స్థానిక సంస్కృత ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 2016-17 విద్యా సంవత్సరంలో పదవతరగతి పరీక్షలలో అత్యధిక గ్రేడులు సాధించిన నలుగురు విద్యార్థులకు సన్మానించా మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను పెట్టుకుని చదవాలని కోరారు. నాలుగేళ్లుగా పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధిస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయుల నిరంతర కృషి ఫలితంగా విద్యార్థులు బాగా చదువుతున్నారని తెలిపారు. టెన్త్‌లో మంచి మార్కులు సాధించిన యాగాటి హైమావతి, గంగుల వెంకటసాయి దీక్ష, ఓళ్ల సూర్యకళ, గొర్లె సంధ్యలను అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కెల్ల జానకీ దేవి, ఉపాధ్యాయులు ఎస్.రాధాదేవి, ఇజ్జిరోతు రామునాయుడు, కె.వెంకటరమణ, శ్రీదేవి, విద్యార్థులు తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్రాసుపత్రిలో నేత్ర విభాగం ప్రారంభం



నేత్ర పరీక్షల యంత్రాన్ని పరిశీలిస్తున్న కేంద్రాసుపత్రి వైద్యులు

రింగురోడ్డు: కేంద్రాసుపత్రిలో నేత్రవిభాగాన్ని అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ వీఎస్ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదేళ్ల కిందట నేత్ర శస్త్రచికిత్సలు సామాన్యులకు అందుబాటులో ఉండేది కాదని తెలిపారు. కంటికి సంబంధించి క్లిష్టమైన సమస్య వస్తే విశాఖపట్నం, తదితర నగరాలకు వెళ్లవలసి వచ్చేదన్నారు. ప్రస్తుతం విజయనగరంలోని కేంద్రాసుపత్రిలో అధునాతన సామగ్రితో కంటికి సంబంధించి గ్లకోమా, రెటీనా, కాటరాక్టు తదితర శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ, ఉద్యోగుల ఆరోగ్యభద్రత వంటి పథకాలు ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ పవన్, డాక్టర్ సీవీ గోపాలరాజు, డాక్టర్ అశోక్, వెంకటేశ్వరరావు, జేసీ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

విజయనగరం క్రైం:ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్‌ఐ వాసుదేవరావు అన్నారు. బుధవారం ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలో ఆటోడ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కేసు నమోదు చేస్తామన్నారు. డ్రైవర్లు బ్యాడ్జీ నెంబరుతో కూడిన లైసెన్సు కలిగి ఉండాలని, డ్రైవరు సీటుకు ఇరుపక్కలా ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, నోపార్కింగ్, నోస్టాపింగ్ జోన్‌లలో వాహనాలు నిలిపితే జరిమానా విధిస్తామన్నారు. ప్రధాన జంక్షన్‌లోని రోడ్లపై ఆటోలు ఆపి ప్రయాణికులను ఎక్కించడం, దించడం చేస్తున్నారని, దీనివల్ల ట్రాఫిక్‌జామ్ అవుతుందని చెప్పారు.

అద్దెలపై ఉన్న శ్రద్ధ...

నిర్వహణపై ఏదీ?

● శిథిలావస్థలో అంబేద్కర్ భవనం ● వసతులు అంతంత మాత్రమే

● ప్రతిపాదనలకే పరిమితమైన అధికారులు



శిథిలావస్థకు చేరిన అంబేద్కర్ భవనం

విజయనగరం రూరల్: కణపాకలోని బంగ్లాకు ఆనుకుని ఉన్న అంబేద్కర్ భవనాన్ని సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తోంది. ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ కనీస వసతులు లేవు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రమే. ఈ భవనంలో పెళ్లిళ్లు, వేడుకలు చేసుకునేందుకు వచ్చిన వారు కనీస వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన కులాల వారికి తక్కువ అద్దెకు శుభకార్యాలు, ఇతర వేడుకలకు ఇచ్చేందుకు ప్రభుత్వం 1990లో ఈ భవనాన్ని నిర్మించింది. కొన్నేళ్ల పాటు దీని నిర్వహణ సక్రమంగానే ఉండేది. భవనం శిథిలావస్థకు చేరడం, వసతులు లేకపోవడంతో ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. వర్షం పడితే భవనం కారిపోతోంది. గోడలు బీటలు వారాయి. ఆరుబయట వంటలు చేసుకోవాల్సిన దుస్థితి. మరుగుదొడ్లు వాడుకలో లేవు. వధువరుల కోసం కేటాయించిన గదుల తలుపులు, కిటికీలు పాడయ్యాయి. వర్షం పడితే భవనం ఆవరణ బురదగా మారుతోంది. అధికారులకు అద్దెలపై ఉన్న శ్రద్ధ నిర్వహణపై లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అంబేద్కర్ భవనంలో మౌలిక వసతులు కల్పించేలా చూడాల్సివుంది.



బురదగా మారిన ఆవరణ

ప్రతిపాదనలు పంపించాం

అంబేద్కర్ భవనంలో కనీస వసతులు లేకపోవడం వాస్తవమే. భవన మరమ్మతులకు రూ.80లక్షలు నిధులు మంజూరుచేయాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు చేపడతాం.

- బాపూజీ, భవన నిర్వాహకుడు, సాంఘిక సంక్షేమ శాఖ

మరమ్మతులు చేయాలి



అంబేద్కర్ భవనం శిథిలావస్థకు చేరింది. పేదలకు అందుబాటు ధరలో ఉన్న ఈ భవనం మరమ్మతులు చేయించారు. గతంలో ఈవిషయమై అధికారులకు వినతిపత్రం కూడా అందజేశాం. ఎవరూ పట్టించుకోవడం లేదు.

- గంగరాజు, కణపాక

భవనం కూలే దశకు చేరింది



భవనం కూలే దశకు చేరింది. వసతులు అంతంత మాత్రమే. మరుగుదొడ్లకు తలుపుల్లేవు. ఇక్కడ ఎక్కువగా పేదలు శుభకార్యాలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆరుబయట వంటలు చేయాల్సిన పరిస్థితి.

- బి.లక్ష్మణరావు, కణపాక

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయండి

● దళిత కూలీ రైతు సంఘ నేత అచ్చారావు

వేపాడ: ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరుస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డి తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి, ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడి అచ్చారావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రి తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా ఆయనను మంత్రి పదవి నుంచి తప్పించే వరకు ఉద్యమిస్తాయని ప్రకటించారు. మంత్రిగా ఉంటూ ఆదినారాయణరెడ్డి రాజ్యాంగం కల్పించిన దళితుల రిజర్వేషన్‌పై మాట్లాడటం దారుణమన్నారు. ఎస్సీ,ఎస్టీలు చదువు కోరూ, శుభ్రంగా ఉండరు అనడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. విద్య, ఉద్యోగం అనేవి ప్రాథమిక హక్కులని తెలిపారు. రాజ్యాంగం ద్వారా పదవిని పొందిన మంత్రికి దానిపై ఆయనకు గౌరవం లేకపోవడం దారుణమన్నారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లతో ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ బాగా చదువుకుని ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఇతర మేధావులుగా గుర్తింపుపొందారన్నారు. ఆదినారాయణరెడ్డి వీరి కాలిగోటికి సరితూగరన్నారు. తెలుగు దే శం పార్టీ నాయకులకు ఎస్సీ, ఎస్టీలంటే చిన్నచూపుతో ఎప్పటికప్పుడు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. వెంటనే మంత్రి తన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని అచ్చారావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకుడు దెబారికి కిరణ్,మరియా, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీలను హీనంగా చూసేవారు ఎంతటి వారైనా చరిత్రహీనులేనని దళిత సంఘం నేత ఆతవ ఉదయభాస్కర్ ఒక ప్రకటనలో అన్నారు. మతోన్మాది, అగ్రకుల అహంకారంతో మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతున్నారన్నారు. ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.



నినాదాలు చేస్తున్న సంఘ నాయకులు

కులదూషణ చేసిన వారిని అరెస్టు చేయండి

శృంగవరపుకోట: కులదూషణ కేసు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ బుధవారం దళితులు ఆందోళన నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీ నుంచి ర్యాలీగా వచ్చి, దేవి బొమ్మకూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎం.అరుణకుమారికి వినతిపత్రం అందించారు. దళిత యువకుడు యాగాటీ యశ్వంత్, జయశంకర్‌లపై దాడిచేసిన బాలు, మురళీ, కృష్ణకాంత్ తదితరులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో హెచ్‌సీ, ఇతర పోలీసులు సమక్షంలోనే దాడికి దిగడంతోపాటు బాదితులను బెదిరించారని దళిత నాయకులు యాగాటి వెంకట రమణ, గంటా శంకర్రావు, తదితరులు పేర్కొన్నారు.

నిందితుల అరెస్ట్

కులదూషణ నిందితులను బుధవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపించనట్లు ఎస్‌ఐ ఎ.నరేష్ తెలిపారు. పోలీసు మిత్రల బాధ్యతల నుంచి తొలగించామన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రమిస్తున్న దృశ్యం

ఓపెన్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పూసపాటిరేగ: గోవిందపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఓపెన్‌స్కూల్ ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమన్వయకర్త శ్రీరాములు తెలిపారు. పదవ తరగతితోపాటు, ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికిగాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతికి గాను 16సంవత్సరాలు, ఇంటర్‌కు 18సంవత్సరాలు నిండివున్న వారు అర్హులని తెలిపారు. యస్.సి,యస్.టి, బి.సి, మహిళలకు ఫీజులో మినహాయింపు ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకొనేవారు నేరుగా గోవిందపురం పాఠశాలకు వచ్చి దరఖాస్తులను అందజేయాలని ఆయన కోరారు.

బాలికను తల్లికి అప్పగింత

దాసన్నపేట: ఇంటి నుంచి పారిపోయి వచ్చిన బాలికను బుధవారం తల్లికి అప్పగించారు. చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ జి.కె.దుర్గ తెలిపిన వివరాలివి.. మంగళవారం విజయనగరం రైల్వే స్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న 11ఏళ్ల బాలికను గుర్తించిన జీఆర్‌పీ పోలీసు మురళీ నేచర్ చైల్డ్‌లైన్ 1098 టోల్‌ఫ్రీ నెంబరు సమాచారమందించారు. వెంటనే చైల్డ్‌లైన్ సిబ్బంది వెళ్లి పాపను తీసుకువచ్చారు. ఆ పాపతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముందుగా ఆమె ఏ సమాధానం చెప్పలేదు. తర్వాత పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు నుంచి వచ్చినట్లు బాలిక తెలిపింది. తన పేరు హసీనా అని పేర్కొంది. వెంటనే ఆమె తల్లికి సమాచారం ఇచ్చి తగిన ఆధారాలతో రావాలని చైల్డ్‌లైన్ సిబ్బంది సూచించారు. బుధవారం సీడబ్ల్యూసీ చైర్మన్ కేసలి అప్పారావు ఎదుట హాజరుపర్చి కమిటీ సభ్యులు మురళీకృష్ణ, జి.హైమవతిల ఆదేశాల మేరకు పాపను ఆమె తల్లికి అప్పగించినట్లు తెలిపారు. పాప బయటకు వెళ్లకుండా చూసుకోవాలని తల్లికి కౌన్సెలింగ్ ఇచ్చారు. చైల్డ్‌లైన్ సిబ్బంది, జి.ఎస్.వి.కృష్ణ, రంజిత, వరలక్ష్మి, రమణమ్మ పాల్గొన్నారు.



పాపను తల్లికి అప్పగిస్తున్న దృశ్యం

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	: జయజానకి నాయక
న్యూపూర్ణ	: నేనే రాజు నేనే మంత్రి
రంజని	: ఫిదా
శివరంజని	: జయజానకి నాయక
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: లై
లీలామహల్	: జయజానకి నాయక
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

నేనే రాజు నేనే మంత్రి, జయజానకి నాయక, లై, టాయిలెట్ (హిందీ)

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

నేడు మున్సిపల్ సమావేశం

విజయనగరం టౌన్: విజయనగరం మున్సిపల్ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్టు చైర్మన్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని కోరారు.

గృహ నిర్మాణాలకు బ్యాంకు లింకేజీ కల్పించండి

● అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా చేయాలి ● కలెక్టర్ వివేక్‌యాదవ్ ● అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

విజయనగరం (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు బ్యాంకు లింకేజీ కల్పించే బాధ్యతలు అధికారులు తీసుకోవాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నారు. బుధవారం రెవెన్యూ, పంచాయతీరాజ్, డ్వామా, గృహనిర్మాణం, వైద్య ఆరోగ్యం, పశుసంవదర్ధక శాఖల అధికారులతో పాటు ఇళ్లనిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు పూర్తి చేసిన లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు వేగవంతం చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు చేపడుతున్న వారికి బ్యాంకు లింకేజీ ఇచ్చేలా చూడాలన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలో అర్హత గల రైతులకు రుణ అర్హతకార్డులను జారీ చేయాలని ఆదేశించారు.

సక్రమంగా నిర్వహించండి

పార్వతీపురం, కురుపాం, జియ్యమ్మ వలస, మక్కువ, పూసపాటిరేగ మండలాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలు నిర్వహణ సక్రమంగా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేశాఖ అధికారుల పని తీరుపై క్షేత్రస్థాయిలో ఆర్‌డివోలు సమీక్షించాలని సూచించారు. విజయనగరం డివిజన్‌లో గంట్యాడ, బొండపల్లి మండలాల్లో సమీక్ష నిర్వహించి సంబంధిత మినిట్స్‌ను సమర్పించాలని ఆర్‌డివోకి ఆదేశించారు. గ్రీవెన్సుసెల్‌కు వచ్చిన వినతుల పరిష్కారం వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాల ఏర్పాటుకు స్థలాలను పరిశీలించారన్నారు. అక్టోబరు 2 నాటికి 921 వర్మీకంపోస్టు యూనిట్లు పనులు ప్రారంభించాలని చెప్పారు. స్థల సమస్యలు ఏర్పడితే తహశీల్దార్ల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలన్నారు. చంద్రన్న బీమా లబ్ధిదారులకు మరణ ధ్రువీకరణ పత్రాల జారీ వేగవంతం చేయాలని సూచించారు. ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేయాలని పశు సంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు సెర్ప్ నుంచి రూ.54 లక్షలు అడ్వాన్స్ విధులు మంజూరు చేశామని తెలిపారు. జిల్లాలో 50 అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. పారం పాండ్స్ నిర్మాణాల్లో పురోగతి సాధించాలని స్పష్టం చేశారు. సంయుక్త కలెక్టర్ శ్రీకేశ్‌బి లఠ్కర్ మాట్లాడుతూ రుణ అర్హత కార్డులపై రైతులతో అవగాహన కల్పించాలని రెవెన్యూ అధికారులను సూచించారు. తోటపల్లి తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు భూసేకరణ వివరాలను వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాలన్నారు. ఓపెన్ స్కూల్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి ఎంపిడివోలు సహకరించాలని జేసి నాగేశ్వరరావు కోరారు. సమావేశంలో డీఆర్వో రాజ్‌కుమార్, ఉపకలెక్టర్ శ్రీలత, జడ్పీ సీఈవో అనిత, డీఎంహెచ్‌వో పద్మజ, జిల్లా పంచాయతీ అధికారి సత్యనారాయణ, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ రమణమూర్తి పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్, తదితరులు

మరో రెండు రహదారులకు మార్కింగ్

● ఆక్రమణల తొలగింపునకు ఏర్పాట్లు ● అక్టోబరు నెలాఖరుకు పూర్తికి ప్రణాళికలు ● నాతవలస రోడ్డు విస్తరణ

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలోని మరో రెండు రోడ్లను విస్తరించేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి అయిన ఎత్తుబ్రిడ్జి నుంచి మయూరి కూడలి వరకు, మయూరి కూడలి నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు రెండు లైన్ల రహదారి ఉంది. ఈ రెండు రూట్లను నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించాలని కేంద్రమంత్రి అశోక్‌గజపతి రాజు అధికారులకు ఆదేశించారు. ఈ రెండు రోడ్లను విస్తరించడం ద్వారా పట్టణానికి కొత్త రూపు రానుంది. ఇప్పటికే ఎత్తుబ్రిడ్జి వద్ద అదనపు బ్రిడ్జి నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఇది అక్టోబరు 2 నాటికి ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. ఈ రెండు రూట్లకు సంబంధించి నిధులు కూడా సిద్ధంగా ఉన్నాయి. మున్సిపాలిటీ పరంగా ఆయా రోడ్లలో ఆక్రమణలు తొలగించి, రోడ్ల విస్తరణకు మార్గం సుగమం చేయాల్సివుంది. ఎత్తుబ్రిడ్జి నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకూ రోడ్డుకు సంబంధించి నిధులు విడుదలై దాదాపు ఆరు నెలలు కావస్తున్నది. ఇంతవరకూ మున్సిపాలిటీ ఈరోడ్డుపై ఎటువంటి పనులు చేపట్టలేదు.

ఎట్టకేలకు కదిలిన అధికారులు

కేంద్రమంత్రి అశోక్ కొద్దిరోజుల క్రితం కలెక్టరేట్‌లో జిల్లా అధికార యంత్రాంగం సమీక్షా సమావేశంలో విజయనగరం పట్టణంలో రోడ్ల విస్తరణ అంశం చర్చకు వచ్చింది. ప్రధానంగా ఎత్తుబ్రిడ్జికి సంబంధించి అదనపు బ్రిడ్జి పూర్తవుతున్న నేపథ్యంలో దానికి అనుసంధానంగా వున్న రోడ్లను తక్షణమే విస్తరించాలని అశోక్ గజపతిరాజు సూచించారు. దీంతో కలెక్టరు వివేక్‌యాదవ్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ముందుకు కదిలారు. గతంలో ఒకసారి టౌన్ ప్లానింగు అధికారులు, సర్వేయర్ ఒకసారి ఈ రోడ్డును పరిశీలించినా, ఆ తరువాత వేరే రోడ్లపై మున్సిపాలిటీ దృష్టి కేంద్రీకరించడంతో ఈరోడ్డుకి సంబంధించి ఎటువంటి ప్రక్రియ ముందుకు సాగలేదు. తాజాగా టౌన్ సర్వేయర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సర్వేయర్‌లు, ఇతర సిబ్బంది మయూరి కూడలి నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకూ రోడ్డును కొలిచారు. ఆ రోడ్డు ఒకచోట 68 అడుగులు, మరోచోట 70 అడుగుల లోపు ఉంది. నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించాలంటే 100 అడుగుల కంటే ఎక్కువగా వుండాలి. ఈనేపథ్యంలో సర్వేయర్‌తో పాటు ఇతర సిబ్బంది బుధవారం రోడ్డును కొలిచి నివేదిక సిద్ధం చేశారు. ఈ నివేదికను మున్సిపల్ చైర్మన్, కమిషనర్ ద్వారా కలెక్టరుకు నివేదించనున్నారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే అక్టోబరు నెల 2లోగా ఈ రోడ్డును పూర్తిచేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.



మార్కింగ్ వేస్తున్న మున్సిపల్ అధికారులు

నాతవలస రోడ్డు విస్తరణ

భవిష్యత్ అవసరాల దృష్ట్యా విజయనగరం నుంచి నాతవలసకు వెళ్లే రోడ్డును 80 అడుగులతో విస్తరించేందుకు మున్సిపాలిటీ నిర్ణయించింది. తొలుత ఈ రోడ్డును 66 అడుగులతో విస్తరించాలని అనుకున్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఈ రోడ్డు కూడా కనెక్టవీటి కానుండడంతో భవిష్యత్ అవసరాల దృష్ట్యా దీనిని 80 అడుగులు విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. నాలుగు వరుసల రోడ్డు విస్తరణలో భాగంగా భూసేకరణ, ఆక్రమణల తొలగింపు, ఎలక్ట్రికల్ పోల్స్, కేబుల్స్, పైపు లైన్లు తదితర ఏర్పాట్లకు అయ్యే నిధులను మున్సిపాలిటీ సమకూర్చనుంది. ఈ రోడ్డును కూడా వీలైనంత త్వరగా చేపట్టేందుకు మున్సిపాలిటీ ఏర్పాట్లు చేస్తున్నది. ఇందుకయ్యే రూ.1.52కోట్లను మున్సిపాలిటీ సాధారణ నిధుల నుంచి కేటాయించేందుకు సిద్ధమౌతున్నది.

పేదలకు అండగా సీఎం సహాయనిధి

సాలూరు: కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం ఆమె నివాసంలో సీఎం సహాయనిధి నుంచి డబ్బి పార్వతికి మంజూరైన రూ. 50వేలు చెక్కును అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్వతి భర్త పైడిరాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడన్నారు. ఈ నేపథ్యంలో రూ.50వేలు సీఎం సహాయ నిధి మంజూరు చేశారన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందితే ఆఖర్చులకు కూడా సీఎం నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. గతంలో జాతీయ భద్రతా పథకం కింద రూ.5 వేల నుంచి రూ.50 వేలు మంజూరయ్యాయన్నారు. ఇప్పుడు సీఎం సహాయనిధి నుంచి కనీసం రూ.50 వేల నుంచి రూ.3లక్షల వరకు నిధులు అందిస్తున్నారని తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్ర రేపు

సాలూరు రూరల్: బొబ్బిలిలో శుక్రవారం మక్కువ మండల అగ్రిగోల్డ్ బాధితులు చైతన్యయాత్ర నిర్వహించనున్నట్టు బాధితుల సంఘం ప్రతినిధులు గొట్టాపు సత్యనారాయణ, చలమల జోగులు తెలిపారు. బొబ్బిలిలో బహిరంగ సభ సైతం నిర్వహించనున్నామన్నారు.

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	36-00
వంకాయలు	27-00
బీరకాయలు	18-00
బెండకాయలు	20-00
కాకర కాయలు	28-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	27-00
క్యారెట్	26-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	27-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,600-00
22 క్యారెట్లు	27,200-00
వెండి కిలో	39,300-00

ఆసుపత్రుల సమాచారం

జిల్లా కేంద్రాసుపత్రి	08922-272400
ఘోషాసుపత్రి	08922-223206
ఇఎస్‌ఐ ఆసుపత్రి	08922-274001
మిమ్స్ ఆసుపత్రి	08922-244390
తిరుమల నర్సింగ్ హోమ్	08922-225850
జ్యోతి నర్సింగ్ హోమ్	08922-225102
కె.శ్రీనివాస్ కంటి ఆసుపత్రి	08922-223637
వికాస్ ఆసుపత్రి	08922-232626
జ్యోతి నర్సింగ్ హోం	08922-225102
జయశ్రీ నర్సింగ్ హోం	08922-277184
వాత్సల్య ఆసుపత్రి	08922-227131
పుష్పగిరి కంటి ఆసుపత్రి	08922-235049
శ్రీనివాసా ట్రామో క్లినిక్	9704013685
ఇండియన్ డెంటల్ క్లినిక్	8885215765
గోరంట్ల దంత వైద్యశాల	9440193330
కృష్ణా నర్సింగ్ హోం	9666277608
పద్మజ ఆసుపత్రి	9346791123
సాయి ఎముకుల ఆసుపత్రి	9440193650

వైభవంగా పల్లకి మహోత్సవం

దాసన్నపేట: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామానారాయణంలో శ్రీమద్రామయణ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో పల్లకీ మహోత్సవం నిర్వహించారు. బుధవారం సాయంత్రం పల్లకీ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అనంతరం ఉట్టికొట్టే సంబరంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీఎస్ ట్రస్టు సభ్యులు నారాయణనీరజవల్లి, విక్రమాదిత్య చక్రవర్తి, భక్తులు పాల్గొన్నారు.





విద్యార్థినికి మెమొంటో అందజేస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థుల ఉన్నతే గురువులకు గౌరవం

● సంస్కృత పాఠశాల హెచ్‌ఎం భానుప్రకాష్

దాసన్నపేట:విద్యార్థులు ప్రయోజకులైన నాడే ఉపాధ్యాయులకు అసలైన సంతృప్తి కలుగుతుందని సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానుప్రకాష్ అన్నారు. స్థానిక సంస్కృత ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 2016-17 విద్యా సంవత్సరంలో పదవతరగతి పరీక్షలలో అత్యధిక గ్రేడులు సాధించిన నలుగురు విద్యార్థులకు సన్మానించా మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను పెట్టుకుని చదవాలని కోరారు. నాలుగేళ్లుగా పాఠశాలలో మంచి ఉత్తీర్ణత సాధిస్తున్నామని చెప్పారు. ఉపాధ్యాయుల నిరంతర కృషి ఫలితంగా విద్యార్థులు బాగా చదువుతున్నారని తెలిపారు. టెన్త్‌లో మంచి మార్కులు సాధించిన యాగాటి హైమావతి, గంగుల వెంకటసాయి దీక్ష, ఓళ్ల సూర్యకళ, గొర్లె సంధ్యలను అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కెల్ల జానకీ దేవి, ఉపాధ్యాయులు ఎస్.రాధాదేవి, ఇజ్జిరోతు రామునాయుడు, కె.వెంకటరమణ, శ్రీదేవి, విద్యార్థులు తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్రాసుపత్రిలో నేత్ర విభాగం ప్రారంభం



నేత్ర పరీక్షల యంత్రాన్ని పరిశీలిస్తున్న కేంద్రాసుపత్రి వైద్యులు

రింగురోడ్డు: కేంద్రాసుపత్రిలో నేత్రవిభాగాన్ని అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ వీఎస్ ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదేళ్ల కిందట నేత్ర శస్త్రచికిత్సలు సామాన్యులకు అందుబాటులో ఉండేది కాదని తెలిపారు. కంటికి సంబంధించి క్లిష్టమైన సమస్య వస్తే విశాఖపట్నం, తదితర నగరాలకు వెళ్లవలసి వచ్చేదన్నారు. ప్రస్తుతం విజయనగరంలోని కేంద్రాసుపత్రిలో అధునాతన సామగ్రితో కంటికి సంబంధించి గ్లకోమా, రెటీనా, కాటరాక్టు తదితర శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ, ఉద్యోగుల ఆరోగ్యభద్రత వంటి పథకాలు ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ పవన్, డాక్టర్ సీవీ గోపాలరాజు, డాక్టర్ అశోక్, వెంకటేశ్వరరావు, జేసీ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

విజయనగరం క్రైం:ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ వాసుదేవరావు అన్నారు. బుధవారం ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలో ఆటోడ్రైవర్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కేసు నమోదు చేస్తామన్నారు. డ్రైవర్లు బ్యాడ్జీ నెంబరుతో కూడిన లైసెన్సు కలిగి ఉండాలని, డ్రైవరు సీటుకు ఇరుపక్కలా ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, నోపార్కింగ్, నోస్టాపింగ్ జోన్‌లలో వాహనాలు నిలిపితే జరీమానా విధిస్తామన్నారు. ప్రధాన జంక్షన్ లోని రోడ్లపై ఆటోలు ఆపి ప్రయాణికులను ఎక్కించడం, దించడం చేస్తున్నారని, దీనివల్ల ట్రాఫిక్‌జామ్ అవుతుందని చెప్పారు.

అద్దెలపై ఉన్న శ్రద్ధ...
నిర్వహణపై ఏదీ?

● శిథిలావస్థలో అంబేద్కర్ భవనం ● వసతులు అంతంత మాత్రమే
● ప్రతిపాదనలకే పరిమితమైన అధికారులు



శిథిలావస్థకు చేరిన అంబేద్కర్ భవనం



బురదగా మారిన ఆవరణ

విజయనగరం రూరల్: కణపాక లోని బంగ్లాకు ఆనుకుని ఉన్న అంబేద్కర్ భవనాన్ని సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తోంది. ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఇక్కడ కనీస వసతులు లేవు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రమే. ఈ భవనంలో పెళ్లిళ్లు, వేడుకలు చేసుకునేందుకు వచ్చిన వారు కనీస వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు.

ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన కులాల వారికి తక్కువ అద్దెకు శుభకార్యాలు, ఇతర వేడుకలకు ఇచ్చేందుకు ప్రభుత్వం 1990లో ఈ భవనాన్ని నిర్మించింది. కొన్నేళ్ల పాటు దీని నిర్వహణ సక్రమంగానే ఉండేది. భవనం శిథిలావస్థకు చేరడం, వసతులు లేకపోవడంతో ఇక్కడ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. వర్షం పడితే భవనం కారిపోతోంది. గోడలు బీటలు వారాయి. ఆరుబయట వంటలు చేసుకోవాల్సిన దుస్థితి. మరుగుదొడ్లు వాడుకలో లేవు. వధువరుల కోసం కేటాయించిన గదుల తలుపులు, కిటికీలు పాడయ్యాయి. వర్షం పడితే భవనం ఆవరణ బురదగా మారుతోంది. అధికారులకు అద్దెలపై ఉన్న శ్రద్ధ నిర్వహణపై లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి అంబేద్కర్ భవనంలో మౌలిక వసతులు కల్పించేలా చూడాల్సివుంది.

ప్రతిపాదనలు పంపించాం

అంబేద్కర్ భవనంలో కనీస వసతులు లేకపోవడం వాస్తవమే. భవన మరమ్మతులకు రూ.80లక్షలు నిధులు మంజూరుచేయాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు చేపడతాం.

- బాపూజీ, భవన నిర్వాహకుడు, సాంఘిక సంక్షేమ శాఖ

మరమ్మతులు చేయాలి



అంబేద్కర్ భవనం శిథిలావస్థకు చేరింది. పేదలకు అందుబాటు ధరలో ఉన్న ఈ భవనం మరమ్మతులు చేయించారు. గతంలో ఈవిషయమై అధికారులకు వినతిపత్రం కూడా అందజేశాం. ఎవరూ పట్టించుకోవడం లేదు.

- గంగరాజు, కణపాక

భవనం కూలే దశకు చేరింది



భవనం కూలే దశకు చేరింది. వసతులు అంతంత మాత్రమే. మరుగుదొడ్లకు తలుపుల్లేవు. ఇక్కడ ఎక్కువగా పేదలు శుభకార్యాలు, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆరుబయట వంటలు చేయాల్సిన పరిస్థితి.

- బి.లక్ష్మణరావు, కణపాక

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయండి

● దళిత కూలీ రైతు సంఘ నేత అచ్చారావు

వేపాడ: ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరుస్తూ మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డి తక్షణమే మంత్రివ ర్గం నుంచి బర్తరఫ్ చేసి, ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడి అచ్చారావు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మంత్రి తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సాక్షిగా ఆయనను మంత్రి పదవి నుంచి తప్పించే వరకు ఉద్యమిస్తాయని ప్రకటించారు. మంత్రిగా ఉంటూ ఆదినారాయణరెడ్డి రాజ్యాంగం కల్పించిన దళితుల రిజర్వేషన్‌పై మాట్లాడటం దారుణమన్నారు. ఎస్సీ,ఎస్టీలు చదువు కోరూ, శుభ్రంగా ఉండరు అనడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. విద్య, ఉద్యోగం అనేవి ప్రాథమిక హక్కులని తెలిపారు. రాజ్యాం గం ద్వారా పదవిని పొందిన మంత్రికి దానిపై ఆయనకు గౌరవం లేకపోవడం దారుణమన్నారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లతో ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ బాగా చదువుకుని ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఇతర మేధావులుగా గుర్తింపుపొందారన్నారు. ఆదినారాయణరెడ్డి వీరి కాలిగోటికి సరితూగరన్నారు. తెలుగు దే శం పార్టీ నాయకులకు ఎస్సీ, ఎస్టీలంటే చిన్నచూపుతో ఎప్పటికప్పుడు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. వెంటనే మంత్రి తన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని అచ్చారావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకుడు దెబారికి కిరణ్,మరియా, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీలను హీనంగా చూసేవారు ఎంతటి వారైనా చరిత్రహీనులేనని దళిత సంఘం నేత ఆతవ ఉదయభాస్కర్ ఒక ప్రకటనలో అన్నారు. మతోన్మాది, అగ్రకుల అహంకారంతో మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతున్నారన్నారు. ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.



నినాదాలు చేస్తున్న సంఘ నాయకులు

కులదూషణ చేసిన వారిని అరెస్టు చేయండి

శృంగవరపుకోట: కులదూషణ కేసు నిందితులను అరెస్ట్ చేయాలని కోరుతూ బుధవారం దళితులు ఆందోళన నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీ నుంచి ర్యాలీగా వచ్చి, దేవి బొమ్మకూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎం.అరుణకుమారికి వినతిపత్రం అందించారు. దళిత యువకుడు యాగాటీ యశ్వంత్, జయశంకర్‌లపై దాడిచేసిన బాలు, మురళీ, కృష్ణకాంత్ తదితరులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో హెచ్‌సీ, ఇతర పోలీసులు సమక్షంలోనే దాడికి దిగడంతోపాటు బాదితులను బెదిరించారని దళిత నాయకులు యాగాటి వెంకట రమణ, గంటా శంకర్రావు, తదితరులు పేర్కొన్నారు.

నిందితుల అరెస్ట్

కులదూషణ నిందితులను బుధవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపించనట్లు ఎస్ఐ ఎ.నరేష్ తెలిపారు. పోలీసు మిత్రల బాధ్యతల నుంచి తొలగించామన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రమిస్తున్న దృశ్యం

ఓపెన్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పూసపాటిరేగ: గోవిందపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఓపెన్‌స్కూల్ ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమన్వయకర్త శ్రీరాములు తెలిపారు. పదవ తరగతితోపాటు, ఇంటర్‌మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికిగాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతికిగాను 16సంవత్సరాలు, ఇంటర్‌కు 18సంవత్సరాలు నిండివున్నవారు అర్హులని తెలిపారు. యస్.సి,యస్.టి, బి.సి, మహిళలకు ఫీజులో మినహాయింపు ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకొనేవారు నేరుగా గోవిందపురం పాఠశాలకు వచ్చి దరఖాస్తులను అందజేయాలని ఆయన కోరారు.